నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శుక్రవారం అక్టోబర్ 20, 2023 www.navatelangana.com

రాహుల్ సమక్షంలో కాంగ్రెస్‌లో 'రేవూరి' చేరిక



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మాజీ ఎమ్మెల్యే, బిజెపి నేత రేవూరి ప్రకాశ్‌రెడ్డి గురువారం గణపురం జెన్‌కో గెస్ట్‌హౌజ్‌లో ఎఐసిసి నేత రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. 'రేవూరి' చెల్పూరులోని కెటిపిపి గెస్ట్‌హౌజ్‌లో రాహుల్ గాంధీని కలుసుకున్నారు. 'రేవూరి'ని కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన రాహుల్ గాంధీ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి అందరూ కలిసి పనిచేయాలని కోరారు. రాజకీయ పునరేకీకరణలో భాగంగా అభివృద్ధే ధ్యేయంగా బిఆర్‌ఎస్ మోసపూరిత పాలనలో దగాపడిన తెలంగాణను విముక్తం చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు 'రేవూరి' తెలిపారు. తనను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించినందుకు రాహుల్‌గాంధీకి 'రేవూరి' ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీని 'రేవూరి' శాలువా కప్పి పుష్పగుచ్ఛమిచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఇన్‌ఛార్జి మాణిక్‌రావు ఠాక్రే, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

ఎఫ్‌టీఎల్, బఫర్, అక్రమ నిర్మాణాల కూల్చివేసిన అధికారులు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలో ఎఫ్ టీ ఎల్ బఫర్ జోన్ ఆక్రమ నిర్మాణాలను గురువారం కూల్చి వేసినట్లు సిటీ ప్లానర్ వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిధి హన్మకొండ 30వ డివిజన్ లో నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టిన అక్రమార్కులపై నూతన మున్సిపల్ చట్టం ప్రకారం హనుమకొండ జిల్లా భద్రకాళి బండ్ చెరువు బఫర్ జోన్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని, సుమారు రెండు ఎకరాల్లో నిర్మిస్తున్న ప్రహరీలను గురువారం సిబ్బంది నేలమట్టం చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఖలీలుద్దీన్, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

పాలకుర్తి, పరకాలపై కాంగ్రెస్‌లో గందరగోళం..?

- తుది జాబితాపై ఆందోళన



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీకి చెందిన తుది జాబితా వెలువడకపోవడంతో ఆశావహులు ఆందోళనలో వున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పరకాల, పాలకుర్తి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విషయంలో గందరగోళం నెలకొంది. పాలకుర్తి నియోజకవర్గంలో హనుమాండ్ల ఝూన్సీరెడ్డి విస్తృత ప్రచారం చేస్తున్నా, భారతీయ పౌరసత్వం ఝూన్సీరెడ్డికి ఇంకా రాలేదన్న ప్రచారంతో కాంగ్రెస్ శ్రేణుల్లో గందరగోళం నెలకొంది. పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విషయంలోనూ అదే గందరగోళం ఏర్పడింది. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, ఇనుగాల వెంకట్రాంరెడ్డి ఇరువురు పోటీపడుతుండగా, తాజాగా 'రేవూరి' కాంగ్రెస్‌లో చేరారు. పరకాలలో 'కొండా', 'ఇనుగాల'ను పక్కనపెట్టి 'రేవూరి'కి పార్టీ టికెట్ ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగుతుంది. దీంతో ఈరెండు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ శ్రేణులు తుదిజాబితా కోసం వేచిచూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తుది జాబితా విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో ఆశావహుల్లో టెన్షన్ అధికమవుతుంది. రాహుల్‌గాంధీ విజయభేరి బస్సుయాత్ర ముగిస్తేగాని జాబితా విడుదలయ్యే అవకాశంలేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెండ్రోజులపాటు ములుగు, భూపాలపల్లి నియోజకవర్గాల్లో విజయభేరి బస్సు యాత్రలో రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ పాల్గొని పార్టీశ్రేణుల్లో జోష్ నింపారు. ప్రియాంక ములుగు నియోజకవర్గ బహిరంగసభలో పాల్గొని ప్రసంగించి తిరిగివెళ్లిపోగా, రాహుల్ భూపాలపల్లి నియోజకవర్గంలో బస్సుయాత్ర, బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. దీంతో కాంగ్రెస్‌పార్టీ తుది జాబితా విడుదలలో జాప్యమైంది. ఒకవైపు అధికార బీఆర్‌ఎస్ ప్రచారాన్ని పతాకస్థాయికి తీసుకువెళ్లగా, అభ్యర్థిత్వాలను ఖరారు చేయకపోవడంతో ప్రచారంలో వెనుకబడిపోతున్నామని ఆశావహులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా రాహుల్ బస్సుయాత్ర ముగిస్తేనే తుది జాబితా విడుదలయ్యే అవకాశముంది.

పాలకుర్తి, పరకాలపై గందరగోళం..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పాలకుర్తి, పరకాల కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారుపై గందరగోళం నెలకొంది. పాలకుర్తిలో కొన్నినెలల క్రితం నుండి ప్రవాస భారతీయురాలు హనుమాండ్ల ఝూన్సీరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరి నియోజకవర్గంలో ప్రచార కార్యక్రమాలతోపాటు సేవా కార్యక్రమాలను ముమ్మరం చేసిన విషయం విధితమే. పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఓడించడానికి టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి స్కెచ్‌లో భాగంగానే ఎన్‌ఆర్‌ఐ ఝూన్సీరెడ్డిని రంగంలోకి దించారన్న ప్రచారంజరిగింది. గ్రామ స్థాయిలో సైతం ఝూన్సీరెడ్డి ప్రచారం నిర్వహిస్తూ పార్టీ కార్యకర్తల్లో జోష్ నింపారు. ఈ క్రమంలో ఝూన్సీరెడ్డికి భారతీయ పౌరసత్వం వస్తేనే పోటీలో నిలిచే అవకాశాలున్నాయన్న ప్రచారం జరుగుతుండడంతో పార్టీశ్రేణుల్లో అయోమయం నెలకొంది. దీంతో ప్రత్యామ్నాయ నేత ఎవరు ? అనేది పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగామారింది. ఇదిలావుంటే పరకాలలోనూ ఇదేపరిస్థితి వుంది. ఇక్కడి నుండి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇనుగాల వెంకట్రాంరెడ్డిలు పార్టీ టికెట్ కోసం పోటీ పడుతున్నారు. వీరిద్దరి నాయకత్వంలో పార్టీ రెండుగా చీలింది. నియోజకవర్గంలో పార్టీ సమావేశాలు సైతం వేర్వేరుగా నిర్వహిస్తున్నారు. అబ్జర్వర్ రవీందర్‌రావుదళ్వి పాల్గొన్న సమావేశంలోనూ రెండువర్గాలు బాహాబాహికి తలపడ్డాయి. ఈ క్రమంలో వీరిద్దరి కంటే బలమైన అభ్యర్థి కోసం పార్టీ నాయకత్వం అన్వేషించింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీలో ఇటీవల చేరిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు రేవూరి ప్రకాశ్‌రెడ్డితో మంతనాలు జరిపి కాంగ్రెస్‌లో చేరేలా ఒప్పించారు. ఈ క్రమంలోనే 'రేవూరి'కి పరకాల సీటు ఇవ్వడానికి టీపీసీసీ నాయకత్వం సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. అందులో భాగంగానే గురువారం రాహుల్‌గాంధీ సమక్షంలో 'రేవూరి' కాంగ్రెస్‌లో చేరారు. బస్సు యాత్ర ముగిసిన మూడు, నాలుగురోజుల్లో తుది జాబితాపై స్పష్టత వస్తుందని తెలుస్తుంది. పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సైతం బలమైన అభ్యర్థిని రంగంలోకి దించాలని గతంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి వినతిపత్రాలు సమర్పించిన సందర్భాలున్నాయి. పరకాలలో సిట్టింగ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ఓడించాలంటే బలమైన అభ్యర్థి కావాలని స్థానిక పార్టీ శ్రేణులు పార్టీ నాయకత్వానికి సందర్భం వచ్చినప్పుడల్లా విన్నవించారు. ఈ క్రమంలో భాగంగానే పరకాలలో 'రేవూరి'ని రంగంలో దించడానికి రంగంసిద్ధం చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి సతీమణి కొండా సురేఖకు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పార్టీ టికెట్ ఖరారు చేస్తుండడంతో ఇద్దరికి రెండు సీట్లు ఇవ్వడం సాధ్యం కాదని పార్టీ తేల్చి చెప్పినట్లు సమాచారం. ఏదేమైనా ఈ రెండు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను త్వరితగతిన తేల్చాలని పార్టీ శ్రేణులు కోరుతున్నాయి.

ఈవీఎం, వీవీప్యాట్‌లపై అవగాహన ఉండాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

ఈవీఎం, వీవీ ప్యాట్‌లపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఈవీఎం, వీవీ ప్యాడ్ లపై 18 మంది అసిస్టెంట్ మాస్టర్ ట్రైనర్స్‌కు ఏర్పాటు చేసిన శిక్షణ, అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ శిక్షణ పొందిన శిక్షకులు నియోజకవర్గాల వారీగా ప్రతీసెషన్‌కు 150మందికి మించకుండా ప్రిసైడింగ్ ఆఫీసర్లకు పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. దీనితో పాటు వీవీ ప్యాట్ మిషన్‌ల అనుసంధానం, కమిషనింగ్, పోలింగ్ పూర్తి అయ్యాకా సీల్ చేసే విధానం గురించి వివరించాలన్నారు. శిక్షణ పొందిన వారికి 25ప్రశ్నలతో కూడిన క్విజ్ నిర్వహించాలని చెప్పారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ సమయంలో, పోలింగ్ జరిగే రోజు అందుబాటులో ఉంటూ సందేహాలను నివృత్తి చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్స్ బాలకృష్ణ, శ్రీనివాస్‌లు ఈవీఎం, వీవీప్యాట్‌ల నిర్వహణలో తరచుగా వచ్చే సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల నోడల్ అధికారి బాలకృష్ణ, మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ సంబంధిత శిక్షణ పొందు తున్న అసిస్టెంట్ మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

భారీగా మద్యం బాటిళ్లు స్వాధీనం



నవతెలంగాణ-వరంగల్

మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న సుమారు రూ.2.32 లక్షల విలువైన 84 మద్యం బాటిళ్లతో పాటు మద్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకొని ఒక వ్యక్తిని పోలీసులు అదుపులో తీసుకున్నారు. ఈ సంఘటన సంబంధించి సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారి తెలిపిన వివరాల ప్రకారం గత అర్ధరాత్రి ఉర్సు గుట్ట ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద మిల్స్ కాలనీ వాహన తనిఖీలు నిర్వహిస్తున్న వేళ టీఎస్04 ఎఫ్‌జీ 6309 నంబర్ గల కారులో పోలీసులు తనిఖీ చేయగా కారులో భారీగా మద్యం సీసాలను గుర్తించిన పోలీసులు కారును నడుపుతున్న ఖమ్మం జిల్లాకు చెందిన మొలగుండ్ల పార్ధసారథి అనే వ్యక్తిని పోలీసులు విచారించగా మద్యం సీసాలకు సంబంధించి సరైన కారణాలు నిందితుడు తెలపకపోవడంతో పోలీసులు కారులో అక్రమంగా మద్యం సీసాలను తరలిస్తున్న వ్యక్తితో పాటు, భారీ స్థాయిలో మద్యం సీసాలను విక్రయిం చినందుకు మద్యం వ్యాపారిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. మద్యం సీసాల ను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన మిల్స్ కాలనీ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఎస్ఐ డీ.రాజు, వెంకన్న, ఇంతేజార్‌గంజ్ ఎస్ఐ నవీన్, సిబ్బందిని డీసీపీ అభినందించారు.

విద్యుత్తు కాంట్రాక్టు లేబర్‌కు కరెంట్ షాక్



నవతెలంగాణ-చెన్నారావుపేట

లైన్‌మెన్, జేఎల్‌ఎం నిర్లక్ష్యంతో విద్యుత్ కాంట్రాక్టు లేబర్ కరెంట్ స్తంభంపై మరమ్మతులు చేస్తున్న క్రమంలో కరెంట్ షాక్‌తో స్తంభం పైనుంచి కిందపడి తీవ్రగాయాల పాలైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. బాధితుడు, బంధువులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి బుధవారం సాయంత్రం మండల పరిధిలోని లింగగిరి శివారులో గల 11 కేవీలైన్ మరమ్మతులో భాగంగా కరెంటు పోలు ఎక్కిరిపేరు చేస్తున్నక్రమంలో ఎల్‌సీ తీసుకోవాల్సిన లైన్‌మెన్ వెంకటేశ్వర్లు జేఎల్‌ఎం సురేష్‌ల నిర్లక్ష్య ధోరణి తో నెక్కొండ మండలం చంద్రుగొండ మూడుతండా గ్రామానికి చెందిన భూక్య వీరన్న (26) 11 కేవీ లైన్ మరమ్మతు చేస్తున్న క్రమంలో కరెంట్ షాక్‌కు గురై కరెంటు స్తంభం పైనుంచి కింద పడిపోవడంతో లైన్‌మెన్, జేఎల్‌ఎం హనుమకొండలోని అజార హాస్పిటల్ చికిత్స కోసం తరలించారని అన్నారు. నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలుతీసుకొని అతనికి న్యాయంచేయాలని కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

దుర్గాదేవికి ఎర్రబెల్లి పూజలు



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో శ్రీ వేణుగోపాలస్వామి యూత్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి నవ రాత్రి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన తో భక్తి భావాన్ని కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం : దొంతి



నవతెలంగాణ-చెన్నారావుపేట

సకల జనుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అన్నారు. ఇటీవల సోనియాగాంధీ ప్రకటించిన ఆరుగ్యారెంటీ పథకాలను ప్రజలకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం మండల కేంద్రంలో ఒక యజ్ఞంలా కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా గురువారం మండల పరిధిలోని పుల్లయ్యబోడు గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో మండల నాయకులు పాల్గొని ఇంటింటి ప్రచార నిర్వహించారు. సకల జనుల సమ్మెకు స్పందించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ప్రకటించిన కాంగ్రెస్ సకల జనుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని, అందుకోసం అన్నివర్గాల ప్రజలు లబ్ధిపొందే విధంగా ఆరు గ్యారెంటీలతో కూడిన అనేక సంక్షేమ పథకాలను ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, పార్టీల నాయకులు కార్యకర్తలు దొంతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, బిల్లా ఇంద్రసేనా రెడ్డి, మంచాల సదయ్య, రమేష్ యాదవ్, రూపిక శ్రావణ్, సారయ్య, సాంబరాజు, రమేష్, రంజిత్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు చేయాలి : జీడబ్ల్యుఎంసీ కమిషనర్



నవతెలంగాణ-వరంగల్

సద్దుల బతుకమ్మ, ఉత్సవాలకు జిడబ్లుఎంసి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయాలని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం హన్మ కొండ కమిషనర్ క్యాంపు కార్యాలయంలో ఇంజ నీరింగ్ అధికారులతో బతుకమ్మ పండుగ నిర్వ హణ నేపథ్యంలో బల్దియా తరపున చేయాల్సిన ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో కమీషనర్ సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిసారి ఎన్నికల సమయంలో ఎన్నికల కమిషన్ నుండి అనుమతి తీసుకోవడం జరుగితుందని, ఈ సారి అసెంబ్లీ ఎన్నికలలో ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున పండుగల ఏర్పాట్ల కోసం అనుమతి నిమిత్తం హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్ల ద్వారా రెండు పర్యాయాలు 10 రోజుల క్రింద లేఖలు రాయడం జరిగిందని, ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం అందలేదని, కానీ ప్రజల సౌకర్యార్థం బల్దియా ఆధ్వర్యం లో సద్దుల బతుకమ్మ పండుగ, నిర్వహ ణ సందర్భంగా కనీసం మౌలిక వసతులైన పారిశు ధ్యం, మంచి నీటి సౌకర్యం, లైటింగ్, చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు, సీసీ కెమెరాల ఏర్పాట్లు ఉండాలని భావించి బల్దియా వ్యాప్తం గా ప్రధాన ప్రదేశాలైన రంగ సముద్రం చెరువు, చిన్న వడ్డేపల్లి చెరువు, బెస్తం చెరువు, కాశీబుగ్గ (పద్మ నగర్), ఉర్సు దర్వాజ, శాంతి నగర్, శివ నగర్ బతుకమ్మ కుంట, బంధం చెరువు, పద్మాక్షి గుండం తదితర 14 చెరువుల్లో వసతులు ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, ఈఈలు శ్రీనివాస్, సంజయ్ కుమార్, డీఈలు రవి కుమార్, రవికిరణ్‌లతో పాటు ఏఈ హబీబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత మెగా వైద్యశిబిరం

- వరంగల్ సీపీఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య





నవతెలంగాణ-మట్టెవాడ

ప్రజారోగ్యం కోసం వైద్య శిబిరాన్ని లక్ష్మీపురం సిపిఎం కాలనీలో నిర్వహించడం జరిగిందని గుడిసె వాసులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య అన్నారు. గురువారం జక్కలొద్దీ ప్రాంతంలోని లక్ష్మీపురం సిపిఎం కాలనీ లో మాధవ హాస్పిటల్, లయన్స్ క్లబ్ ఇరువురి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. మాధవ హాస్పిటల్ డాక్టర్ రాజగోపాల్ బృందం, లయన్స్ క్లబ్ బృందం నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించాలని లక్ష్యంతో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ కి ముఖ్యఅతిథిగా హాజరైన అయన మాట్లాడుతూ డాక్టర్ రాజగోపాల్ సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించి విద్యార్థి దశలోనే విద్యార్థి ఉద్యమాలు చేసి యూత్ ఐకాన్ అయి నటువంటి చేగువేరాను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను ముందుకు తీసుకుపోయే విధంగా వైద్య విద్యను అభ్యసించి శ్రామిక వర్గానికి ఉచితంగా వైద్యం అందించాలని లక్ష్యంతో బీద శ్రామికులకు సేవలు అందిస్తున్నారని అన్నారు. శంభునిపేట ప్రాంతంలో హాస్పిటల్ నిర్మించి నిరుపేద కుటుంబాలకు వైద్యాన్ని అందిస్తూ సమాజ సేవలో ఉచితంగా మెగా క్యాంపులు నిర్వహిస్తున్నారని రాజగోపాల్ సేవలనుకొనియాడారు. లయన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ కే.సుభాష్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ డాక్టర్ రాజ్ గోపాల్ సారధ్యంలో అనేక నిరుపేద కాలనీలో ఉచితమెగాహెల్త్ క్యాంపెయిన్ నిర్వహిస్తూ పేద మధ్యతరగతి కుటుంబాలకు మందుల పంపిణీకి డాక్టర్ బృందం పూర్తిస్థాయిలో సహకరించారన్నారు. రాబోవు రోజులలో అనేక చోట్ల ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించాలని ఆకారపు డాక్టర్ రాజగోపాల్ వారు చేసే సేవలను ప్రజలు గుర్తించాలని కొరారు. సిపిఎం రంగశాయిపేట ఏరియా కార్యదర్శి ఎం.సాగర్ మాట్లాడుతూ అమాయకపు ప్రజల ఆరోగ్యాలను ఆసరా చేసుకుని సంపాదనే లక్ష్యంగా కాకుండా కష్టజీవుల ఆరోగ్యాల పట్ల ఇటువంటి శ్రద్ధతో ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా పేద ప్రజలకు వైద్యంఅందిస్తున్న డాక్టర్ సేవలు అద్భుతమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయిలక్ష్మి, డాక్టర్ సంజీవ, లయన్స్ క్లబ్ కార్యదర్శి ఎండి యాకూబ్ పాషా, లయన్స్ క్లబ్ కోశాధికారి కందికొండ కుమారస్వామి, మెంబర్స్ సత్యనారాయణ, జగన్నాథం, కృష్ణవల్బదాసు,ల్యాబ్ టెక్నీషియన్లు,ఫార్మసిస్టులు, సిపిఎం రంగశాయిపేట ఏరియా కమిటీ సభ్యులు, డివైఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి ధర్మారపు సాంబమూర్తి, ఐద్వా ఏరియా కార్యదర్శి సిపిఎం ఏరియా కమిటీ సభ్యులు మాలోతు ప్రత్యూష, శాఖ కార్యదర్శులు, శాఖ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు నాయకుల కుట్రలను తిప్పికొట్టాలి : ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-నర్సంపేట

ఆ ఇద్దరు కాంట్రాక్టు నాయకుల కుట్రలను తిప్పికొట్టాలని ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జిలు, పట్టణ ముఖ్య నాయకుల సమావేశంలో పెద్ది మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో తనను ఎదుర్కొలేక నిన్నటి దాకా వేర్వేరు పార్టీలో ఉన్న వారిద్దరు ఒకే పార్టీగా మారినారన్నారు. 2014లో తన ఓటమికి రేవూరి పోటీ నుంచి తప్పుకొని కుట్ర చేయగా 2018లో మరో నియోజకవర్గానికి పారిపోయి పోటీ చేసి ఓటమి పాలయ్యాడన్నారు. ఇక తాజాగా ఏకంగా పార్టీయే మారిపోయి ఒకటయ్యారన్నారు. ఇంతటి అనైతిక రాజకీయాలకు దిగజారడం సిగ్గుచేటని విమర్శించారు. పదేండ్లగా నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటున్న నాయకుడు తిరిగి ఎన్నికల్లో పోటి చేస్తున్నాడన్నారు. అభివృద్ధిపై చర్చకు రమ్మని కోరితే ప్రతిపక్ష నాయకులు పక్క నియోజకవర్గానికి పారిపోయారని ఎద్దేవచేశారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో గతంలో ఎవ్వరు చేయలనే అభివృద్ధిని తాను చేశానని, పట్టణంలో విద్య వైద్య రంగాలను ప్రజల దరికి తీసుకొచ్చి మెరుగైన అవకాశాలు, సేవలు అందిస్తున్నామని తెలిపారు. గురుకులాల ఏర్పాటుతో పేదంటి బిడ్డకు విద్య అవకాశాలు కల్పించామని, జిలా ఆసుపత్రి, వైద్య కళాశాల ఏర్పాటు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. డయాగ్నిస్టిక్ హబ్, హెల్త్ సెంటర్‌లు ఏర్పాటు చేసి 36 రకాల రోగ నిర్ధారణ పరీక్షలు అందుబాట్లోకి తీసుకొచ్చామన్నారు.12 కిలో మీటర్‌ల డివైడర్‌లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామని చెప్పారు. జంక్షన్‌ల అభివృద్ధి, మిషన్ భగీరథ పైప్‌లైన్ పురోగతిలో వేగంగా సాగుతున్నాయన్నారు. ఆధునాతన కూరగాయల మార్కెట్, ఆడిటోరియం నిర్మాణం చేశామన్నారు. కుల సంఘాల ఆత్మగౌరవ భవనాలు నిర్మాణంలో ఉన్నాయని గుర్తు చేశారు.

ఈ సమావేశానికి ముందు 23వ వార్డుకు చెందిన 15 కాంగ్రెస్ కుటుంబాలు, 12వ వార్డుకు చెందిన 42 మైనార్టీ కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరినట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, మునిగాల వెంకట్ రెడ్డి, లెక్కల విద్యాసాగర్ రెడ్డి, నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, గుంటి కిషన్, నల్లా మనోహర్ రెడ్డి, దార్ల రమాదేవి, ఎంపీ రామారావు, కొంకిస జ్ఞాన్ సాగర్, గోనె యువరాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, గోగుల రాణాప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిఘా నేత్రాలు ఏర్పాటు చేసుకోవాలి

- వరంగల్ డీసీపీ మురళీధర్



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని 16 చింతల్ తండ గ్రామంలో దాతలు, గ్రామస్తుల సహా య సహకారాలతో ఏర్పాటు చేసిన 8 సీసీ కెమెరాలను వరంగల్ డీసీపీ మురళీధర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రతి గ్రామంలో నిఘానేత్రాలను ఏర్పాటు చేసుకోవాలని ఎలక్షన్లపై ఫిర్యాదులు ఎలాచేయాలి అనే అంశాలపై క్షేత్రస్థా యిలో ప్రజలకు అవగాహనతో పాటు ప్రచారం కల్పించాలని, సి-విజిల్ యాప్‌పై గ్రామంలో పోస్టర్లు వేయాలని చెప్పారు. ఓటు వినియోగం దాని ప్రాధాన్యత వంటి అంశాలపై ప్రజలకు ఎక్కువ సమాచారం అందించాలని దీ నివల్ల ఓటింగ్‌శాతం పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉస్మా నియా రిటైర్డ్ డాక్టర్ రవీందర్ రెడ్డి, సీఐ హథిరాం, ఎస్సై తోట మహేందర్, ఎంపీఓ శ్రీధర్ రాజు, పంచాయతీకార్యదర్శి రాజకుమార్, దాతలు బానోతు లక్ష్మణ్, బోడ నరసింహ, యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు గణేష్, జిమ్మిలాల్, సూక్యానంద, రమేష్, నర్సు, రవి తదితరులు పాల్గొన్నారు.

రంగలీల మైదానం ఏర్పాట్లు పరిశీలించిన డీసీపీ



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ నగరం ఉర్సు గుట్ట రంగలీలా మైదానంలో ఈనెల 22, 23న అంగరంగ వైభవంగా నిర్వహించే సద్దుల బతుకమ్మ, రావణా సురవధ ఈకార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి. దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు అధ్యక్షతన కమిటీ స భ్యులు గత వారం రోజులుగా అన్ని కసరత్తులు చేస్తున్నారు. ఏర్పాట్లు ట్రాఫిక్, డైవర్షన్, రక్షణ చర్యలు, బందోబస్తు పర్యవేక్షణ కోసం సెంట్రల్ జోన్ డిసిపి బారి, వరంగల్ ఏసీబీ బోనాల కిషన్, మిల్స్ కాలనీ సీఐ సురేష్ లు రంగలీల మైదానాన్ని పరిశీలించారు. ఉత్సవాల నిర్వహణలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుం డా ట్రాఫిక్ పాయింట్లు, ట్రాఫిక్ డైవర్షన్, వీఐపీల సిట్టింగ్, భారీకేడ్ల బతు కమ్మల నిమజ్జనం, ఈవ్ టీజింగ్ నివారణ చర్యలు, షీ టీం, లపై కూలంకషంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మేడిద మధుసూదన్, కోశాధికారి మండ వెంకన్న గౌడ్, కన్వీనర్ వడ్నాల నరేందర్, ట్రస్ట్‌చైర్మన్ వంగరి కోటేశ్వర్, వి.కేశవమూర్తి, రాంప్రసాద్, పొగాకు సందీప్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

నవతెలంగాణ-వేలేరు



వేలేరు మండలంలోని పీచర క్రాస్ రోడ్డు వద్ద అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో భాగంగా పలు వాహనాలను వేలేరు ఎస్ఐ డి.హరిత ఆధ్వర్యంలో పోలీస్ బృందం తనిఖీ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య జనగామ నియోజకవర్గం తరిగొప్పులకు వెళ్లి వస్తూవుంటే పీచర క్రాస్‌వద్ద వాహన తనిఖీలో బాగంగా ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య వాహనం ఆపి తణిఖీ చేసారు. ఆర్టీసీ బస్‌లతో పాటు పలు ప్రైవేట్ వాహనాలను తణిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా హరిత మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్‌ను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని, ఎన్నికల కోడ్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు వేలేరు పోలీస్ బృందం పాల్గొన్నారు.

వాగ్దేవి కళాశాలల్లో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



వాగ్దేవి డిగ్రీ,పీజీ, ఫిజియోథెరపీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం నయీమ్ నగర్‌లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా చైర్మన్ చందుపట్ల దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలు అలంకరణ చేసి, సంప్రదాయ దుస్తులు ధరించి ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మ ఆటపాటలతో విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కోలాటాలతో మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి కాలేజ్ డిగ్రీ పీజీ ఫిజియోథెరపై డైరెక్టర్వాణి, సంస్కృతిక కల్చర్ కన్వీనర్ హిమబిందు, పద్మావతి, రమాదేవి, అనూష, రత్న భార్గవి,సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

నిరాశలో కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు

నవతెలంగాణ-హస్మకొండ

గత ఎన్నికల్లో దాస్యం వినయ్‌భాస్కర్‌పై నియోజకవర్గంలో అసంతృప్తి బాగాఉందని అప్పటి పరిస్థితులలో మహాకూటమిలో భాగంగా కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డిని కాదని పొత్తులో భాగంగా టిడిపి అభ్యర్థిగా రేవూరి ప్రకాష్‌రెడ్డిని బరిలోకి దించారు. దీంతో 'దాస్యం' గెలుపు సులువైందని రాజకీయ పరిశీలకులు భావించారు. ఈసారి ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుందని అనుకుంటున్న తరుణంలో కాంగ్రెస్‌పార్టీకి జంగా రాఘవరెడ్డి రూపంలో మరోసారి నిరాశ ఎదురయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. గత మూడు రోజుల క్రింద కాంగ్రెస్‌పార్టీ మొదటిలిస్టు ప్రకటించిన జిల్లాల్లో కేవలం నాలుగంటే నాలుగుస్థానాలకు మాత్రమే అభ్యర్థులను ప్రకటించింది కానీ ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యంత కీలకమైన స్థానం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఈ నియోజకవర్గంలో ఇంతవరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించకపోవడంతో మంచి ఊపు మీద ఉన్న కాంగ్రెస్ పార్టీ క్యాడర్ తీవ్ర నిరాశలో ఉంది. ఇక్కడ అభ్యర్థిని ఎంపిక చేయడం అధిష్టానానికి తలనొప్పిగా తయారైంది. ఇక్కడ నాయినికి టికెట్ ఇస్తే రాఘవరెడ్డి, రాఘవరెడ్డికి ఇస్తే నాయిని రెబెల్‌గా పోటీ చేసే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతుంది. పశ్చిమ కాంగ్రెస్‌లో సయోధ్య కుదర్చడం కాంగ్రెస్ పెద్దలకు తలకు మించిన భారంగా మారింది.

వాడిపోతున్న కమలం...

కొన్ని నెలల క్రితం ఇక్కడ బీఆర్ఎస్, బీజేపీలు నువ్వా ? నేనా ? అన్నట్లు తలపడ్డాయి. బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి మధ్య ఆధిపత్యపోరు నడుస్తుంది. వీరిద్దరూ పార్టీ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. వీరే కాకుండా మాజీ ఎమ్మెల్యే ఎం.ధర్మారావు పార్టీ టికెట్‌నాశిస్తున్నారు. ఈ క్రమంలో అధిష్టానం అభ్యర్థి ఎంపికపై మల్లగుల్లాలు పడుతుంది.

బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాలకు గుబులు

నవతెలంగాణ-కాజీపేట



రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలలో సీఎం కేసీఆర్, టిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రతిపక్షాల గుండెల్లో గుబులు పుట్టిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం దాస్యం కాజీపేట పార్టీ కార్యాలయం నుండి మెయిన్ రోడ్ మీదుగా డీజిల్ కాలనీ వరకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాణిజ్యవర్తక సం ఘాలు ముకుమ్మడిగా బీఆర్ఎస్ పార్టీకి మద్దతునిస్తున్నాయి.బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రజల హృదయాలు ఆనందంతో పొంగుతుంటే ప్రతిపక్షాల గుండెలు జారిపోయాయాన్నారు. సీఎం కుటుంబ పెద్దలా ఆలోచించి మేనిఫెస్టోని తయారు చేశారు. నమ్మకానికి మారుపేరు కేసీఆర్, నయవంచనకు మారుపేరు కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరగదని భావించినప్పటికీ ప్రజల ఆశీస్సులతో కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నారు. 9 ఏళ్లలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు టిఆర్ఎస్ పార్టీని మరొకసారి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పసునూరి దయాకర్, భారత జాగతి రాష్ట్ర ఉపాధ్యక్షులు దాస్యం విజయ్‌భాస్కర్, పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్ధన్‌గౌడ్, కార్పొరేటర్లు సంకు నర్సింగ్‌రావు, నాయకులు నార్లగిరి రమేష్, దువ్వ కనకరాజు, ఎండి సోనీ తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధుతో ధనిక రైతుకు అధికమేలు

- కష్టజీవులకు సహాయపడే వ్యక్తినే గెలిపించండి
- హుస్నాబాద్‌లో బీఆర్ఎస్‌ను ఓడించండి
- ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చుక్కయ్య


నవతెలంగాణ-భీమదేవరపల్లి



ప్రభుత్వం రైతులకు అందించే రైతుబంధు చిన్న సన్నకారు రైతుల కంటే ధనిక రైతులకే ఎక్కువ లాభం జరుగుతున్నదని ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చుక్కయ్య అన్నారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు ప్రభుత్వం రైతుబంధు పేరుతో రైతులకు ఇచ్చే సబ్సిడీలు గిట్టుబాటు ధరలను మరిచిపోయిందన్నారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్ గామార్చి అవకాశవాద రాజకీయంతో గోడ మీద పిల్లిలా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.కలిసొచ్చే హుస్నాబాద్ అంటూ ప్రచారం మొదలుపెట్టిన సీఎం హుస్నాబాద్ ను పూర్తిస్థాయిలో అభివద్ధి పథంలో నడపలేదన్నారు పదేళ్లలో స్థానిక ఎమ్మెల్యే ఒక పరిశ్రమ కూడా తీసుకురాకపోవడం చేతగానితనానికి నిదర్శనం అన్నారు సిపిఎం ఆధ్వర్యంలో ఎల్కతుర్తి కొత్త కొండలలో భూ పోరాటం చేస్తే పేదలకు ఇళ్లపట్టాలు ఇవ్వకపోవడం చేతగానితనం కాదా ? అని ప్రశ్నించారు హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎందరికి డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు ప్రజల్ని చైతన్యపరిచి బీఆర్ఎస్ ను ఓడించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కష్టజీవులకు సహాయపడే వ్యక్తినే హుస్నాబాద్ ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని కోరారు.

పశ్చిమ టికెట్‌ను జంగాకే ఇవ్వాలి

నవతెలంగాణ-కాజీపేట



రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్‌ను డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డికే ఇవ్వాలని కాజీపేట మండల పార్టీ అధ్యక్షుడు తొట్ల రాజుయాదవ్, హసన్‌పర్తి మండలపార్టీ అధ్యక్షుడు చిర్ర రమేష్, కోరారు. కాజీపేట మీడియా పాయింట్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికలలో, స్థానిక సంస్థల ఎన్నికల్లో జంగా రాఘవరెడ్డి ముందుండి నడిపించారని, నాయకుల కు, కార్యకర్తలకు అండగా, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న రాఘవరెడ్డికి తమ సంపూర్ణ మద్దతుఉంటుందని అందరం కలిసి గెలిపించు కుంటామన్నారు. టికెట్ ఇవ్వని పక్షంలో రాబోయే రోజుల్లో ఎటువంటి నిర్ణయం తీసుకోవడానికైనా వెనుకడుగు వేయబోమని కాంగ్రెస్ అధిష్టానానికి స్పష్టంచేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ డైరెక్టర్ లింగం నరేందర్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, కాంటెస్ట్ కార్పొరేటర్లు వస్కుల శంకర్, లింగమూర్తి, రాజారపు స్వామి, మాజీ సర్పంచ్ జక్కుల సారయ్య, యాదవ రెడ్డి, ఆకారపు శివాజీ, బస్కే ప్రణయ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్, ప్రియాంకగాంధీల వ్యాఖ్యలు హాస్యాస్పదం

- మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ

ములుగు సభలో కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీచేసిన వాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీపోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం, మహబూబాబాద్ ఎంపీ కవిత తదితర నాయకులతో కలిసి మంత్రి సత్యవతి రాథోడ్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిలు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 850 ఏళ్ల చరిత్ర కలిగిన రామప్ప దేవాలయానికి వారు రావడం సంతోషంగా ఉందని కానీ వారు కాంగ్రెస్ నాయకులలాగా కాకుండా టూరిస్టుల్లా మాట్లాడాలని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వస్తే సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ హెూదా ప్రకటించి కుంభమేళా లాగా నిర్వహిస్తామని అనడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ కొత్తగా పుట్టింది కాదని దాదాపు 50 ఏళ్ల పరిపాలించిన పార్టీ అని ఇన్నేళ్లు పరిపాలించిన పార్టీకి సమ్మక్క-సారలమ్మ జాతర కనబడలేదా ? అని ప్రశ్నించారు. వారు పోడు చట్టాన్ని మేమే తీసుకొచ్చాం అని అంటున్నారని మరి వారికి భూ హక్కులు ఎందుకు కల్పించలేదన్నారు. పోడు భూములకు హక్కులు కల్పించింది కేసీఆర్ మాత్రమే అని పక్కనే ఉన్న ఎమ్మెల్యే సీతక్క కూడ స్వయంగా పొడు భుముల పట్టా తీసుకుని వేదిక మీద మౌనంగా ఉండడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. కాంగ్రెస్ సభలో 10వేల మంది కన్న ఎక్కువ మంది ప్రజలు హాజరు కాలేదని ఇక రేవంత్ రెడ్డి మాటలు వినడానికి అసహ్యంగా ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భంచిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో 33జిల్లాలు ఏర్పాటయ్యాయని ములుగు జిల్లా కేంద్రం ఏర్పాటు కాకుండా ములుగు కు మెడికల్ కాలేజీ ఇచ్చి ములుగును అన్ని రంగాల్లో అభివద్ధి చేస్తున్నామన్నారు. ఎంపీగా ఉన్న రాహుల్ ఒక్కసారి అయినా పార్లమెంటులో విభజన హామీల గురించి మాట్లాడారా అని ప్రశ్నించారు. 10 సార్లు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గిరిజన రిజర్వేషన్ల గురించి పార్లమెంటులో కూడా మాట్లాడలేదని అన్నారు. గిరిజనులు అంటే అమాయకులు కాదని ఇప్పుడు గిరిజనులు చైతన్య వంతులు అయ్యారని అన్నారు. 2014-18 వరకు చందూలాల్ చేసిన అభివద్ధి తప్ప ఇప్పుడున్న ఎమ్మెల్యే సీతక్క తట్టెడు మట్టి తీయలేదని ఆమెకు ప్రచారం తప్ప అభివద్ధి గుర్తుకు రాదని అన్నారు. కాంగ్రెస్ నాయకులకు ఎన్నికలు వస్తేనే ప్రజలు గుర్తుకు వస్తారని మీరు అధికారంలో ఉన్న కర్ణాటక,రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో మీరు చెప్పిన హామీలు అమలవుతున్న యా ? అని ప్రశ్నించారు.

ఈ సమావేశంలో ఎంపీ దయాకర్, బీఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి జనార్ధన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలందరికీ ఇల్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-హస్మకొండ



అసెంబ్లీ ఎన్నికల తర్వాత మన రాష్ట్రంలో ఏర్పడబోయే ప్రభుత్వం మొట్టమొదటి ప్రాధాన్యతగా నిరుపేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇప్పటికే ప్రభుత్వం స్థలాలలో ఇళ్ల వేసుకున్న నిరుపేదలందరికీ ఇళ్లను రెగ్యులర్ చేయాలని సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. కందులబండ 7-10 ఎకరాల ప్రభుత్వ భూమికి సరిహద్దులు గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కాజీపేట మండల సీపీఎం రాజకీయ శిక్షణ శిబిరం హనుమకొండ రామ్ నగర్ లోని సుందరయ్య భవన్లో జరిగింది. మొదటగా 'పాలకవర్గాలు ప్రజా సమస్యలపై పోరాటం' అనే అంశంపై చక్రపాణి బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకవర్గాలు ఎప్పుడైనా తమ సమస్యలపై ప్రజలు పోరాడకుండా పరిష్కారం చేసినటువంటి దాఖలాలు చరిత్రలో ఏనాడు లేదని అందుకోసమే శ్రామిక వర్గాలంతా ఐక్య పోరాటాలకు సిద్ధమై తమ సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. 2014 నుండి దేశంలో బిజెపి ప్రభుత్వ రంగ పరిశ్రమలన్నింటినీ అపర కుబేరులకి కట్టబెట్టడంలో మోడీ విజయవంతమై నిరుద్యోగ సమస్యలను పెంచి పోషించాడని, నిరుద్యోగులంతా మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని వారు కోరారు. కాజీపేట రైల్వే కేంద్రాన్ని కాజీపేట రైల్వే డివిజన్‌గా ప్రకటించడంలో బీజేపీ, బీఆర్ఎస్‌లు ఘోరంగా విఫలమయ్యాయని వారన్నారు. బీజేపీకి విద్వేష రాజకీయాలు చేసే దాంట్లో ఉన్న ఆనందం, కాజీపేటలో రైల్వే డివిజన్లో ప్రకటించి, పరిష్కరించే దాంట్లో లేదని చక్రపాణి విమర్శించారు.

అనంతరం 'కులం మతం-దేశంపై దాని ప్రభావం' అనే అంశంపై కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య బోధించారు. ఈ క్లాసులకు జంపాల రమేష్ అధ్యక్షత వహించారు. ఇంకా ఈ శిబిరంలో ఎస్.రవి, పి.సర్వయ్య, గడ్డం అశోక్, వాస్కుల మల్లేశం, దయాకర్, భాగ్యలక్ష్మి, శివ, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో అసమ్మతి రాగం... 'చల్లా' షాడోగా 'నిమ్మగడ్డ'

- షాడో ఆగడాలను ఉపేక్షించేది లేదని స్పష్టం చేస్తున్న నేతలు

నవతెలంగాణ-సంగెం



పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి అత్యంత సన్నిహితుడు నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావుపై తన సొంత మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర అసంతృప్తితో వున్నాయి. నల్లబెల్లి, మొండ్రాయి గ్రామాల్లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ అసమ్మతి నాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పులుగు సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యమకారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యమకారులు తీవ్రఅసంతృప్తిని వ్యక్తంచేశారు. పలువురు బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ దేవురు వరమిచ్చినా పూజారి వరమివ్వడన్న చందంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో వున్న నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా ఏ పనికి వెళ్లిన స్పందించినప్పటికీ ఎమ్మెల్యే షాడోగా పిలువబడుతున్న నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు వారి పనులకు అడ్డుకట్ట వేస్తూ, నానా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆరోపించారు. అటు అధికారుల విషయంలో హుకుం చెలాయిస్తూ ఏ అధికారి బదిలీ కావాలన్నా, తననే కలవాలని ఏ అధికారి ఏ పని చేయాలన్నా, తనను అడిగినాకనే చేయాలని బెదిరింపులకు గురి చేస్తున్నాడని పలువురు సర్పంచ్‌లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం, తెలంగాణ రావడం కోసం ఉద్యమించిన ఉద్యమకారులు జైల్ల పాలై, కేసులపాలై, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఆంధ్రా ప్రాంతానికి చెందిన నిమ్మగడ్డ ఉద్యమకారులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాడని, వారిని కనీసం మనుషుల లాగా చూడటం లేదని వాపోయారు. తెలుగుదేశం పార్టీ నుండి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తూ ఉద్యమకారులను అణిచివేస్తున్నారని ఉద్యమకారుల అధ్యక్షుడు దామెరుపుల రాజేశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పులుగు సాగర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అంటే మాకు ఎంతో గౌరవమని అతని గెలుపు కోసం ఏ త్యాగానికైనా మేము ఎప్పుడు సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. 'నిమ్మగడ' పెత్తనాన్ని ఏమాత్రం సహించమని, షాడో ఆగడాలను ఆపకపోతే ఇక ఊరుకునేది లేదని దేనికైనా సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. సమన్వయ కమిటీల విషయంలో నిమ్మగడ్డకు సంబంధించిన వ్యక్తులనే ఊరికిఒకరు, ఇద్దరుఎన్నుకొని వారికే ప్రాధాన్యత ఇస్తూ ప్రజా ప్రతినిధులు, వార్డు మెంబర్లను సైతం హాజరుకాకుండా గ్రామాల్లో వారితెలియకుండా సమన్వయ కమిటీలు ఏర్పాటు అవుతున్నాయని ప్రతి కార్యకర్త అసంతప్తి వెలుబుచ్చుతున్నారని అన్నారు.ప్రాధాన్యత లేక చాలామంది నాయకులు తన ముందు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. ఇవన్నీ విషయాలు శాసనసభ్యుని దష్టికి పలుమార్లు తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని ఇకనైనా ఎమ్మెల్యే ధర్మారెడ్డి స్పందించి షాడో ఆగడాలకు అడ్డుకట్ట వేయకపోతే మండలంలోని చాలా గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు పార్టీకి దూరమయ్యే ప్రమాదం వస్తుందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని జోస్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఉండీలరాజు, పత్తిపాకరమేష్, ఓదెల ఎల్ల స్వామి, మాజీ ఎంపీటీసీ మామిడాల లక్ష్మీ శంకరయ్య, ఉప సర్పంచ్ ఎరుకల రాజు, అనుముల లింగమూర్తి, సింగిరెడ్డి జ్యోతి వెంకటేశ్వర్లు, బానోతు వెంకటేశ్వర్లు, మాజీ టిఆర్ఎస్ అధ్యక్షులు నూనెల స్వామి, మాజీ కార్యదర్శి ఎడాకుల శ్రీను, కూసరాజు, మామిడాల చంద్రయ్య, గౌడ సంఘం అధ్యక్షులు బైరి సాంబయ్య, సొసైటీ మాజీ డైరెక్టర్ అనుముల ప్రతాప్, వల్లే నరసయ్య, రెడ్యా నాయక్, మేరుగు అనిల్, గడ్డంరాజు, గౌస్, షఫీ, శ్రావణ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

పత్తాలేని ఏఈవో ... పరేషాన్ అవుతున్న రైతులు



- ఆమె రూటు సపరేటు...
- ఎప్పుడు వస్తుందో... ఎప్పుడు వెళుతుందో ఎవరికీ తెలియదు
- రైతులకు అందుబాటులో లేని వ్యవసాయ అధికారులు

నవతెలంగాణ-ఆత్మకూర్

మండల విస్తరణ అధికారి ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో ఎవరికీ తెలియదు..ఆమె రూటే సెపరేటు. రైతులు ఎప్పుడైనా కలిసినప్పుడు అడుగుతే ఆగ్రహం వ్యక్తం చేస్తుందని రైతులు ఆరోపణలు చేస్తున్నారు. గురువారం ఆత్మకూరు మండలం నీరుకుళ్ల రైతువేదికలో ఉండవలసిన విస్తరణ అధికారి మానస అలా వచ్చిఇలా వెళ్లిపోయారు. గతంలో కొన్ని రోజులు లాంగ్‌లీవ్ పెట్టారు. ఉదయం 10 గంటలకు వస్తారు...11గంటలకు వెళ్లి పోతారని రైతులకు ఏమైనా అవసరం ఉంటే 10 గంటలకి అక్కడ ఉంటేనే సమాధానం ఇస్తార ని అంటున్నారు. పంటల కు రకరకాల తెగులు సోకడంతో వాటి నివారణకు ఎలాంటి పురుగుల మందులు పిచికారి చేయాలని ఏఈవోను అడిగి తెలుసుకునేందుకు రైతు వేదిక వద్దకు రైతులు వెళితే అక్కడ ఆమె ఎప్పుడు ఉంటారో ఎప్పుడు పోతారో తెలవని పరిస్థితి నెలకొంది. దీంతో రైతులు తమ పంటలకు సోకిన తెగుల గూర్చి చెప్పడంతో పురుగుమందుల వ్యాపారులు ఇచ్చే అధిక మోతాదు మందులను విచక్షణ రహితంగా స్ప్రే చేయడం వల్ల రైతులకు పెట్టుబడి పెరిగి దిగుబడి తగ్గిపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నీరు కాస్తూ గత కొంతకాలంగా వ్యవసాయ విస్తరణ అధికారి మానస రైతులకు అందుబాటులో ఉండడం లేదని పలుమార్లు వ్యవసాయ అధికారికి నీరుకుళ్ల గ్రామస్తులు సమాచారం అందించామని అంటున్నారు. అయినాఆమెలో మార్పురాలేదని రైతులకు అందుబాటులో లేదని నీరుకుళ్ల, పెంచికలపేట, కామరం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు అందుబాటులో ఉంటూసూచనలు సల హాలు ఇవ్వాల్సిన వ్యవసాయ విస్తరణాధికారి మానస విధులను సక్రమంగా నిర్వర్తించకపోవడంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని పలు గ్రామాల రైతులు అంటున్నారు.

ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్

నవతెలంగాణ-సుబేదారి



ఎన్నికల విధులను పకడ్బంధీగా నిర్వహించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ సిక్తాపట్నాయక్, అదనపు కలెక్టర్ మహేందర్ జీతో కలిసి ఎన్నికల నిర్వహణపై మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్ష సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ బాధ్యతలు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. 24/7 టీవీలో వచ్చే వీడియో ప్రకటనలు, పత్రిక ప్రకటనలు, పెయిడ్ న్యూస్‌పై నిఘా పెట్టాలని రోజువారీగా నివేదికను అందజేయాలని ఆదేశించారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో ఎంసీఎంసీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే పోస్టులపై ప్రత్యేకనిఘా పెట్టాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పెయిడ్ ఆర్టికల్‌ను గుర్తించడం, ప్రచురణ, ముం దస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం చేయాలని తెలిపారు. అలాగే సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయపార్టీల ప్రకటనలకు వంటివి సకాలంలో ఆమోదిస్తూ మంజూరు చేయాలని సూచించారు. నియోజకవర్గాల వారిగా ర్యాండమై జేషన్ ద్వారా ఎన్నికల సిబ్బందిని కేటాయించాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది, ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసై-డింగ్ అధికారులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలె ట్ తో ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సిబ్బంది కొరత లేకుంటే తక్షణమే ఇతర శాఖల సిబ్బంది తీసుకోవాలి అని ఆదేశించారు.

ఈ సమావేశంలో డిఆర్‌వో గణేష్, సిపివో సత్యనారాయణరెడ్డి, డీఈవో అబ్దుల్ హై, ఎంసిఎంసి కమిటీ సభ్యులు లక్ష్మణ్ కుమార్, భూపాల్, కృష్ణారెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

చల్లాకు మీ ఓటుతో గుణపాఠం చెప్పాలి

- దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

నవతెలంగాణ-పరకాల



ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి, టీఆర్ఎస్ పార్టీకి మీ ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక జీఎస్ఆర్ గార్డెన్‌లో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేరికల్లో కాంగ్రెస్ ,టిఆర్ఎస్ పార్టీల నుండి భారీ మొత్తంలో పార్టీలో చేరగా ఎమ్మెల్యే రఘునందన్‌రావు వారికి బీజేపీ కండువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ నియంత పాలన నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అధర్మ రెడ్డిగా అవతారమెత్తి బినామీ కాంట్రాక్టర్ల పేరుతో నియోజకవర్గంలోని వందల ఎకరాలను భూకబ్జా చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా ధనార్జనే ధ్యేయంగా పెట్టుకున్న అధర్మ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో తరిమి తరిమికొట్టే విధంగా మీ ఓటుతో గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ విజయచందర్‌రెడ్డి, డాక్టర్ సంతోష్‌కుమార్, డాక్టర్ కాళీప్రసాద్, మార్త బిక్షపతి, ఆర్పి జయంతి లాల్, మేఘనాథ్, నాయకులు ,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంఘాల పోరాట వేదికల ద్వారా మరింత ముందుకు : బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-భీమదేవరపల్లి

జిల్లాలో ప్రజా సంఘాల పోరాట వేదికలు ఏర్పాటు చేసి ప్రజా సమస్యలపై ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకు వెళుతున్నట్లు ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి అన్నారు భీమదేవరపల్లి మండల ప్రజాసంఘాల పోరాట వేదిక ను గురువారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన పది సంవత్సరాల్లో సంపన్నులు మరింత సంపన్నులుగా మారితే పేదవారి బతుకులు మాత్రం దీన స్థితిలోకి నెట్టబడ్డాయని అన్నారు మహిళలపై కుల దుహంకార హత్యలు పెరిగాయి అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పనులను పేదలకు దూరం చేస్తున్నారన్నారు జిల్లాలో రెండు కోట్ల 50 లక్షల ఉపాధి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు టీఎస్పీఎస్ ద్వారా నోటిఫికేషన్లు ఇచ్చిన ప్రభుత్వం పరీక్షల నిర్వహించలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు గ్రూప్స్ కు అప్లై చేసిన నిరుద్యోగులకు మూడు లక్షల నష్టపరిహారం ఇవ్వాలన్నారు టీఎస్పీఎస్‌ను రద్దుచేసి చైర్మన్‌ను తొలగించాలన్నారు. విద్యార్థినిప్రవళిక ఆత్మహత్యపై మంత్రి కేటీఆర్ తప్పుడుగా మాట్లాడడం దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు అంగన్వాడీలు ఆశాలు మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె చేస్తే పరిష్కరించాల్సింది పోయి ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడడం సిగ్గుమాలిన చర్యలన్నారు. కేంద్రంలోని బిజెపి బ్యాంక్ అకౌంట్ దారులకు 15 లక్షలు వేస్తామని చెప్పి విస్మరించిందన్నారు.

ప్రభుత్వ ఆస్తులను అమ్ముతున్న మోడీ ప్రభుత్వాన్ని దానికి సపోర్ట్ చేస్తున్న బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల పోరాట వేదిక మండల కన్వీనర్ జుర్రు సంపత్ కో కన్వీనర్ అజ్మీర బిక్షపతి, సమ్మయ్య, సారయ్య మల్లేశం, వేణులు పాల్గొన్నారు.

బీ-ఫాం అందుకున్న కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



స్టేషన్‌ఘన్‌పూర్ అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సీఎం కేసీఆర్ చేతులమీదుగా గురువారం బీ ఫాం అందుకున్నారు. అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్ కు కడియం కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పథకాలు, మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్లి నియోజక వర్గ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే హ్యాట్రిక్ సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థి సింగపురం ఇందిర సమక్షంలో గురువారం నియోజక వర్గ కేంద్రానికి చెందిన వంద మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి ఇందిర పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగాల సుభాష్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు యాదవ రెడ్డి, మండల అధ్యక్షుడు సింగపురం వెంకటయ్య, సీనియర్ నాయకులు సింగపురం రాజు, పద్మ, జ్యోతి రెడ్డి, మౌనిక, వెంకటేశ్వర్లు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చేస్తా: పల్లా

నవతెలంగాణ-తరిగొప్పుల



ఎమ్మెల్యే గా ఆశీర్వదించడి నియోజక వర్గంలో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం తరపున వచ్చే అన్ని సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందేలా చేస్తానని జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల పరిధిలోని సోలి పూరం, పోతారం , అక్కరాజుపల్లి సర్పంచ్ వీరేందర్,మరియపురం గ్రామంలో సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు బీరెడ్డి. జార్జ్ రెడ్డి, నర్సాపూర్ సర్పంచ్ బెల్లపు రాజు, అబ్దుల్ నాగారం సర్పంచ్ ఆర్జుల రమ సంపత్ రెడ్డి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఊరూరా ప్రజలు పెద్ద ఎత్తున బతుకమ్మ , బోనాలు, కోలాటం, డప్పుచప్పుల్లతో గ్రామ గ్రామాన ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు తమ తమ గ్రామాల్లో ఉన్న సమస్యలు పల్లా దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బీడు బారిన భూములకు గోదావరి జలాలను తీసుకుని వచ్చి పంట పొలలుగా మార్చిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌దన్నారు. కల్యాణ లక్ష్మి, షాది ముభారక్ లాంటి పథకాలను ప్రతి కుటుంబానికి మేన మామ స్థానం లో, వితంతులకి, వృద్ధులకు, ఒంటరి మహిళలకి కొడుకుగా, అన్నగా ప్రతి రైతుకు రైతు బంధు, రైతు బీమా తో రైతు పక్షపాతిగా సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. ముచ్చటగా మూడవ సారి ముఖ్యమంత్రిగా కెసిఆర్ ఎమ్మెల్యే గా నన్ను మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే సర్పంచ్ లు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలన్నింటినీ గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, మాజీ ఆప్కో చైర్మన్ మండల శ్రీరాములు, మండల అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, జెడ్పిటిసి పద్మజా వెంకట్ రెడ్డి, ఎంపీటీసీలు మధుసూదన్ రెడ్డి, జూమ్ లాల్ నాయక్ , బీఆర్ఎస్ కోఆర్డినేటర్ జాన్నగొని కిష్టయ్య, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి లింగం, జిల్లా నాయకులు జొన్నగొని సుదర్శన్ గౌడ్, రామరాజు, శ్రీనివాస్, మహిపాల్, తాళ్ళ పెల్లి పోచయ్య, వెంకటేష్, రవి, రాజు, రమేష్ తదతరులు పాల్గొన్నారు



సిద్దేశ్వర రెడ్డి సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలంలోని కేశిరెడ్డిపల్లిలో సిద్దేశ్వర రెడ్డి సంఘం నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇమ్మడి మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా రిక్కల ఆగంరెడ్డి, కార్యదర్శిగా నర్ర దామోదర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డి సంఘం బలోపేతానికి తమ వంతుగా కృషి చేస్తామని, వారికి ప్రతి సభ్యుడు సహకరించాలని కోరారు. తమ ఎన్నికకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యవర్గ సభ్యులుగా ఎడబోయిన రవీందర్ రెడ్డి, మల్లవరం చంద్రారెడ్డి, చల్ల అనిల్ రెడ్డి, ఇమ్మడి యాకంరెడ్డి, బద్దిపడగ గోపాల్ రెడ్డి, బందేల రాజిరెడ్డి, చింతల సిద్దారెడ్డి, పుర్మ రమేష్ రెడ్డి, ఇమ్మడి సిద్దారెడ్డి, ఎడబోయిన అజయ్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నర్ర భాస్కర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, అనిల్ రెడ్డి, లింగారెడ్డి, యాకంరెడ్డి, ఇమ్మడి భూపాల్ రెడ్డి, సాయి రెడ్డి, చంద్రారెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నెల్లుట్ల లో గడపగడప కు కాంగ్రెస్



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని నెల్లుట్ల గ్రామంలో గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని అశోక్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో గురువారం గడప గడప కాంగ్రెస్ పార్టీ యొక్క ఆరు గ్యారంటీల పథకాల గురించి ప్రతి ఇంటికి వెళ్లి వివరించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు అభ్యర్థి సింగపూర్ ఇందిరను అధిక మెజార్టీతో గెలుపొందించాలన్నారు. ఈకార్యక్రమంలో దామెర నాగరాజు సీనియర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నర్సింగ రమేష్ కొయ్యడ రామలింగంగౌడ్, వెంకటేశం, నవీన్, మహేందర్, శ్రీను, గట్టయ్య ఉప్పలయ్య, లక్ష్మణ్, కిరణ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



కడియంను భారీ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నియోజకవర్గ టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అన్నారు. గురువారం చిల్పూర్ మండలంలోని పల్లగుట్ట, కష్టాజి గూడెం, ఫతేపూర్, గార్లగడ్డ తండా గ్రామాలలో బూత్ కమిటీలు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి అధినేత కెసిఆర్ విడుదల చేసిన మేనిఫెస్టో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలను విస్తతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని సూచించారు. రాష్ట్రంలోనే నియోజకవర్గ ఫలితాలు హైట్రిక్ సాధించే విధంగా కేసిఆర్ కు కానుకగా అందిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పుట్ట అంజనీదేవి, రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి చేరాలు, సాదం రాజయ్య, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మాలోత్ రమేష్ నాయక్, ఎంపిటిసిలు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ కార్మికుల డిమాండ్‌లను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలి

నవతెలంగాణ-జనగామ

ఉద్యోగ కార్మికుల డిమాండ్ లను ఆయా రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ప్రతిపక్ష, ప్రజా సంఘాల తో సీఐటియూ జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ అధ్యక్షత ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు, జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు జేరిపోతుల కుమార్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు విజేందర్, ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు బైరగోని బాలరాజ్ గౌడ్ లు పాల్గొని ఉద్యోగ కార్మికుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2023 నవంబర్ 30న జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ రంగాల్లోని కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను డిమాండ్లను రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో తప్పనిసరిగా ఉద్యోగ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం వారి న్యాయమైన డిమాండ్లను పరిగణలోకి తీసుకోవాలన్నారు రాష్ట్రంలో స్కీం వర్కర్ల సమస్యలన్నింటిని పరిష్కరించాలన్నారు. పంచాయతీ ఉద్యోగ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించేలా మేనిఫెస్టోలో చేర్చాలన్నారు. రాష్ట్రంలో ఉన్న సకల కార్మిక వర్గం సమస్యలను ఈఎన్నికల్లో రాజకీయ పార్టీలు పరిష్కారం కోసం హామీ ఇచ్చేలా ఉండాలన్నారు. ఈరౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రంగాల చెందిన కార్మిక నాయకులు బి.రాజు, నర్సింహులు, స్వామి, శ్రీనివాస్, రాజయ్య వినయ్, రాజు, లింగయ్య, కోమల, కొమరమ్మ లక్ష్మి, స్వరూప పెంటమ్మ సుల్తా లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.


సోమన్న ఆలయంలో 27న బహిరంగ వేలం

నవతెలంగాణ-పాలకుర్తి

శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో కొబ్బరి కాయలు, పూజా సామగ్రి (అభిషేకం,వాహన పూజ సామగ్రి మినహాయించి), తల నీలాలు పోగు చేసుకునే హక్కు కోసం సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం అక్టోబర్ 27న శుక్రవారం ఉదయం 11గంటలకు నిర్వహిస్తున్నామని ఆలయ ఈవో లక్ష్మి ప్రసన్న తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ కమిషనర్ కార్యాలయం దేవాదాయ ధర్మదాయ శాఖ బొగ్గులకుంట తిలక్ రోడ్ ఆబిడ్స్ హైదరాబాద్ లో బహిరంగ వేలం ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొని ఆసక్తి గలవారు ఈనెల 23 నుండి అక్టోబర్ 26 న సాయంత్రం 5 గంటలకు దేవస్థాన కార్యాలయం పాలకుర్తిలో రూ.1000 చెల్లించి షెడ్యూల్ పొందాలని కోరారు.

శ్రీఅన్నపూర్ణా దేవి అలంకరణలో చండిక అమ్మవారు

నవతెలంగాణ-పాలకుర్తి



శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీసోమేశ్వర లక్ష్మీన ర్సింహస్వామి ఆలయంలో గురువారం ఐదవ రోజు చండిక అమ్మవారు శ్రీ అన్నపూర్ణా దేవి అలంకరణలో భక్తులకు దర్శనంఇచ్చారు.అమ్మవారికి ఆలయ అర్చకులు చండీ హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

బెల్టు షాపులు నాటు సారా కేంద్రాలపై దాడులు

నవతెలంగాణ-గార్ల



మండలంలోని బెల్టు షాపు లు, నాటు సారా కేంద్రాలపై పోలీసులు దాడులు నిర్వహించి నిందితులపై కేసు నమోదు చేసిన సంఘటన గురువారం మం డలంలో జరిగింది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తీర్లాపురం గ్రామం పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న బెల్టు షాపులో అమ్మకానికి అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని యజమాని పై కేసు నమోదు చేశారు. పూమ్య తండాలో నాటు సారా కేంద్రం పై దాడులు నిర్వహించి 42.5 లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకుని తయారు దారుడు ఇస్లావత్ మోహన్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో పోలీస్ సిబ్బంది బాలకృష్ణ, రాము, భద్రు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలి: నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేందుకు గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ఎన్నికల వరకు అహర్నిశలు కృషి చేయాలని పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని వల్మిడి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు గంగదేరి మల్లయ్య, గంగదేరి ఐలయ్య, గంగదేరి సైదులు, పిట్టల సైదులు, జలగం సోమయ్య, ఆంజనేయులు, జిలకర రవిలతో పాటు 15 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నీరటి చంద్రయ్య ఆధ్వర్యంలో ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఝాన్సీరెడ్డి మాటా డుతూ పాలకుర్తి నియోజకవర్గం లో బీఆర్ఎస్‌ను ఖాళీ చేయాలని కార్యకర్తలకు సూచించారు. డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాల అనంతరం ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీలను అమలు చేసి పేద ప్రజలను ఆదుకుంటామని తెలిపారు. ఆరు గ్యారెంటీలతో ప్రజల్లోకి వెళ్లాలని తెలిపారు.



ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు సోమనారాయణ, మాజీ సర్పంచ్ రాములు, తెలంగాణ ఉద్యమకారుడు ఎల్లయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు, కార్యదర్శి నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మల్లేష్, దేవేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కడియం గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి: జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి



నవతెలంగాణ-లింగాలఘనపురం

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీవారి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు. గురువారం మండలం కిష్టగూడెం గ్రామం శివారు దేవరకుంట తండా లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి .వారిని ఉద్దేశించి మాట్లాడుతూ. గతంలో నా ఎన్నికలప్పుడు ఇచ్చిన వాగ్దానం ప్రకారం కుందారం నుండి ఈ తండకి బిటి రోడ్డు వేసుకున్నాము...మిగిలిన కిష్టగూడెం నుండి తండా నుండి నేలపోగుల వరకు కూడా రాబోవు రోజుల్లో పెద్దలు కడియం శ్రీహరి సహకారంతో చేసుకుందాం. ఇవాళ రాష్ట్రం ఏర్పడ్డ ముఖ్యంగా మన తండాలు మన పాలన అనే నినాదం గ్రామ పంచాయితీలు గా చేసుకున్నాం. ప్రతి స్కీమ్ లో కూడా కళ్యాణ లక్ష్మి , రైతుబంధు , రైతు భీమా , మన భూమిల మీద పూర్తి అధికారం మనకే ఇవ్వడం...ఇలా రాష్ట్ర ప్రభుత్వం మన ఎస్టీ సోదరులకు అండగా నిలుస్తుంది. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద మన తండాకు నిధులు తెచ్చే ప్రయత్నంలో భాగంగా మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. కడియం శ్రీహరి నాయకత్వంలో జెడ్పీటీసీ గా నేను ఎప్పుడు మీకు అందుబాటులో ఉంటానన్నారు. మిగిలిన అన్ని సమస్యలు మన ప్రభుత్వంలో చేసుకుందాం. ఈకార్య క్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు దుసరి గణపతి, గ్రామ ఉప సర్పంచ్ కరుణాకర్ రెడ్డి , కుందారం ఉప సర్పంచ్ ఎండీ. ఖలీల్ కిష్టగూడెం గ్రామశాఖ అధ్యక్షులు రామ చందర్ , కుందారం గ్రామ శాఖ అధ్యక్షులు లోకుంట్ల ఆగరాజు ,మాజీ సర్పంచ్ కష్ణ ,మండల అధికార ప్రతినిధి బోయినీ రాజు , అంతగల్ల రామచందర్ , బైరు యాకన్న , గోపాలదాసు ఉపేందర్ , మార్కెట్ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు , వట్టిపల్లి సంపత్ , తదితరులు ఉన్నారు.

పూసిన పత్తి పంట ఎండుతున్న చేనులు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో 2004, 05 కాలంలో మొదటిసారిగా హైబ్రిడ్ ప్రతి విత్తనాలు వచ్చినప్పుడు పత్తి పంట ఎకరానికి 8 నుంచి 10 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చేది. ఆ తర్వాత కాలంలో పత్తి ప్రతి సంవత్సరము ఒకే భూమిలో ఒకే పంట వేయడం వల్ల పత్తి పంట తగ్గుతూ వస్తుంది. ఇదే క్రమంలో ప్రతి సంవత్సరం అనేక పత్తి విత్తనాల బోగస్ కంపెనీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఇట్టి కంపెనీలు అన్ని కూడా హైబ్రీడ్ పేరుతో చలామణి కావడంతో రైతులు అనేక విధాలుగా మోస పోతున్నారు. ప్రచారంలో అసలు కంపెనీలను తలదన్నే విధంగా ప్రచారం చేస్తూ, ప్యాకెట్లు మాత్రం రంగుల రూపంలో వాస్తవాన్ని మరిపించే విధంగా ఉన్ననూ విత్తనాల విషయంలో నకిలీ విత్తనాలు సరఫరా చేస్తున్నారు. నకిలీ విత్తనాలను గుర్తించి వాటిని నిరోధించే క్రమంలో ప్రభుత్వ వైఫల్యం వల్ల రైతులు అనేక విధాలుగా మోసపోతున్నారు.తద్వారా హైబ్రిడ్ విత్తనాలు ప్రారంభంలో పత్తి పంట క్రాపు రెండు మూడు దఫాలుగా వచ్చేది.కానీ నేడు అది వరుస క్రమంలో కనుమరుగైపోయి, ఒకే క్రాపు రావడంతో తర్వాత పత్తి పంట అంతయు ఎర్ర బారి పోతుంది. పత్తి పంట ఇరగ కాసి పండిన విధంగా ఒకే క్రాప్ తో అంతయు ఎర్ర వారి పోవడం వల్ల దిగుబడి ఎకరానికి రెండు నుంచి మూడు క్వింటాళ్ల కంటే ఎక్కువ రావడం లేదు. భూమి సాగు మొదలు విత్తనాలు వేసిన నాటి నుంచి రైతుల సేద్యం ఏ విషయంలో సస్యరక్షణ తప్పకపోవడం వల్ల పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. ఇటీవల ప్రభుత్వము పోలీసుల సహాయంతో కొన్ని విత్తనాల కంపెనీలపై దాడి చేసి కొన్ని నకిలీ విత్తనాలను నిరోధించినప్పటికీ , పరోక్షంగా రైతులు తెలవక నష్టపోతున్న సంఘటనలు నెలకొంటున్నాయి. మారుతున్న కాలానుగుణంగా ప్రభుత్వము కొత్త హైబ్రిడ్ విత్తనాలను తయారుచేసి రైతులకు అందించాలని రైతులు కోరుతున్నారు. భూమిని నమ్ముకున్న రైతు ఇంకా వేరే ఏం పని చేయలేడు కనుక తాను నమ్ముకున్న భూమిని తనకు ఆదుకునే విధంగా ప్రభుత్వము కృషి చేయాలని అభ్యుద రైతులు, శ్రేయోభిలాషులు, సామాజికవేత్తలు కోరుకుంటున్నారు.

ఇళ్ల స్థలాలు దక్కే వరకు పోరాటం: సీపీఎం



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇండ్ల స్థలాలు దక్కెంత అంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పేదలు వేసుకున్న గుడిసెలను సందర్శించి గుడిసె వాసుల సభలో సీపీఎం పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక అధ్యక్షతన సభ జరిగింది ఈ సభలో జి.నాగయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పేదలు వేసుకున్న గుడిసెలకు అక్కడున్న కలెక్టర్లు ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు హక్కు పత్రాలు ఇచ్చి నివాసయోగ్యం కల్పిస్తే ఇక్కడున్న స్థానిక ఎమ్మెల్యే శంకర్ నాయక్ పేదల గుడిసెలను15 సార్లు కూల్చి కాల్చి వేశారన్నారు. ప్రభుత్వ భూములు ఇళ్ల స్థలాలు దక్కేవరకు పోరాటం చేయాలని పేర్కొన్నారు ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు స్వర్ణపు సోమయ్య మాట్లాడుతూ పేదల సంఘటితంగా ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని పాలకులు ఎక్కడ పోరాటం లేకుండా ప్రజలకు హక్కులు ఇవ్వబడలేదని తెలిపారు ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులకు పట్టణ కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు చీప్రి యాకయ్య బానోత్ వెంకన్న, బూర్గుల లక్ష్మణ్, సురేష్, జానీ, వెంకటాద్రి, ఇందిరా, వినోద విజయలక్ష్మి, విటల్, వేణు, ప్రియాంక, మనోహర్, ఉపేందర్, అనుష, రోజా నిజాం, రాజేశ్వరి, సురేష్, వెంకన్న, సునీత, కుమార్, కొమరమ్మ, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

నగదు సరఫరా పై పకడ్బందీ నిఘా: ఎస్పీ



నవతెలంగాణ-మహబూబాబాద్

అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో నగదు పంపిణీ సరఫరాపై పగడ్బంధీ నిఘా ఏర్పాటు చేయాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఆదేశించారు. గురువారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ గార్ల, బయ్యారం, మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ నిర్వహించి ఎన్నికల కోడ్ లో భాగంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది విధులను పరిశీలించారు. స్టేషన్ కు సంబంధించిన ఫైల్స్ మరియు రికార్డ్స్ పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో బెల్ట్ షాపుల పై నిఘా ఉంచాలని, బెల్టు షాపులను నిర్వహించకుండా పూర్తి అడ్డుకట్ట వేయాలని సూచించారు.గ్రామాల్లో ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తూ, ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాన్ని సమీపించే దారులను పరిశీలించాలన్నారు. ఆయా గ్రామాలలో ప్రజ ప్రతినిధుల వివరాలు ,గతంలో ఎన్నికల సంధర్భంగా ఆయా గ్రామాలలో అయిన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలను ఇన్సిడెంట్స్ ఫ్రీ గా జరిగేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది పక్బందీగా బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు.

బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారు

నవతెలంగాణ-స్టేషన్ ఘన్ పూర్

రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి నిరుద్యోగ యువత తగిన బుద్ధి చెబుతారని కాంగ్రెస్ యువజన, జిల్లా బీసీ సంఘం నాయకులు తాటికొండ సంపత్ యాదవ్‌అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిందని గుర్తు చేశారు. ఫీజ్ రీయంబర్స్ మెంట్ తక్షణమే ప్రకటించి, అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగుల భవిష్యత్తుతో చెలగాటమాడుతూ నిరుద్యోగులను ఆత్మహత్యల వైపు దారితీసేలా బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్నదని మండిపడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పాలనతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా నియోజక వర్గం, రాష్ట్రంలో ఎగరేయడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గోశాల ఆధ్వర్యంలో లేగ పిల్లల పంపిణీ



నవతెలంగాణ-కొడకండ్ల

శ్రీయాకన్న గోశాల ఆధ్వర్యంలో మండలంలోని నీలిబండ తండా గ్రామంలో రైతులకు తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా రైతులకు ఉచితంగా పది మంది రైతులకు కోడెదూడలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి రాష్ట్రానికి రైతు వెన్నెముక అని , అలాంటి రైతు వ్యవసాయ రంగంలో ఆదుకోవడం భరోసా కల్పించడం రైతుకు పశుసంపదను అందించడం కంటే ఇక గొప్ప సంపదలేదని, రైతులు గోవులను పెంచడం వలన వాటి నుండి వచ్చే పేడ, మూత్రం ద్వారా సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించుకుని అధికమైన దిగుబడులు పొందవచ్చని, ఫెస్టిసైడ్స్ వాడడం వలన భూమి సారవంతం దెబ్బతిని రానున్న భవిష్యత్ తరాలకు విషపూరితమైన నేలను అందించినవారమవుతామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేకచోట్ల రైతులకు ఉచితంగా కోడెదూడలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గ్రామసర్పంచ్ విమలా సోమని, వార్డ్ మెంబర్ గోశాల కార్యదర్శి రాములు నాయక్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ చేయూత

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన అన్నెపు ఎల్లయ్య ఇటీవల మృతి చెందగా గురువారం ఈరవెన్ను గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిర్రు సోమేశ్వర్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు గోనె అశోక్, పొన్నాల రవి, గోనె మహేందర్, ముస్కు రాము కూస అనిల్ లొంక సురేష్, దామెర ప్రశాంత్, కోతి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

బోడ సతీష్ మృతి తీరనిలోటు

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామానికి చెందిన బిజెపి గ్రామ బూత్ కమిటీ కన్వీనర్ బోడ సతీష్ ఆకస్మిక హహత్మరణం తీవ్రంగా కలిసివేసిందని మనో వేదనకు గురి చేసిందని బిజెపి జనగామ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప అన్నారు.బిజెపి మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డితో కలిసి నివాళులర్పించారు. క్షేత్రస్థాయిలో బిజెపి పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేసే క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని లోటన్నారు.. కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ తక్షణం రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందించారు. పార్టీ నుండి కేంద్ర ప్రభుత్వం నుండి భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి, జూకంటి గణేష్, గద్ద రాజు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపి రవిచంద్ర

నవతెలంగాణ-గార్ల



నవంబర్ నెలలో రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ఇల్లందు బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియా ను గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంగోత్ శ్రీకాంత్, మూల మధుకర్ రెడ్డిలతో కలిసి పిఎస్ ఎస్ ఛైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ తదితరులతో సమావేశమై నవంబం 1న ఇల్లందులో జరిగే ప్రజా ఆశీర్వాద సభకు అధిక సంఖ్యలో ప్రజలను తరలించి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.

కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-తొర్రూరు



అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి న్యాయకత్వాన్ని బలపరుస్తూ పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణ కేంద్రంలో 4వవార్డ్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు బొల్లు సందీప్ బృందం సుమారు 50 మంది తొర్రూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్, తాళ్లపల్లి భిక్షం గౌడ్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు బసనబోయిన రాజేష్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే నా బలం.. కంటికి రెప్పలా కాపాడుకుంటా: మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పెద్దవంగర

కార్యకర్తలే నా బలం, బలగమని వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ తో కలిసి మాట్లాడారు. ఎన్నికలప్పుడే ప్రతిపక్షాలకు ప్రజలు గుర్తుకొస్తారని, ప్రతిపక్షాల విమర్శలను బీఆర్ఎస్ శ్రేణులు దీటుగా తిప్పికొట్టాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా అభివృద్ధి చెందిందని తేల్చి చెప్పారు. దేశంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు బిజెపి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ కూడా లేవన్నారు. ప్రతి కార్యకర్త సమస్యలను తీర్చే బాధ్యత తనదేనన్నారు. కార్యకర్తల కుటుంబంలో సభ్యుడిగా అండగా ఉంటానని మంత్రి ఎర్రబెల్లి హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కలిసికట్టుగా కషి చేయాలని కార్యకర్తలకు హితవు పలికారు.



ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతిపక్షాల విమర్శలను తిప్పి కొట్టాలని మంత్రి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అభివద్ధి విషయంలో ఎన్నికలు ముగిశాక చర్యలు తీసుకుంటామని తెలిపారు. నా సుదీర్ఘ రాజకీయ జీవితం కార్యకర్తలకే అంకితం అని, వారి కష్టసుఖాల్లో ఎల్లవేళలా తోడుంటానని భరోసా కల్పించారు. అనంతరం పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి మంత్రి పార్టీ కండువా కప్పేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి సోమనర్సింహా రెడ్డి, శ్రీరాం సుధీర్, ముత్తినేని శ్రీనివాస్, పాలకుర్తి యాదగిరిరావు, ఎంపీటీసీ సభ్యులు బానోత్ రవీందర్ నాయక్, ఏదునూరి శ్రీనివాస్, సర్పంచులు కేతిరెడ్డి దీపిక, దుంపల జమున, నాయకులు కనుకుంట్ల వెంకన్న, సలిదండి సుధాకర్, బొమ్మెరబోయిన రాజు, ప్రముఖ ఎన్ఆర్ఐ పాకనాటి సునీల్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు కాసాని హరీష్, దుంపల సమ్మయ్య, జాటోత్ కమలాకర్, తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, మొర్రిగాడుదుల శ్రీనివాస్, బోనగిరి లింగమూర్తి, గుమ్మడవెల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలీం పోటీలకు ఆహ్వానం: ఎస్పీ

నవతెలంగాణ-మహబూబాబాద్



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా పరిధిలో విద్యార్థిని, విద్యార్థులకు, యువతి, యువకులకు ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ మరియు అదేవిధంగా షార్ట్ ఫిల్మ్‌లకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్టు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ వివరాలను వెల్లడిస్తూ (పోలీస్ ఫ్లాగ్ డే) పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21 నుంచి 31 వరకు వారోత్సవాలు నిర్వహించబడుతాయని. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఈ మధ్య కాలంలో తీసిన (3) ఫోటోలు మరియు తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 22వ తేదీలోపు మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 ఇన్‌టూ 8 సైజ్ ఫోటోలను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ పీ.అర్.ఓకు అందజేయాలన్నారు. ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సహికులు రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మాలు, ఇతర సామాజిక రుగ్మతలు. అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన. ప్రకతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ, ఇతర సంద ర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2022 అక్టోబర్ నుండి (ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు) తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి వుంటుంది. మరిన్ని వివరాల కోసం 7702513469 నెంబర్ ద్వారా పీ.ఆర్.ఓ ను సంప్రదించాలన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శ్రమించి అసువులు: బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థులతో పాటు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ కోరారు.

గడప గడపకు కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం



పార్టీ గెలుపే లక్ష్యంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ అమలు చేసే 6 గ్యారెంటి సంక్షేమ పథకాలను గురువారం మండలంలోని రాంచంద్రాపురం ఎంపీటీసీ భూక్యా లక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక వీరబద్ర టెంపుల్ లో పూజా కార్యక్రమం పూర్తి చేసుకొని విస్తృతస్థాయిలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి వస్తే మహాలక్ష్మి ద్వారా మహిళలకు ప్రతీ నెల రూ.2500, కేవలం రూ 500 కే వంట గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచిత ప్రయాణం, ప్రతీ ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి రూ. 15,000, రూ. 12,000 వ్యవసాయ కూలీలకు, వరి పంటకు 500 బోనస్, ప్రతి కుటుంబానికి ప్రతీ నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు, ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం, విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్, వద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, నేత కార్మికులు, ఎయిడ్స్, ఫైలేరియా బాధితులకు నెలకు రూ.4,000 పింఛన్, పేదలకు 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం గ్రామ శాఖ అధ్యక్షులు మాలోత్ వాచ్య , వాగబోయిన భద్రయ్య, వార్డ్ మెంబర్ ముక్తి. ఉపేంద్ర, మాలోత్ శారద, సుమతి, వట్టం లక్ష్మయ్య, కల్తీ రామస్వామి, గుగులోత్ ధ్వాలి, వీరన్న, బానోత్ సీతారాములు, బానోత్ రమేష్, ఇస్లావత్ గణేష్, గుగులోత్ రాము, మాలోత్ సక్రం, గ్రామ యూత్ నాయకులు వర్ష సురేష్, ముక్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నాకోసం పనిచేయండి మీకు అండగా ఉంటా: ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

నవతెలంగాణ-మరిపెడ

ఈ ఎన్నికల్లో నాకోసం పనిచేయాలని మీకు అండగా నేనున్నానని డోర్నకల్ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గూగులోత్ సింధూర ఆధ్వర్యంలో పట్టణ వ్యాపారస్తులు, వార్డు కౌన్సిలర్లు లతో కలిసి ఆమె ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా భీఫాం తీసుకున్న తర్వాత ఆయనను వారంతా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ నాకు బలం బలగం కార్యకర్తలేనని ఆయన కొనియాడారు. ఈ ఎన్నికల్లో అత్యధికమైన మెజార్టీతో గెలిపించాలని అందుకు మీరంతా కషి చేయాలని వారిని కోరారు. ఎన్నికల అయిపోయిన తర్వాత రివ్యూ సమావేశాలు ఉంటాయని పార్టీ నిబంధనాలను ఉల్లంఘించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని వారికి గుర్తు చేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పల నాగేశ్వరరావు, వార్డ్ కౌన్సిలర్లు వీసారపు



ప్రగతి, శ్రీనివాస్ నాయక్, మాచర్ల స్రవంతి, రేఖ లలిత, పానుగోత్ సుజాత, బోడ పద్మ ఊరుగొండ శ్రీనివాస్, కిషన్, హత్తి రామ్ నాయక్, ఎడెలి పరశురాములు, భయ్యా బిక్షం, గంధసిరి ఉపేంద్ర, కౌసల్య, మక్సుద్, ఖైరాన్ ఖాన్, శ్రీలత, పట్టణ వ్యాపార వర్తక సంఘాలు, అంబేద్కర్ యువజన సంఘం, ఇతర సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

నవతెలంగాణ-మరిపెడ



అక్రమ వ్యాపారాలు సాగనీయమని వాటిని అరికట్టాలని మరిపెడ సీఐ ఎల్ రాజు అన్నారు. మరిపెడ మండలం బాల్యా తండా గ్రామపంచాయతీ పరిధిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం, గుడుంబా స్థావరాలపై దాడి చేశారు. కాపు కాస్తున్న గుడుంబా స్థావరాలపై పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేసి మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 1500 లీటర్ల పానకం, 100కేజీల నల్ల బెల్లం, పానకం20 లీటర్ల సారాయి సీజ్ , 20 కేజీల పట్టిక ను స్వాధీనం చేసుకున్నారు. అంతరం తండావాసులతో సిఐ రాజు మాట్లాడుతూ నిషేధిత బెల్లం, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ప్రభుత్వం నిషేధించిందన్నారు.గుడుంబా, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు యువతను దూరంగా ఉంచాలని తండావాసులకు ఆయన సూచించారు.ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో ఎలాంటి గొడవలు సష్టించవద్దని, దౌర్జన్యంలు చేసిన, దాడులు బెదిరింపులకు పాల్పడితే వారిపై చట్ట పర మైన చర్యలు తీసుకుంటామని తండావాసులను ఆయన హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దూలం పవన్ కుమార్, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

మూడోసారి గెలుపుకు 35 రోజులే సమయం.. కష్టపడండి విజయం సాధిద్దాం



● ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ నడిబొడ్డున మూడోసారి గులాబీ జెండా ఎగర వేయడానికి 35 రోజుల సమయం మాత్రమే ఉందని కార్యకర్తలు నాయకులు కష్టపడి పని చేయాలని విజయం సాధించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పిలుపునిచ్చారు గురువారం మహబూబాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మహబూబాబాద్ మున్సిపల్ పోలింగ్ బూత్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు గత టిడిపి కాంగ్రెస్ హయాం లో మహబూబాబాద్ నియోజకవర్గ పూర్తిగా వెనుకబడిందని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ పులి నోట్లో తలకాబెట్టి చావో రేవో తెలుసుకుని తెలంగాణ సాధించాడని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ తాగునీరు సాగునీరు వనరులు సమకూర్చుకున్నామని దళిత గిరిజన బిడ్డలకు ఆత్మ అభిమానంతో బతికే అవకాశాలను తెచ్చుకున్నామని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో అవాకులు చివాకులు మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు వలస పక్షుల్లాగా వస్తున్నారని వారికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు మహబూబాబాద్ నియోజకవర్గంలో భవిష్యత్తులో మరిన్ని అభివద్ధి పథకాల సాధించాలంటే మూడోసారి గులాబీ జెండా ఎగరవేయాలని అన్నారు కేవలం 35 రోజులు కష్టపడితే ఐదు సంవత్సరాల వరకు మీకు పాలేరుగా పనిచేస్తానని అండదండగా ఉండి ఆదుకుంటానని ఎమ్మెల్యే అన్నారు ఈసమావేశంలో వార్డ్ కౌన్సిలర్ లో లో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల కమిటీ నియామకం

నవతెలంగాణ-ఇనుగుర్తి



కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేలా మండల కమిటీ కార్యచరణ తీసుకుంది. మండల గ్రామల లోని మండల కమిటీని పూర్తిస్థాయిలో నియమించింది. గురువారం మండల కేంద్రంలోని కాగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ బైరు అశోక్ గౌడ్ మండల అధ్యక్షుడు కురెళ్ళ సతీష్ కార్యకర్తలకు నియామకం ఉత్తర్వులను అందజేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి సలీం పాషా (ఇనుగుర్తి), పిట్టల నరేష్ (చెట్ల ముప్పారం), మెట్టు రాజు (అయ్యగారి పెల్లి), నువ్వునావత్ శ్రీనివాస్ (తారసిం తండా), ఉపాధ్యక్షులు ఏర్పుల నరసింహ (చిన్న ముప్పారం), పరపాటు రవీందర్ రెడ్డి (ఇనుగుర్తి), భూక్య వెంకన్న (మీకే తండా), కొంతంరాములు (ఇనుగుర్తి), ప్రధాన కార్యదర్శిలు బైరు శ్రీనివాస్ (చిన్ననాగారం), భూక్య వెంకన్న(లాలుతాండ), దేవులపల్లి పెద్ద వెంకన్న (ఇనుగుర్తి), గాడి పెల్లి బుచ్చయ్య (చిన్న ముప్పారం), కార్యదర్శిలు గండి మురళి(లక్ష్మీపురం), చిన్నాల వెంకన్న(ఇనుగుర్తి), బైరువేణు (చిన్ననాగారం), చింతల అంజయ్య(అయ్యగారిపల్లి)కార్యదర్శి కుంచాల రమేష్ (ఇనుగుర్తి), అధికార ప్రతినిధి మలిశెట్టి శ్యామ్ (అయ్యగారి పెల్లి), ప్రచార కార్యదర్శిలు చట్టబోయిన యాకయ్య (ఇనుగుర్తి), భూక్య శ్రీను (మీట్య తాండా), ఉమా గాని ప్రభాకర్ (కోమటిపల్లి), ఓర్పుల సీతారాం (లాలు తండా), కార్యవర్గ సభ్యులు బానోతు బాలు(పెద్ద తండా), ఇస్లావత్ మంగయ్య (పెద్దతండ), కొంతం కష్ణయ్య (ఇనుగుర్తి), ముత్యాల రవి (లక్ష్మీపురం)కాలేరు రవి (చిన్న ముప్పారం), జాటోత్ రమేష్ (చీన్య తండా), నాయిని కొమురయ్య (చిన్ననాగారం), తండా గంగాధర్ (చిన్న ముప్పారం), చెడుపాక శేఖర్ (చిన్ననాగారం), జాటోత్ శ్రీను (చీన్య తండా), నాయకులకు బాధ్యతలను అప్పగించారు. ఈ కార్యక్రమంలో సతీష్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ కు సంబంధించిన సీనియర్ నాయకులను వారి సేవలను రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కషి చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తీసుకుపోవాలి రాబోవు రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ బైరు అశోక్ గౌడ్, జిల్లా సహాయక కార్యదర్శి శివాజీ, ఇనుగుర్తి గ్రామ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు దేవులపల్లి వెంకన్న, చిన్న నాగారం అధ్యక్షులు తమ్మనపల్లి సతీష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంకాళి రామ్, వల్లంల మురళి ,అయ్యగారి పెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు మామిడి జనార్ధన్, సూర్య నాయక్,అశోక్, గుజ్జునూరి వినోద్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దసరా పండగ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి: డీఎస్పీ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



తెలంగాణ రాష్ట్రంలో దసరా పండుగ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయని వాటిని గ్రామాల్లోని ప్రజలు ఎలాంటి గొడవలు జరగకుండా శాంతి యుతంగా పద్ధతిగా జరుపుకోవాలని తొరూర్ డిఎస్పి వెంకటేశ్వర్ రావు అన్నారు గురువారం మండలంలోని గుర్తురు గ్రామంలో సిఐ సత్యనారాయణ, ఎస్సై జగదీష్ తో కలిసి గ్రామాన్ని సందర్శించి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అన్ని పార్టీల నాయకులు చట్టానికి లోబడి లా అండ్ ఆర్డర్ కు ఇబ్బంది కలగకుండా ఉండాలని అన్నారు ఎవరైనా రూల్స్ ను అతిక్రమించి ప్రవర్తిస్తే కేసుల పాలు కావాల్సి వస్తుందని అన్నారు ఎన్నికల్లో కేసుల పాలైతే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని గ్రామ ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోత్కూరి రవీంద్ర చారి గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి ప్రజలు దయాకర్ రావుకు రిటైర్మెంట్ ఇవ్వాలి: నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రెడ్డి





నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఓట్ల ద్వారా రిటైర్మెంట్ ఇవ్వాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి అన్నారు గురువారం మండలంలోని మాటేడు, చర్లపాలెం గ్రామలలో గడపగడపకు కాంగ్రెస్ పల్లె పల్లెకు జానసమ్మ కార్యక్రమంలో భాగంగా మాటేడు గ్రామంలో బతుకమ్మలు బోనాలతో ఘనంగా స్వాగతం పలికారు గ్రామంలో ప్రతిష్టించిన దుర్గామాత కాలేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేటీఆర్ కెసిఆర్ ఖజానా నింపుకుంటే పాలకుర్తిలో ఆలయంలో ప్రత్యేక పూజలు, వేణుగపాలస్వామి ఆలయంలో శివాలయంలో పూజలు నిర్వహించి అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ గత ఎన్నికల్లో దయాకర్ రావు ఇది ఒక్కసారి గెలిపించండి మళ్ళీ ఇంకోసారి ఓట్లు అడుగనని ఓట్లు వేయించుకొని పబ్బం గడిపాడని 9 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో చేసింది ఏమీ లేదని కాళేశ్వరం ప్రాజెక్టు పేరు మీద రూ.లక్ష కోట్ల అవినీతి కేసీఆర్ కుటుంబం పాల్పడ్డారని, పాలకుర్తిలో దగా దయాకర్ రావు మిషన్ భగీరథ పేరుతో నాణ్యతలేని పనులు చేసి రూ.వేల కోట్ల తన ఖజానాలో వేసుకున్నాడని వారి కుటుంబాలు దోచుకొని దాచుకోవడమే సరిపోయిందని ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బూత్ స్థాయి నుండి ఒక సైనికుని వలే పని చేయాలన్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్య నాయక్,మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పీసీసీ మాజీ సభ్యులు ముత్తినేని సోమేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంగల్ రావు , మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రశాంతి, అమ్మపురం గ్రామ ఎంపీటీసీ సభ్యులు, రాష్ట్ర ఎంపీటీసీల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ముద్దం విక్రమ్ రెడ్డి,తొర్రూరు పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మెరుగు మల్లేశం గౌడ్, పార్టీ సీనియర్ గ్రామ శాఖ అధ్యక్షులు మహేష్, ఉపాధ్యక్షులు రమేష్, యాకయ్య, రాజేందర్, ఇస్తారి, నరసింహారెడ్డి, బొల్లం రాములు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్, మధు,రాంబాబు, లింగస్వామి, కొమరయ్య ,తదితరులు పాల్గొన్నారు.

● పాలకుర్తి లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం: ఝాన్సీ రెడ్డి

పెద్దవంగర:

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు హనుమండ్ల ఝాన్సీ రాజేం దర్ రెడ్డి అన్నారు. గురువారం చిట్యాల గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆమె పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తోనే రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలు అభివద్ధి చెందుతాయని చెప్పారు. బీఆర్ఎస్ కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని, సామాన్య ప్రజలకు ఏలాంటి లబ్ది చేకూరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీదేనని, కాంగ్రెస్ గెలిస్తే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎండీ అబ్దుల్, యూత్ అధ్యక్షుడు బీసు హరికష్ణ, యూత్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, అధ్యక్షుడు పాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మొగలగాని సోమల్లు, ఆకుతోట వెంకన్న, గుంటక కుమార్, ఆవుల వెంకన్న, మొగులగాని సతీష్, కందుల యాకయ్య, వల్లపు మహేష్, వల్లపు కుమారస్వామి, రాపోలు సోమేశ్వర్, పులుగుజ్జ అశోక్ తదితరులు పాల్గొన్నారు..

సాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

నవతెలంగాణ- ఇనుగుర్తి



అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డి.ఎన్ .పి.సత్యనారాయణ అన్నారు. గురువారం నాడు ఇనుగుర్తి మండలంలో పలు గుడుంబా స్థావరాలపై బెల్ట్ షాపులపై కేసముద్రం ఎస్సై కోకిల తిరుపతి తో పాటు ఆయన దాడులను నిర్వహించగా 59 వేల మద్యాన్ని స్వాధీనం చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాలలో గుడుంబా అలాగే బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు,ఎన్నిక కోడును ప్రతి ఒక్కరూ పాటించవలసిందిగా ఆయన తెలిపారు. ఎవరైనా ఎన్నిక కోడును పుల్లంగించినట్లయితే రెండు లక్షల జరిమానా తో పాటు ఆరు నెలల జైలు శిక్ష పడనున్నట్లు ఆయన పేర్కొన్నారు. బెల్టు షాపుల నిర్వాహకులను స్థానిక తహసీల్దార్ ఎదుట బైండోవర్ పరిచి అవగాహన కల్పించారు.

ప్రగతిశీల యువజన సంఘం" రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కందాల రంగయ్య ఎన్నిక

నవతెలంగాణ -ఇనుగుర్తి



ఇటీవల 12, 13 తేదీలలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఎనిమిదవ మహాసభలో ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన కందాల రంగన్న రాష్ట్ర కమిటీకి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రంగన్న చిన్నతనం 1996 నుండి పీడీఎస్‌యూ లో పని చేస్తూ, అంచెలంచెలుగా ఎదిగి పివైఎల్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా మరియు రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. అనేక విద్యార్థి యువజన ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్న రంగయ్య సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా అనుబంధ సంస్థ అయిన పీడీఎస్‌యూ లో పనిచేస్తూ అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నారు. పార్టీ ఎన్ని ఉత్తన, పత్తానాలు ఎదురైనాఎదుర్కొని మొక్కవోని దీక్షతో ప్రజాపంథా వైపు నిలబడ్డాడు. అతని పట్టుదల, చిన్నతనం నుండే పార్టీ నా ప్రాణం, పార్టీయే నా కుటుంబం, అని నిలబడ్డ అతని విధానాన్ని గమనించిన సంఘం రాష్ట్ర కమిటీ లోకి తీసుకోవడం జరిగింది. రంగన్న మాట్లాడుతూ జిల్లాలో సంఘం బలోపేతం కోసం అహర్నిశలు కషి చేస్తానని అన్నారు. అలాగే ప్రభుత్వం తక్షణమే ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలి. ఈ ప్రాంతంలో ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. మహబూబాబాద్ లోని బయ్యారం ప్రాంతంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అన్నారు. నాకు ఊహ తెలిసినప్పటినుండే చిన్నతనం నుండే ఎన్ని అవాంతరాలు ఉడుదుడుకులు ఎదురైన సంఘాన్ని వెన్నంటి ఉన్న నన్ను రాష్ట్ర కమిటీ లోకి తీసుకోవడం సంఘానికి కతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

పౌరులుగా ఓటు హక్కును వినియోగించుకుందాం: ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మబూబాబాబాద్

సాధారణ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కె. శశాంక, అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి ఓటరు అవగాహన ప్రచార పోస్టర్లను ఆవిష్కరించి ఓటరు చైతన్య రథంను జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు నియోజక వర్గాల్లో ఓటరు చైతన్య రథం వచ్చి ప్రచారం చేస్తుందని, వంద శాతం ఓటింగ్ లక్ష్యంగా ప్రచారం చేస్తుందని తెలిపారు. లిఓటు వేయడం నా భాధ్యతలి అనే నినా దంతో ప్రజలు అందరూ ఓటింగ్ లో భాగస్వామ్యం కావాలని, తమ ఓటు ఓటర్ లిస్టులో ఉన్నదా లేదా అనే విషయాన్ని ఓటరు హెల్ప్ లైన్ యాప్ ద్వారా డౌన్లోడ్ చేసుకుని చూసుకోవాలని పిలపునిచ్చారు. ఓటరు చైతన్య రథం ప్రధాన కూడళ్లు, మార్కెట్స్, బస్ స్టాండ్ లు, జాతరలు, షాపింగ్



మాల్స్, కాలనీల్లో తండాలలో ప్రచారం చేస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ పిడి సన్యాసయ్య, ఆర్డీఓ ఎల్.అలివేలు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లపై సాఫ్ట్‌వేర్ వినియోగం కార్యక్రమం పై శిక్షణ

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

వ్యవసాయ మార్కెట్ కమిటీ కేసముద్రం నందు కనీస మద్దతు ధరతో సీసీఐ వారు పత్తి కొనుగోలు చేయు సందర్భంలో వినియోగించే సాఫ్ట్‌వేర్‌పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఆధార్ అథెంటికేషన్ విధానము పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి పాత వరంగల్ జిల్లా, నల్గొండ జిల్లా, ఖమ్మం జిల్లా కార్యదర్శులకు, సిబ్బంది డిఈఓ లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో జేడీఎం మల్లేశం ,డిడిఎం అజ్మీర రాజు, డిఎంఓలు ప్రసాద్ రావు , సబిత, అలిం సుచిత్ర , సంతోష్ హాజరయ్యారు.

ధర్మశాస్త్ర దేవాలయం లో రథసప్తమికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం స్టేషన్ ఉప్పరపల్లి రోడ్డులో గల శ్రీధర్మశాస్త్ర దేవాలయం 2021 వ సంవత్సరం ఫిబ్రవరి 6న రథసప్తమి న ప్రతిష్టాపన జరుపబడి శ్రీ చక్ర సహిత ఏకశిలా పదు నెట్టాంబడి కలిగిన తెలంగాణ రాష్ట్రంలో రెండవ దేవాలయం. ప్రతిష్ట జరిగిన మొదటి సంవత్సరంలోనే వెయ్యి మంది వరకు అయ్యప్ప స్వాములు మాల ధరించడం విశేషం. ప్రతిష్టాపన జరిగినప్పటి నుంచి దాతల సహాయ సహకారాలతో ఎన్నో అభివద్ధి కార్యక్రమాలు ఈ దేవాలయంలో జరుగుతున్నాయి దానిలో భాగంగా 54 మంది దాతల ద్వారా సేకరించిన విరాళంతో పదినిట్టాంబడి (18 మెట్లు) ధ్వజస్తంభం, ద్వారపాలకుల యొక్క పంచలోహ తాపడానికి సంబంధించిన సుమారు 18 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన పని పూర్తి కావస్తుంది. దేవాలయంలో అనేక అభివద్ధి కార్యక్రమాలు జరగవలసింది కావున దాతలు స్పందించి విరాళాలు ఇచ్చినట్లయితే ఈ దేవాలయాన్ని తెలంగాణలోని ఒక మంచి దేవాలయంగా తీర్చిదిద్దుతామని ఆలయ బాధ్యులు చైర్మన్ ఓలం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి పోలేపల్లి యాకూబ్ రెడ్డి, కోశాధికారి బోగోజు నాగేశ్వర చారి తెలియజేశారు.

ఎమ్మెల్యే గండ్ర చేతుల మీదుగా సీడీ ఆవిష్కరణ



నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పట్టెం శంకర్ 'మేమంతా నీ వెంటే.. మీ గెలుపే మా లక్ష్యం' అనే సీడీని రూపొందించగా గురువారం భూపాలపల్లిలో గండ్ర వెంకటరమణ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. సీడీలో ఎమ్మెల్యే గండ్ర ఐదు సంవత్సరంల కాలంలో చేసిన అభివృద్ధి పనులపై పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రేగొండ, గోరికొత్తపల్లి మండలాల అధ్యక్షులు అంకం రాజేందర్, మట్కే సంతోష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పాపిరెడ్డి, కోటంచ ఆలయ డైరెక్టర్ లింగయ్య, వ్యవసాయ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్, నాయకులు తిరుపతి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడలు



నవతెలంగాణ- మంగపేట

మండల కేంద్రంలోని గంపోనిగుడెం శివారు బీసీ హాస్టల్ సమీపంలోని క్రీడా మైదా నంలో గురువారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడలను జిల్లా మాజీ అధ్యక్షుడు జాగటి చిన్న ప్రారం భించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఇలాంటి క్రీడా వేదికలు సహకరిస్తాయని అన్నారు. నిరంతరం నిరుద్యోగ యువత సమస్యలపై ఆందోళన పోరాటాలను నిర్వహిస్తూనే యువతలో క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు డీవైఎఫ్ఐ కృషి చేస్తుందని తెలిపారు. యువతలో క్రీడా స్ఫూర్తిని గుర్తించి క్రీడా నైపుణ్యాలను పెంచడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని మండిపడ్డారు.కనీసం స్పోర్ట్స్ డెవలప్మెంట్‌కి నిధులు కేటాయించకపోవడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మంగపేట మండల కార్యదర్శి చిట్యాల రాజేష్, ఎల్ పి రమేష్ ,నరేందర్ నరేష్, సందీప్, దిలీప్, రాజశేఖర్, కుమార్,శ్రీను సుమారు రెండు వందల మంది యువకులు పాల్గొన్నారు.

తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- రైతులకు రూ.2లక్షల రుణమాఫీ
- కళ్యాణలక్ష్మికి రూ.లక్ష , తులం బంగారం
- జాతీయ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ





నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేని ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ అన్నారు. గురువారం మండలంలో కాంగ్రెస్ విజయభేరి బస్సు యాత్రలో భాగంగా ప్రసంగించారు. రాహుల్‌కు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతోపాటు కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ ఇది గ్యారెంటీ విజయభేరి బస్సుయాత్ర అన్నారు. మంథని ఎన్నికల ప్రచారంలో భాగంగా మహిళలు, రైతులు, నిరుద్యోగులు,వ్యాపారులతో కలిసి మహిళా డిక్లరేషన్ ప్రకటిస్తున్నామన్నారు. మహిళ సాధికారిత, ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మహిళలకు ప్రతి నెల రూ. 2500 భృతి కల్పిస్తామన్నారు. ప్రతి ఇంటికి కాంగ్రెస్ గ్యారంటీ పథకాలు వర్తింపజేస్తామని అన్నారు. దిశా దశ లేని కాపీ పేస్ట్ మ్యానిఫెస్టో బీఆర్ఎస్ పార్టీది అన్నారు. ప్రజలను బురిడీ కొట్టించడానికి మరోసారి ప్రజలను మోసం చేయడం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. తాము ప్రాజెక్టుల పేరుతో దుబారా ఖర్చులు చేయమని, ప్రజలకు భరోసానిస్తూ ప్రజా సంక్షేమ పథకాల అమలు చేస్తామన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ కుటుంబం గురించి కేసీఆర్ కుటుంబానికి మాట్లాడే అర్హత లేదని, అన్నారు. తమది త్యాగాల కుటుంబమని, కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. కర్ణాటక ఎన్నికలు ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. తెలంగాణ కోసం చాలామంది వారి జీవితాలను త్యాగం చేసుకున్నారని, తెలంగాణ ఇస్తే కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. ఇక్కడ ఉన్న ప్రజలందరూ న్యాయం కోరుతున్నారని,వీరుల భూమి ఇది అని, శ్రీకాంతాచారిలాంటి అమరవీరులను తలుచుకుంటున్నామని అన్నారు. తెలంగాణ ప్రజలు స్వప్నం చూడాలని, తెలంగాణ ప్రజల కలలు సామాజిక తెలంగాణ గురించి మీ స్వప్నం ఉంటుందని, గతంలో బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మారని, నేడు ఆ విశ్వాసాన్ని వారు కోల్పోయారని అన్నారు. కాంగ్రెస్ వస్తేనే మీ పిల్లలకు ఉద్యోగాలు,రైతులకు న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజల కోసం, ప్రజల ఆకాంక్ష కోసం నిర్ణయం తీసుకొని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చిందన్నారు. రాష్ట్రం వస్తే భవిష్యత్తు ఉంటుందని అనుకొన్నా రాజకీయ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని తెలిసి కూడా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. కాంగ్రెస్ భరోసా.. గ్యారెంటీ పథకాలు అమలు జరుగుతాయని మంథని నియోజకవర్గంలో యువ నాయకుడు శ్రీధర్‌బాబును గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, కాంగ్రెస్ ఎస్సీ సెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, సింగిల్ విండో డైరెక్టర్లు తిరుపతిరావు, రమేష్, బొమ్మ రమేష్ రెడ్డి, మత్స్యశాఖ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, కొండ రాజమ్మ, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



అందుబాటులో ప్రభుత్వ కార్యాలయాలు

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటాయి అని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్‌లో వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులో లేక సుదీర్ఘ ప్రాంతాలనుండి వచ్చే సామాన్య ప్రజలు ఎంతో ఇబ్బంది పడేవారని అన్నారు. నూతన కలెక్టర్ కార్యాలయ నిర్మాణంతో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోటునుండి పనిచేస్తాయని అన్నారు. సామాన్య ప్రజలకు అందుబాటులో అన్ని కార్యాలయాలు ఉంటాయని అన్నారు. విధులను సక్రమంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు డీపీఓ ఆశలత, బీసీ వెల్ఫేర్ అధికారి శైలజ, ఎస్సీ వెల్ఫేర్ అధికారి సునీత, ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, డీఆర్‌డీఓ పీడీ పురుషోత్తం, మత్స్యశాఖ అధికారి అవినాష్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రంగారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

- రాష్ట్ర రోడ్లు,భవనాల కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు శ్రీనివాస్

నవతెలంగాణ -మంగపేట

ములుగు నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని రాష్ట్ర రోడ్లు,భవనాల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని తిమ్మంపేట గ్రామంలో మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో క్లస్టర్ల పరిధి 100ఓట్ల ఇన్‌చార్జీల సమావేశం జరిగింది. మెట్టు శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు, కార్యకర్తలు గడపగడపకు వెళ్లి పార్టీ మేనిఫెస్టో వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం,పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, పీఏసీఎస్ డైరెక్టర్ సింగారిబోయిన నర్సయ్య, మాజీ జడ్పీటీసీ సిద్ధంశెట్టి వైకుంఠం,మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ చిలకమర్రి రాజేందర్, మైనార్టీ మండల అధ్యక్షులు అఫ్జల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మోదుగు బాబు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు తోలెం నర్సింహరావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, కోరం సంతోష్, మండల నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య,మోహన్ రావు, మార్పుల వెంకట్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి జిల్లా ఉపాధ్యక్షులు

పాలెపు రాంబాబు రాజీనామా...

నవతెలంగాణ-చిట్యాల

భూపాలపల్లి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పాలెపు రాంబాబు జిల్లా ఉపాధ్యక్షులు పదవికి రాజీనామా చేస్తున్నట్లు గురువారం తెలిపారు. మండలంలోని గుంటూరు పల్లి గ్రామానికి చెందిన పాలెపు రాంబాబు గత కొన్ని నీళ్ల గా బిజెపి పార్టీలో ప్రియా శీలకంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా బిజెపి కార్యక్రమాలకు తనకు చెప్పడం లేదని ఆరోపించారు బిజెపి పార్టీలోని జిల్లా బిజెపి ఇన్చార్జి ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి సత్యపాల్ రెడ్డి వైఖరికి నిరసనగా రాజీనామా చేస్తున్న పేర్కొన్నారు. తనను మానసికంగా రాజకీయంగా సామాజికంగా తీవ్ర ఇబ్బందులకు గురి చేసినట్లు పేర్కొన్నారు పార్టీలో ఒంటెద్దు పోకడలు .ప్రోటోకాల్ నిబంధనలు విరుద్ధంగా కార్యక్రమాలు, తనపై కుట్రలు జరుగుతున్నందున తను పార్టీ క్రియాశీల సాధారణ జిల్లా ఉపాధ్యక్షుల సభ్యత్వా పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు.



మంథనిలో పుట్ట మధన్నను గెలిపించాలి

- బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్

నవతెలంగాణ-మహాదేవపూర్

రాబోయే కాలంలో మంథని నియోజకవర్గంలో పుట్ట మదన్నని గెలిపించి ఈ ప్రాంత ప్రజలంతా ఆత్మగౌరవంతో బతుకుదామని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ అన్నారు. మండలం ఎడపల్లి గ్రామంలో గురువారం బీఆర్ఎస్ మేనిఫెస్టోను ఇంటింటికి వివరించారు. 40 సంవత్సరాలు ఒకే కుటుంబ కబంధ హస్తాల కింద బానిస బతుకు బతికినం ,ఆ బానిస సంకెళ్లను తెంచుకోవాలంటే బహుజన బాంధవుడు పుట్ట మదన్నను ఎమ్మెల్యే గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిన్న మల్లయ్య , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వేమునూరి జక్కయ్య పార్టీ మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య ,ఎస్సీ సెల్ మండల ప్రధాన , ప్రచార కార్యదర్శులు సమ్మయ్య, తుంగ నిరంజన్ ,మండల నాయకులు తలారి గట్టయ్య, చిలుక రమేష్ ,గ్రామ యూత్ అధ్యక్షులు చేకుర్తి రాజబాబు, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా బాపు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవ్పూర్ మండలంలోని రాపల్లికోట బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా బాపును గురువారం బీఆర్ఎస్ మంథని ఇన్చార్జి, పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు జెడ్పీ చెర్మెన్ ఆదేశాల మేరకు పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు నియమించారు. మంథని నియోజకవర్గ బీసీ మహిళ అధ్యక్షురాలు గీతాబాయ్, మండల అధ్యక్షురాలు ఒడేటి సప్నమాలరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు హలీమ్ ఖాన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు జక్కయ్య, నాయకులు మనోహర్, సమ్మయ్య, ఐలయ్య, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అభివృద్ధిని చూసి ఆదరించాలి

- అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి తనను ఆదరించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు గురువారం మండలంలోని వెంకటేశ్వర్లపల్లి, పరశురాంపల్లి, ధర్మరావు పేట లక్ష్మారెడ్డి పల్లి మైలారం గణపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా భారత రాష్ట్ర సమితి ముఖ్య కార్యకర్తలు, నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి తన గెలుపునకు కృషి చేయాలన్నారు. 40 రోజులు కష్టపడితే ఐదు సంవత్సరాలు ప్రజా సేవకుడిగా పని చేస్తానన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి అందాయన్నారు. పార్టీలకు అతీతంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పింఛన్లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి మండలంలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధి వివరించి ఓట్లు అడగాలన్నారు. మరోసారి అవకా శం ఇస్తే నియోజకవర్గం అద్దంలా తీర్చిదిద్దుతాన న్నారు. అనంతరం గండ్ర వెంకట రమణా రెడ్డి సమక్షంలో వెంకటేశ్వర్లపల్లి, పరశురాం పల్లి, ధర్మరావు పేట గ్రామాల్లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యువ నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా సీతక్క గెలుపు ఖాయం

- కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ పార్లమెంటరీ అబ్జర్వర్ సంధ్య



నవతెలంగాణ-గోవిందరావుపేట

ములుగు అసెంబ్లీ స్థానం ఎమ్మెల్యేగా సీతక్క గెలుపు మరో మారు ఖాయం అని కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంటరీ అబ్జర్వర్ పాండిచ్చేరి రాష్ట్రానికి చెందిన మహిళ సంధ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో మండల మహిళా అధ్యక్షురాలు మద్దాల నాగమణి ఆధ్వర్యంలో సీతక్క గెలుపుకై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్య మాట్లాడుతూ నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై ప్రతిక్షణం స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి శ్రమిస్తున్న సీతక్కను ప్రజలు మర్చిపోరని అన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో ప్రజలకు సీతక్క చేసిన సేవలు ప్రజల మనసులో చిరస్థాయిగా గుర్తుండిపోయాయని అన్నారు. ప్రజల మనిషి సీతక్కను అసెంబ్లీకి పంపా లన్న నిర్ణయానికి ప్రజలు వచ్చారని 50 వేల ఓట్ల మెజారిటీతో సీతక్క గెలుపు ఖాయమని అన్నారు. అనంతరం సీతక్క గెలుపును ఆకాంక్షిస్తూ మండల కేంద్రంలోని గోవిందరాజుల స్వామి ఆలయం లో కాంగ్రెస్ పార్టీ,జిల్లా కార్యదర్శి సూదిరెడ్డి జయమ్మ ఆధ్వర్యంలో ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు కొమురం ధన లక్ష్మి లు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మహిళా కార్యకర్త లతో ఇంటింటికీ తిరుగుతూ సీతక్క కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు చేసే పథకాలు వివరిస్తూ ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మని, వజ్ర మ్మ,ప్రమీల,లక్ష్మి,సాంబలత,సునిత వసంత, సుభాషిణి నాగమణి ,ఉపేంద్ర ఆలియా, మెరిల్ల, వందలాది మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన 'చల్ల'



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మంథని నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి చల్ల నారాయణరెడ్డి గురువారం రాజీనామా చేశారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్‌లో 2017లో తాను చేరినట్టు చెప్పారు. నాడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాటారం మండల జెడ్పీటీసీగా, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ గా ఉన్నానని, పార్టీలో చేరినప్పటి నుండి నేటి వరకు పార్టీ కోసం అంకిత భావంతో పని చేశానని గుర్తు చేశారు. కానీ, తన అనుభవాన్ని, సుదీర్ఘ 40 సంవత్సరాల రాజకీయ చరిత్రను దృష్టిలో పెట్టుకొని తనకు పార్టీ సముచిత స్థానం కల్పించలేకపోయిందని ఆరోపించారు. 2019 స్థానికసంస్థల ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో 5 మండలాలు కాంగ్రెస్ పార్టీకీ కంచు కోట అయిన కాటారం మండలంలో బీఆర్ఎస్ జెడ్పీటీసీ నేను భుజస్కందాల పై వేసుకొని గెలిపించడం జరిగిందన్నారు. భూపాలపల్లి జిల్లాలో ఉన్న 5మండలాలో ఒక్కటి అంటే ఒక్క బీఆర్ఎస్ అభ్యర్థి కూడా గెలవలేదని, తనకు అప్పగించిన బాధ్యతలను నిర్వర్తించి పార్టీ లేని మండలంలో పార్టీ జెండా ఎగురవేసినట్టు గుర్తు చేశారు. కాటారం మండలం నుండి ప్రాతినిత్యం వహిస్తున్న జెడ్పీటీసీని భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ గా నియమించారని, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి పార్టీ అభ్యర్థి ఓడిపోయినా తర్వాత 2019లో కమాన్‌పూర్ జడ్పీటీసీగా టికెట్ ఇచ్చిన తర్వాత పూర్తి నిబద్ధతతో పని చేసి గెలవని సీట్ ని నా పోల్ మేనేజ్మెంట్ తెలిసిన వ్యక్తిగా అక్కడ మీరు నిలబెట్టిన అభ్యర్థని గెలిపించడంలో ప్రధాన పాత్ర పోషించానని అన్నారు. దాని తర్వాత వచ్చిన మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా పని చేసి మంథని మున్సిపాలిటీలో పార్టీ జెండా ఎగురవేసినట్టు చెప్పారు. కానీ, కనీసం గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంథని నియోజక వర్గ బీఆర్ఎస్ టికెట్ తనకు కేటాయించకపోవడం నిరుత్సాహానికి గురి చేసిందన్నారు. మంథని నియోజకవర్గ ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెడుతూ, వారికి అండగా ఉండి, ప్రజాస్వామిక పాలన అందించే దిశగా మరో రాజకీయ పోరాటం చేయాలని తాను నిర్ణయించుకున్నట్టు తెలిపారు. ఈక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

మానవ అక్రమ రవాణా నిర్మూలనలో సోషల్ పోలిస్‌గా అంగన్‌వాడీలు

- జిల్లా సంక్షేమ అధికారిని ప్రేమలత, ప్రజ్వల సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ చంద్రయ్య



నవతెలంగాణ- తాడ్వాయి

మానవ అక్రమ రవాణా అరికట్టడంపై కూడా అంగన్వాడీలు సోషల్ పోలిస్‌గా పని చేయాలని, మహిళలకు, పిల్లలకు రక్షణ కవచంలా మారాలని జిల్లా సంక్షేమ అధికారిని(డిడబ్ల్యూ) ప్రేమలత, ప్రజ్వల సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ చంద్రయ్య అన్నారు. గురువారం ములుగు జిల్లా తాడ్వాయి ప్రాజెకు ఆధ్వర్యంలో మనుషుల అక్రమ రవాణా నిర్మూలనపై అంగన్వాడీ టీచర్స్ సిడిపిఓ మల్లీశ్వరి ఆధ్వర్యంలో రెండు రోజులు ట్రైనింగ్ నిర్వహించారు. బాల్యవివాహ చట్టం, తదితర వాటిపై అంగన్వాడీలకు అవగాహన కల్పించారు. హెల్ప్ లైన్ నెంబర్స్ 1098, 181, 100, 1930 ఎలా సద్వినియోగం చేసుకోవాలి, అంగన్వాడీ టీచర్స్ ని ఐదు గ్రూపులుగా చేసి, అంశాల మీద రోల్ ప్లే, గ్రూప్ వర్క్ ల ద్వారా ట్రైనింగ్ ఇచ్చారు. మానవ అక్రమ రవాణకు పాల్పడుతున్న వారిలో పురుషులే కాకుండా మహిళలు కూడా ఉండడం దురదృష్టకరం అన్నారు. బాధితులుగా మారిన వారిని చేయని నేరానికి తల్లిదండ్రులు కూడా శిక్షిస్తున్న సమాజంలో ప్రజ్వల వంటి సంస్థలు వారిని చేరదీసి, ఆశ్రయం ఇచ్చి, తిరిగి గౌరవప్రదమైన జీవనం కల్పించడం గొప్ప విషయమని కొనియాడారు. కుటుంబంలో అమ్మాయిల పట్ల ఉన్న వివక్ష పోవాలని, కుటుంబాలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల సీనియర్ కోఆర్డినేటర్ చంద్రయ్య శ్రావ్య ఇంచార్జి డిడబ్ల్యూ ప్రేమలత, సిడిపిఓ మల్లీశ్వరి, అంగన్‌వాడీ సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



లభించిన ఉపాధిని వినియోగించుకోవాలి

- ఏటూర్‌నాగారం ఐటీడీఏ పీవో అంకిత్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

దొరికిన ఉపాధి అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని కుటుంబాలను పోషించుకోవాలని ఐటీడీఏ పీవో అంకిత్ తెలిపారు. సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆయా యూత్ ట్రైనింగ్ కేంద్రాల నుండి 90 మంది అభ్యర్థులు హెూటల్ మేనేజ్మెంట్ కోర్స్, సోలార్ టెక్నీషియన్ అకౌంట్స్, ఎగ్జిక్యూటివ్ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్నారు, అలాంటి అభ్యర్థులకు మహబూబాద్ యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు ఉద్యోగమేల నిర్వహించారు. హైదరాబాద్ కు చెందిన ప్రముఖ కంపెనీల యాజమాన్యం అభ్యర్థులకు కౌన్సిలింగ్ నిర్వహించి ఆయా ఉద్యోగాల్లో నియామకం చేశారు. అనంతరం ఐటీడీఏ పీఓ అంకిత్ వెబ్ మీటింగ్ ద్వారా ఉద్యోగం పొందిన అభ్యర్థులతో మాట్లాడారు. వేతన వివరాలు, వసతి సదుపాయాల గురించి వారితో చర్చించారు. ఉద్యోగాలను సక్రమంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో వసంతరావు, జేడీఎం కొండలరావు, హైదరాబాదుకు చెందిన లైఫ్ ఫౌండేషన్ చైర్మన్ సుధాకర్ పాల్గొన్నారు.


పలు చోట్ల గుడుంబా పట్టివేత

నవతెంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం అంబట్ పల్లిలోని మినుగు కేశవ్ ఇంటి వద్ద సుమారు 10 లీటర్ల గుడుంబాను పోలీసులు గురువారం పట్టుకున్నారు. ఎస్సై రాజకుమార్ కథనం ప్రకారం అంబటిపల్లి గ్రామానికి చెందిన మినుగు కేశవ్ ఇంటి వద్ద నమ్మదగిన సమాచారం మేరకు తనిఖీ చేయగా 10 లీటర్ల గుడుంబా లభ్యం కాగా స్వాధీనం చేసుకొన్నారు. సదరు వ్యక్తి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చెస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అలాగే అంబట్‌పల్లి లోని శ్యామల వెంకట రాజం ఇంటి వద్ద సుమారు 8 లీటర్ల గుడుంబాను పోలీసులు పట్టుకున్నారు. సదరు వ్యక్తి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చెస్తూ న్నట్లు ఎస్సై తెలిపారు.

టేకుమట్ల : మండల కేంద్రానికి చెందిన మెరుగు సమ్మయ్య చికెన్ సెంటర్ షాప్ లో తనిఖీలు నిర్వహించి గురువారం ఐదు లీటర్ల గుడుంబాను పట్టుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గట్ల సుధాకర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం సమ్మయ్య చికెన్ సెంటర్ నిర్వహిస్తూ గుడుంబా అమ్మకాలు చేస్తున్నాడన్న సమాచారం మేరకు తమ సిబ్బంది వెళ్లి తనిఖీలు నిర్వహించిగా గుడుంబా దొరికినట్లు ఎస్సై తెలిపారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, కానిస్టేబుల్ మహేందర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల ముమ్మర తనిఖీలు



నవతెలంగాణ-చిట్యాల

ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో మండల వ్యాప్తంగా చిట్యాల సిఐ వేణు చందర్ ఆధ్వర్యంలో విస్తతస్థాయి వాహన తనిఖీలు చేపట్టారు గురువారం మండల కేంద్ర శివార్లుశివాజీ చౌరస్తాలో సీఐ వేణు చందర్ ఎస్ఐ 2 శ్రావణ్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు వాహనదారులు పత్రాలు కలిగి ఉండాలని సూచించారు.

టేకుమట్ల : మండల కేంద్రంలో గురువారం చిట్యాల సిఐ వేణు చందర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించిన, కాగితాలు, డ్రైవింగ్ లైసెన్సులు, పరిశీలించి కాగితాలు సరిగా లేని వాటికి జరిమానాలు విధించారు. మద్యం సేవించి వాహనాలు నడప కూడ దని, వాహనాలలో నిషేధిత వస్తువులు సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవని వాహనదారులను హెచ్చరించారు. ఎస్సై గట్ల సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

మోహన్‌రెడ్డి జ్ఞాపకార్థం శవపేటిక వితరణ



నవతెలంగాణ-గోవిందరావుపేట

సీపీఐ(ఎం) నాయకులు ఎలమకొండ కృష్ణారెడ్డి తండ్రి ఎలమకొండ మోహన్‌రెడ్డి జ్ఞాపకార్థం రూ.90 వేల విలువచేసే శవపేటికను గ్రామపంచాయతీకి వితరణ చేశారు. గురువారం మండలంలోని పస్రా గ్రామంలో కృష్ణారెడ్డి సోదరుడు రవి శవపేటికను సర్పంచ్ రాము, కార్యదర్శి శరత్ కుమార్‌కు సిబ్బంది ద్వారా అందించారు. గ్రామ పంచాయతీ పరిధి మృతుల కుటుంబాల సౌకర్యార్థం ప్రస్తుత పరిస్థితుల్లో శవపేటిక అవసరం ఎంతైనా ఉందని కృష్ణారెడ్డి రవిని స్ఫూర్తిగా తీసుకొని మరి కొంతమంది దాతలు ముందుకు రావాలని కోరారు. ప్రతిదీ ప్రభుత్వమే కాకుండా ప్రజలు కూడా కొంత సహాయ సహకారాలు అందించాలని సర్పంచ్ కార్యదర్శులు అన్నారు. పంచాయతీ కార్యాలయానికి శవపేటికను అప్పగించిన రవి కృష్ణారెడ్డిలను గ్రామస్తులు అభినందించారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని చిట్యాల వెంకట్రావుపల్లి (సి) గ్రామానికి చెందిన మూసాపురి రమేష్ ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని2002 పదవ తరగతి చెందిన తోటి మిత్రులు సందర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మిత్రులు కలిసి జమ చేసిన రూ.36500 ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కట్కూరి నరేందర్, మేడిపల్లి శ్రీనివాస్, మూసాపురి రమేష్, సంకెళ్ల యుగేందర్, తూముల ప్రసాద్, మాడిశెట్టి తిరుపతి, పులి శ్రీను, సంకెళ్ల రాజేందర్ పాల్గొన్నారు.

నాడు విద్యా బుద్ధులకు... నేడు మద్యం బాబులకు

ఆకతాయిలకు అడ్డాగా వసతి గృహం

నవతెలంగాణ- మంగపేట

మొన్నటి వరకు అదొక సరస్వతీ నిలయం, ఎన్నో వేల మంది విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పిన గురుస్థానం కానీ నేడు దాని కళ తప్పి వెలవెల బోతోంది. బుద్ధి హీనుల ఆగడాలకు అడ్డాగా మారింది, మద్యం బాబులకు అడ్డాగా మారింది. వివరాల్లోకి వెళ్తే... మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల వసతి గృహం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ఆకతాయిలు తమ అల్లరి చిల్లర పనులకు స్థావరంగా మార్చుకున్నారు. గంపోనిగూడెం గ్రామ శివారులో ఉన్న ఈ బాలుర వసతి గృహం ఆకతాయిల వికృత చేష్టలకు నిలయంగా మారింది.



ఈ భవనం ఊరి చివర ఉండడంతో ఎవరు చూడకుండా రాత్రి వేళల్లో పెద్దయెత్తున మద్యం సీసాలతో చొరబడి అక్కడే మద్యపానం చేసి ఖాళీ సీసాలను పగలగొట్టి చిందరవందరగా చేస్తున్నారు. కనీస గౌరవ భావం లేకుండా భవన ప్రాంగణంలో ఉన్న జాతీయ జెండా గద్దెపై తాగిన సీసాలని పెట్టి అవమాన పరుస్తున్నారు. సవంత్సరం క్రితం వరకు సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహంగా వేలాది మందికి విద్యా బుద్ధులు నేర్పిన ఆ భవనం నేడు మద్యంబాబులకు అడ్డాగా మారింది. ఇక్కడ సక్రమంగా నడుస్తున్న పాఠశాలను మల్లంపల్లి కి తరలించడంతో విశాల తరగతి గదులు గల ఆ భవనం నేడు ఖాళీగా మారి నిరుపయోగంగా దర్శనమిస్తోంది. భవన బాగోగులను పట్టించుకునే వారు లేక పోవడంతో కొంత మంది మద్యం బాబులకు, ఆకతాయిలకు అడ్డాగా మారింది. ఈ విషయంలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని రాత్రి వేళల్లో పోలీసులు గస్తీ తిరిగితే ఆకతాయిల ఆట కట్టించవచ్చని స్థానికులు కోరుతున్నారు.



ఘనంగా తీజ్ ఉత్సవాలు

హాజరైన బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని దుబ్బపేట గ్రామంలో గురువారం లంబాడీల ఆధ్వర్యంలో ఘనంగా తీజ్ ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ హాజరైయ్యారు. ఆయనకు గోధుమ నారు బుట్టలతో మహిళలు నెత్తిన పెట్టుకొని ఆటపాటలతో నృత్యాలు చేస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మదుకర్ మాట్లాడారు యువతలు 9 నవరాత్రులు ఉపవాసం ఉంటూ నారు మొలిచె వరకు లంబాడీల ఆరాధ్యదైవాన్ని సందర్శిం చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్



నవతెలంగాణ-గణపురం

మండలంలోని పరశురాం పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ తాళ్లపల్లి మంజుల మాజీ సొసైటీ చైర్మన్ తాళ్లపల్లి భాస్కరరావు నగరంపల్లి మాజీ సర్పంచ్ మందాడి నారాయణరెడ్డి దంపతులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి గురువారం టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అబ్బ తప్పు ప్రచారాలు నమ్మలేక కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ మాజీ మండల శాఖ అధ్యక్షుడు



నవతెలంగాణ- మంగపేట

బీఆర్ఎస్ మాజీ మండలశాఖ అధ్యక్షుడు నెలపట్ల రామచంద్రారెడ్డి గురువారం బిఆర్ఎస్ పార్టీకి మంగళం పలికి కాంగ్రెస్ గూటికి చేరారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామప్ప గ్రామంలో జరుగుతున్న కాంగ్రెస్ సభలకు హాజరైన రామచంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్శితులై ఎమ్మెల్యే సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా టీపీసీసీ అధ్యక్షుదు రేవంత్ రెడ్డి కండువా కప్పి పార్టీ లోకి సాధారంగా ఆహ్వానించినట్లు చంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ వార్డ్ మెంబర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని దేద్రకాలనీలోని బీఆర్ఎస్ మాజీ వార్డ్ మెంబర్ బెగడ శంకరయ్య బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు గారి అధ్వర్యంలో బుధవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి ఐత తిరుపతి రెడ్డి, ఎంపీటీసీ ఆకుతోత సుధాకర్, మండలం ఉపాధ్యక్షులు కోట సమ్మయ్య, అస్రార్ సురేష్ సీనియర్ నాయకులు రామారావు, వామాన్ రావు, ఉస్మాన్, వరప్రసాద్, రవిచందర్ సమ్మయ్య రమేష్ రెహమాన్ అర్బాస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోచేరికల పర్వం



నవతెలంగాణ-మహదేవపూర్

పలిమెల మండలంలోని లెంకలగడ్డ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ వార్డ్ మెంబర్ శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీ దుద్దిల్ల శ్రీనుబాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే మహాదేవపూర్ మండలం పల్గుల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువకులు నిట్టూరి శేఖర్, మంద రజినీకాంత్ దుద్దిల్ల శ్రీను బాబు ఆధ్వర్యంలోగురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే ముత్తారం మాజి జెడ్పీటీసీ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాయిని జగన్మోహన్‌రావు , ముత్తారం మాజి జెడ్పీటీసీ పెద్దపెల్లి జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు మైదం వరప్రసాద్ పోతారం బీఆర్ఎస్ నాయకుడు జాగరి కుమార్ యాదవ్ శ్రీధర్ బాబు అధ్వర్యంలో గురువారం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి బారీ చేరికల పర్వం కొనసాగుతోంది. మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు కారుపాకల శంకర్, ఆకుల నారాయణ, బోనగిరి శంకర్, ఆకుల విజయ్ కుమార్, ఆకుల నారాయణ, కారుపాకల ఒదెలు, పిట్టల రాజయ్య, సుంకరి చంద్రయ్య, గోసుకుల సమ్మయ,నూతి శ్రీనివాస్ తోపాటు పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి మంథని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

వైద్యాధికారులు, సిబ్బంది ఆర్థిక సహాయం

నవతెలంగాణ- తాడ్వాయి

కొడిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పడిగాపురం గ్రామంలో ఆశ వర్కర్‌గా విధులు నిర్వహిస్తున్న చాప నాగమణి భర్త బుచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని గురువారం ములుగు జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కోరం క్రాంతి, కొడిశల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పవన్, వైద్య బందం సిబ్బంది కలిసి రూ.51,516 ఆర్థిక సహాయం అందించారు. ఆడబ్బు మొత్తం వారి కూతురుపై ఫిక్స్ డిపాజిట్ చేసినట్లు వారు తెలిపారు. కొడిశల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పడిగాపూర్ గ్రామానికి చెందిన ఆశా వర్కర్ చాప నాగమణి భర్త మతి బాధాకరమన్నారు. వారి కుటుంబానికి అన్ని విధాల, సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సాయం అందించిన వైద్య అధికారుల బందానికి వైద్య సిబ్బందికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి అప్పయ్య డిప్యూటీ డిఎంహెచ్వో క్రాంతి కుమార్, మెడికల్ ఆఫీసర్, ఎంసీహెచ్ పీఓ డాక్టర్ పవన్, ఫార్మసిస్ట్ స్వామి,



నర్సింగరావు, హెల్త్ అసిస్టెంట్ సీతారాం, ఏ ఎన్ఎం లక్ష్మీ, వైద్య సిబ్బంది ఆశలు, తదితరులు పాల్గొన్నారు.

చెల్పూర్ కేటీపీపీ నుంచి కాంగ్రెస్ పార్టీ బైక్ ర్యాలీ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున గురువారం బైక్ ర్యాలీ చేశారు. కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం గోదావరి గెస్ట్ హౌస్ లో బుధవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ బస చేశారు. గురువారం ఉదయం 7 గంటల వరకే పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు మాజీ ఎంపీలు ఎమ్మెల్సీలు రాష్ట్ర నాయకులు గోదావరి గెస్ట్ హౌస్ చేరుకున్నారు. అప్పటికే పోలీసులు జెన్కో మొదటి గేటు ముందు కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కొందరిని మాత్రమే గోదావరి గెస్ట్ హౌస్ వరకు పంపించి మిగతా వారిని బయట ఉంచారు. ప్రధాన రహదారి ముందు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ చేసేందుకు వచ్చి రాహుల్ గాంధీ కోసం ఎదురు చూశారు. రాహుల్ గాంధీ 10 గంటల తర్వాత హుటా హుటిన ఆయన వాహనంలో గెస్ట్ హౌస్ నుండి బయటికి వచ్చి బైక్ ర్యాలీ ప్రాంతంలో కార్యకర్తల ను కలుసుకొని ఆయన వాహనంలోనే భూపాలపల్లి వెళ్లారు. ఈ క్రమంలో బైక్ ర్యాలీగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



రాహుల్ గాంధీ వెనకాల బైక్ ర్యాలీ చేశారు.

కాటారం : ఎన్నికల ప్రచారంలో భాగంగా కాటారం మండలంలోని మేడిపల్లి నుండి మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శీను బాబు ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రానికి చేరుకోగానే మహిళలు కోలాటాలు ప్రదర్శనలు చేస్తూ మంగళ వాయిద్యాలతో పూల వర్షం కురిపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత బట్టి విక్రమార్క మరికొందరు ముఖ్య నేతలు పాల్గొన్నారు. సభ విజయవంతం కావడంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం ఏర్పడింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల



సందీప్, వైస్ ఎంపీపీ సీర్ల తిరుమల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు గౌడ్, నాయిని శ్రీనివాస్, ఎంపీటీసీ, మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, పీసీసీ ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, పిసిసి మహిళా రాష్ట్ర కార్యదర్శి ఆంగోతు సుగుణ, సర్పంచ్ లు తెప్పల దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు...

మహాదేవపూర్ : కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీకాటారం మండల కేంద్రంలో జరిగిన బహిరంగ సభకు మహాదేవపూర్ మండలం నుండి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఅక్బర్ ఖాన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, యూత్ అధ్యక్షులు అశోక్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే...ఆరు గ్యారంటీలు ప్రతి ఇంటికి చేరుతాయి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్

నవతెలంగాణ - ములుగు

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే ఆరు గ్యారంటీ పథకాలు ప్రతి ఇంటికి చేరుతాయనీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ తెలిపారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో అశోక్ మాట్లాడారు. బుధవారం రామప్పలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ల సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అనుకోకుండా షెడ్యూల్ మారిన రాహుల్‌గాంధీ విజయభేరి సభను విజయ



వంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన ములుగు జిల్లా రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు, మండల నాయకులకు, గ్రామ నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, యూత్ నాయకులకు, మహిళా నాయకులకు, కార్యకర్తలకు పాదాభివందనాలు తెలిపారు. తాము అనుకున్న దాని కంటే సభను విజయవంతం చేయడానికి భారీగా జనాల్ని తరలించిన నాయకుల పని తీరు అమోఘం అన్నారు. కేసీఆర్ ప్రకటించిన మానిఫెస్టో తమ పార్టీ మానిఫెస్టోనీ కాపీ కొట్టారని అన్నారు. గత పదేండ్ల నుండి అధికారంలో ఉన్న చేయనివి ఇప్పుడు ఎలా చేస్తారు అని అన్నారు. కేవలం ప్రజలను మోసం చేసి మోస పూరిత వాగ్దానాలతో మరొక సారి గద్దెనెక్కుదాం అని చూస్తున్న కెసిఆర్ కి ప్రజలే బుద్ధి చెపుతారని అన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మేదరి సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

బతుకమ్మ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సంతోషిమాత ఆలయ ప్రాంగణంలో మేదరి (మహేంద్ర) మహిళా సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. మహిళా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బూరం పద్మ, వెంకటమ్మ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించగా ముఖ్య అతిథులుగా మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు గైని రమేశ్, ప్రధాన కార్యదర్శి పెద్ది పద్మిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో మేదరి సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు జరుపుకోవడం, అందులోనూ జిల్లా, పట్టణ మహిళా విభాగాలు చొరవ తీసుకోని కార్యక్రమాన్ని వారి భుజస్కందాలపై వేసుకొని విజయవంతం చేయడం గొప్ప శుభపరిణామం అన్నారు. ఇలాగే మరిన్ని కార్యక్రమాలతో మహిళా విభాగం కార్యక్రమాలు నిర్వహించాలని, వారికి ఎల్లవేళలా జిల్లా మెయిన్ బాడీ వెన్నుదన్నుగా నిలుస్తుందని సభా ముఖంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు రేపాల లక్ష్మయ్య, జిల్లా కోశాధికారి పర్ల రమేష్, భూపాలపల్లి



మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గైని చంద్రశేఖర్, మసున సంపత్, మహిళ నాయకులు మసున విజయ, వలిపి రెడ్డి అరుణ, పెద్ది సుమలత, పిల్లి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు.....



ఆరు గ్యారెంటీలపై కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో కాంగ్రెస పార్టీ 6 గ్యారంటీ పథకాలపై గురువారం గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వివరిస్తూ గ్యారెంటీ కార్డులను పంపిణీ చేశారు. బూత్ నెంబర్-180 ప్రెసిడెంట్ రవిచంద్రన్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని .రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో గ్యారెంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాపు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కోట సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఐత తిరుపతి రెడ్డి, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, కురేష్ సమ్మయ్య, మస్క రమేష్ అర్బాస్ రెహమాన్ సీనియర్ నాయకులు రామారావు, వామనరావు, తదితరులు పాల్గొన్నారు..

21న సింగరేణి కార్మికులకు దసరా అడ్వాన్స్, లాభాల వాటా

ఫలించిన కార్మిక సంఘాల కృషి

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణి కార్మిక సంఘాల కృషి ఫలితంగా ఈ నెల 21న సింగరేణి కార్మికులకు దసరా అడ్వాన్స్, లాభాల వాటా డబ్బులు కార్మికుల ఖాతాలో జమ చేయనున్నట్లు కార్మిక సంఘాలు వెల్లడించాయి. దసరా పండగ అంగరంగ వైభవంగా జరుపుకోవడానికి డబ్బులు వస్తాయని ఎన్నో ఆశలతో ఎదురుచూసిన కార్మికులకు ఎన్నికల కోడ్ పేరుతో ఈనెల 16న చెల్లించాల్సిన లాభాల వాటా పైసలు నిలిపివేయడంతో కార్మికులు నిరాశ , నిస్పృహలకు గురై అటు యాజమాన్యం, ఇటు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు కార్మిక సంఘాలు సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వంపై తెచ్చిన ఒత్తిడితో యాజమాన్యం తలొగ్గి ఈ నెల 21న కార్మికుల ఖాతాలో దసరా అడ్వాన్సు, లాభాల వాటా జమ చేయాల్సిందిగా యాజమాన్యం ఫైనాన్స్, పర్సనల్ శాఖలకు ఆదేశాలు జారీ చేసినట్లు కార్మిక సంఘాలు వెల్లడించాయి. ఈ ప్రకటనతో కార్మికుల మొహాలలో ఆనందోత్సహాలు వెల్లి విరుస్తున్నాయి.,

బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా సంసోత్ రాజన్ననాయక్

నవతెలంగాణ-గోవిందరావుపేట

బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని పస్రా గ్రామానికి చెందిన సంసోథ్ రాజన్న నాయక్ నియమితులయ్యారు. గురువారం మండల కేంద్రంలో బూత్ అధ్యక్షుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి రాజన్న నాయక్ నియామకాన్ని ధ్రువీకరించారు. అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ మేయర్ మాజీ ఎమ్మెల్సీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్వరరావు రాజన్న నియామక పత్రాన్ని అందించారు. అనంతరం రాజన్న నాయక్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతను నిబద్ధత తో నిర్వర్తిస్తూ పార్టీ అభివద్ధికి కషి చేస్తానని అన్నారు. తనపై ఉంచిన బాధ్యతను కర్తవ్యంగా భావించి నెరవేరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రహల్లాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు అజ్మీర కష్ణవేణి నాయక్, తాటి కష్ణ, రాజు నాయక్, ములుగు అసెంబ్లీ కన్వీనర్ బలరాం ,తక్కలపల్లి దేవేందర్ రావు, రాజు నాయక్, జవహర్ నాయక్ మద్దినేని తేజ రాజు, ఏనుగు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



సూరారంలో అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని సూరారంలో దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా గురువారం అన్నదాన కార్యక్రమం గ్రామపంచాయతీ కార్యదర్శి బండం అంజలి ఆధ్వర్యంలో నిర్వహించారు. సుమారు 300 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి, కారోబార్ రాజమౌళి, రేజారి సత్యనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో వృద్ధురాలికి గాయాలు

నవతెలంగాణ- మంగపేట

అగ్ని ప్రమాదంలో నిప్పంటుకుని వృద్ధురాలు తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం మండలంలోని పూరెడుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన మేరకు సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. సప్పా సమ్మక్క సమ్మయ్యా వృద్ధ దంపతులు. రోజువారి కార్యక్రమంలో భాగంగా కట్టెల పొయ్యిపై వంట చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు సమ్మక్క చీరకు నిప్పంటుకుని కాలి తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు.



దుర్గామాత మండపాల్లో అన్నదానాలు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కేటీకే -5,6 గనుల ఆవరణలోని దుర్గామాత ఆలయాల్లో, కేటీకే ఓసీ-2 వర్క్ షాప్ లో గురువారం ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కోల్ బెల్ట్ లోని దుర్గామాత ఆలయాలలో విశేష పూజలు, హెూమాలు నిర్వహిస్తూ నవరాత్రులలో విశేష దినములలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

డోర్నకల్ కాంగ్రెస్ లో త్రి ముఖ వ్యూహం..!

వర్గ విభేదాలతో నలిగిపోతున్న " హస్తం "

టికెట్ కోసం ముగ్గురు అభ్యర్థులు.. పీక్ స్టేజిలో పైరవీలు

కాంగ్రెస్ గెలుపు కోసం పని చేస్తామంటున్న కార్యకర్తలు

నవతెలంగాణ-కురవి



సార్వత్రిక ఎన్నికలు అతీ సమీపంలో ఉన్న నేపద్యం, మారో కొన్ని రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల రెండవ జాబితాను ప్రకటించనున్న తరుణంలో డోర్నకల్ నీయోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం టికెట్ ఆశించే ముగ్గురు నేతలు వారికి హై కమాండ్ లో పట్టున్న ముఖ్య నేతలతో ఎవరికీ వారు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్ర సహచర ముఖ్యనేత ల అండ దండలతో సర్వేలలో పాజిటివ్ టాక్ ను వినిపించి ఎలాగైన టికెట్ సాధించేలా వ్యూహ రచనలు చేస్తున్నట్లు చర్చ జరుగుతోంది.సీనియర్ నేతల సూచనల మేరకు చివరగా వారి వెనుక ఉన్న క్యాడర్ బలం అధిష్టానం కు తెలిసేలా రాజకీయ చతురత ప్రదర్శించడంతో డోర్నకల్ కాంగ్రెస్ లో గ్రూప్ వార్ రాజుకుందనే చెప్పాలి.దీనికి తోడు లోకల్, నాన్ లోకల్, సీనియారిటీ , ఫాలోయింగ్ అనే నేత ల వ్యవహార శైలితో పార్టీ క్యాడర్ పూర్తిగా విచ్ఛిన్నం అవుతుందని కొంతమంది సీనియర్ నేతలు చెప్పు కొస్తున్నారు . మొన్నటి వరకు నియోజకవర్గ కాంగ్రెస్ లో రామచంద్రనాయక్ వర్సెస్ నెహ్రూ నాయక్ గా ఉన్న కాంగ్రెస్ గ్రూప్ వార్ లోకి కొత్తగా భూపాల్ నాయక్ రంగ ప్రవేశం చేయడం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తలో దిక్కు చీలిపోవడంతో కార్యకర్తలు, ఎవరీ పక్కన ఉండాలో తెలియక అంతర్మధ నం లో పడినట్లు తెలుస్తుంది . టికెట్ ఎవరికీ వచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అందరం కలిసి కట్టుగా పనిచేస్తామని ప్రత్యక్షంగా చెప్తూనే , టికెట్ దక్కించుకోవడం కోసం వారి ఆర్థిక బల ప్రదర్శనలు చేస్తూ అప్పుడప్పుడు గ్రామాలలో పర్యటిస్తూ ఉన్న కాంగ్రెస్ క్యాడర్ లోనే గ్రూప్ లు గా చీలుస్తు పక్క పార్టీ ల గెలుపుకు పరోక్షంగా సహకరించినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ."హస్తం" హవా కొనసాగుతున్న తరుణంలో నాయకుల అలసత్వం, వ్యవహార శైలి తో చేతులారా గెలుపును వదిలేస్తారెమో అనే గుబులు కార్యకర్తల్లో పట్టుకుంది.

అభ్యర్థులు పలకరింపులు.. ప్రజల్లోకి కార్యకర్తలు

అతి తక్కువ సమీపంలో సార్వత్రిక ఎన్నికలు ఉండగా డోర్నకల్ కాంగ్రెస్ సీటును ఆశిస్తున్న ముగ్గురు నేతలు మాత్రం నియోజకవర్గంలో అక్కడక్కడ శుభ, అశుభ కార్యక్రమాలకు హాజరవుతూ వారి ఆర్థికతను చూపిస్తు పలకరింపులకు మాత్రమే పరిమితమైతున్నారనే ఆరోపణలు వినిస్తున్నాయి. కలిసి కట్టుగా పని చేస్తామని చెప్తుకొస్తూనే వారికున్న క్యాడర్ తో నియోజకవర్గంలో ఎందుకు పర్యటించడం లేదని, కాంగ్రెస్ హామీలను ఎందుకు ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నారని కొంత మంది పార్టీ శ్రేయోభిలాషులు లోలోన మధన పడుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. నేతలు ప్రవర్తిస్తున్న తీరుపై విసుగు చెందిన కొంతమంది పార్టీ ముఖ్య కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం మేనిఫెస్టోలో పొందుపరచిన అంశాలను , గ్యారంటీలను వారి నాయకుడు లేకుండానే ప్రజలకు వివరించేందుకు ఇంటింట ప్రచారాన్ని విస్తతంగా చేపట్టారు. కార్యకర్తలు చేపడుతున్న కార్యక్రమాలను చూసైనా నేతల తీరు మారలని కాంగ్రెస్ అభిమానులు కోరుకుంటున్నారు.

కారు స్పీడ్ కు హస్తం తట్టుకునేనా...?

ఇప్పటికే నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి రెడ్యా నాయక్ బీఫామ్ తీసుకోకముందే నియోజకవర్గ మొత్తం సుడిగాలి పర్యటనలు పూర్తి చేశారు. అక్కడక్కడ కొంత పరాభవం ఎదురైనప్పటికీ, కారు స్పీడుకు కొంత క్రేజ్ తగ్గినట్టు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ లో ఉన్న గ్రూప్ వార్ లతోనే బిఆర్ఎస్ కు మేలు జరుగుతుందనినే ఆలోచనలో బిఆర్ఎస్ వర్గాల్లో ఉన్నట్టు సర్వత్రా చర్చ జరుగుతుంది. కాంగ్రెస్ గ్రూపు రాజకీయాల వల్ల రెడ్యా నాయక్ కష్టపడకుండానే సులువుగా విజయం సాధించడం సాధ్య మౌవుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానం డోర్నకల్ కాంగ్రెస్ కంచుకోటగా పేరున్న నియోజకవర్గంపై దష్టి సారించి గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా హస్తం గెలిచే సీటును కోల్పోవద్దని రాజకీయ విశ్లేషకులు సూచనలు చేస్తున్నారు.

శంకర్ నాయక్ ఎమ్మెల్యేగా గెలవాలని తిరుమలలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నెల్లికుదురు

మహబూబాద్ ఎమ్మెల్యే తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు హనుమాన్ నగర్ తండా సర్పంచ్ శారద హనుమ నాయక్ గురువారం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గాన్ని మొత్తం తిరిగి సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారంగా సాగారని అన్నారు రెండవసారి ఎమ్మెల్యేగా గెలిచినంక నియోజకవర్గంలో దాదాపు సమస్య లేకుండా పూర్తిస్థాయిలో కేసీఆర్ సహకారంతో అన్ని రంగాలుగా అభివద్ధి పరిచారని అన్నారు ఇప్పుడు మూడోసారి మళ్లీ గెలవాలని తిరుమల తిరుపతి దేవస్థానంలో పూజ నిర్వహిస్తున్నామని అన్నారు ఈసారి మూడోసారి గెలిస్తే మంత్రి పదవి వస్తుందని దీనితో అధిక నిధులు తీసుకోవచ్చు మహబూబాబాద్ నియోజకవర్గం పూర్తిస్థాయిలో అన్ని రంగాలుగా అభివద్ధి పరిచేందుకు కషి చేస్తారని అన్నారు ఇప్పటికే పేదలను గుర్తించి న్యాయం చేశారని అన్నారు మరియు విద్య వైద్య ఆరోగ్యం రోడ్లు భవనాలు వ్యవసాయ రంగానికి ఎన్నో రకాల పథకాలను తీసుకొచ్చి పూర్తిస్థాయిలో అభివద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే శంకర్ నాయక్ దక్కిందని అన్నారు గత పాలకులు, నియోజకవర్గాన్ని పాలించారు తప్ప అభివద్ధి చేసిన దాఖలు లేవని తెలిపారు మళ్లీ ఎమ్మెల్యే గెలవాలని మంత్రి పదవి రావాలని మహబూబాద్ నియోజకవర్గం గా మార్చేందుకు భగవంతుడు ఆశీర్వదించాలని ప్రత్యేక పూజలు నిర్వహించామని అన్నారు: ఈ హనుమాన్ నగర్ గ్రామపంచాయతీ నుండి సుమారు 50 మందిని తీసుకెళ్లి తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు తీసుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో టి. సత్తయ్య వార్డు సభ్యుడు , జి. సతీష్ , జి . మంగి, జి. రమేష్ అనుష , టి. నవీన్ , మరియు బి. గనేస్ తదితరులు ఉన్నారు.



బహుజనులకు భరోసానిచ్చిన బీఎస్పీ మేనిఫెస్టో

నవతెలంగాణ-నరసింహులపేట

బహుజనులకు భరోసనిచ్చిన బీఎస్పీ మేనిఫెస్టో దానిని వంద శాతం అమలు చేస్తాం అని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరుశు రాములు ధీమా వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, బీఎస్పీ ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఎస్పీ బహుజనుల భరోసా మేనిఫెస్టో బీసీ,ఎస్సీ,ఎస్టీ, ముస్లిం మైనార్టీ అగ్రవర్ణ పేదలలొ ఉన్న అన్ని రంగాలలో పనిచేసే వారందరికీ అభివద్ధి పదం వైపు నడిపించే విధంగా ఉన్నదని హర్షం వ్యక్తం చేశారు.స్వతంత్ర భారతదేశంలో ఏ పార్టీ కూడా ఇవ్వలేని భరోసాని బీఎస్పీ పార్టీ ఇచ్చిందని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో బహుజనులకు రాజ్యాధికారం వస్తుందని అన్నారు.బహుజన రాజ్యంలో సబ్బండ వర్గాలు తల ఎత్తుకొని బతికే విధంగా, బడుగులు ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా ఆర్ఎస్పి తన శక్తినోడ్డి ముందుకు నడిపిస్తారని అన్నారు. డోర్నకల్ లో నీలి జెండా ఎగరేయుటకు బహుజనులంతా సంసిద్ధమవుతున్నారని ఏనుగు గుర్తుకు ఓటేసి బీఎస్పీ అభ్యర్థులను ఆదరించాలని మనవి చేశాం

నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన సర్పంచ్



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండలం ధన్నసరి గ్రామానికి చెందిన తుపాకుల శివ తండ్రి తుపాకుల శ్రీనివాస్ చారి కాలు ఫ్రాక్చర్ కావడంతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని వెంటనే 108 అంబులెన్స్ కి పిలిపించి హాస్పిటల్ కి తీసుకు పోవడం జరిగింది. మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ లో డాక్టర్లతో మాట్లాడి శ్రీనివాస్ కి కాలు ఆపరేషన్ చేపించి ప్రతిరోజు హాస్పిటల్ కి వెళ్లి ఆరోగ్యం ఎలా ఉందని కుటుంబ సభ్యులతో అడిగి డాక్టర్లతో మాట్లాడి వైద్యం చేపించిన స్థానిక సర్పంచ్, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీ కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డి దంపతులకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు.

దుర్గా దేవి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కనకయ్య

నవతెలంగాణ-గార్ల

మండలంలోని మర్రిగూడెం పంచాయతీలోని శ్రీ దుర్గా రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో దేవి నవరాత్రులు ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గా దేవి పూజలో గురువారం మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్ పర్సన్ కోరం కనకయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి భూక్య కాంతారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల సందర్భంగా ఆలయంలో అమ్మవారి కి పూజలు నిర్వహించిన కోరం కనకయ్య తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, నాయకులు గుండా వెంకటరెడ్డి,మాజీ ఎం యం సి చైర్మన్ భూక్య నాగేశ్వరరావు,హతిరాం, మౌజి, మల్లి బాబు, బిక్కు, శ్రీను,బోడా మంగీలాల్,భూక్య రాంసింగ్, బి. అశోక్,ఎస్.కె పాషా, కిషోర్,వినోద్,మధు, ప్రణయ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కారు తోనే సుస్థిర పాలన: మాజీ ఎమ్మెల్యే వన్నాలశ్రీరాములు

నవతెలంగాణ-తొర్రూరు



తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందని, డబుల్ ఇంజన్ సర్కార్ తోనే సుస్థిర పాలన అందుతుందని బిజెపి మాజీ ఎమ్మెల్యే వండాల శ్రీరాములు అన్నారు. గురువారం భారతీయ జనతాపార్టీ పాలకుర్తి నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుల సమ్మేళనం స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫంక్షన్ హాల్ లో జరిగింది.పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభాధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సమగ్రాభివృద్ధి కేవలం బీజేపీ తోనే సాధ్యం అని తెలిపారు. తెలంగాణకు తొమ్మిది ఏళ్ళలో తొమ్మిది లక్షల కోట్లు కేటాయించి తెలంగాణ సమగ్రాభివృద్ధి కి మోడీ తోడ్పాటు అందిస్తున్నారు అని తెలిపారు.కేసిఆర్ సర్కారు అన్ని వర్గాలను మోసం చేసి ఓట్లు దండుకోవాలని చూస్తున్నదని, ఉచితాల పేరుతో వరాలు కురిపిస్తోంది అని, తెలంగాణ ప్రజలు విచక్షణ కలిగిన ప్రజలని, నిరంకుశ నిజాం పాలనను అంతం చేసిన ప్రజలని కేసిఆర్ కుటుంబ పాలన అంతం కావడం ఖాయం అని జోస్యం చెప్పారు.ఈసమావేశంలో జనగామ జిల్లా ఇంఛార్జి యాప సీతయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాంమోహన్ రెడ్డి,రాష్ట్ర, జిల్లా నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, కోటేశ్వర్, దొంగరి మహేందర్, రంగు రాములు,దుబ్బ రాజశేఖర్, కన్నయ్య,పరుపాటి రాం మోహన్ రెడ్డి,సాయిని ఝాన్సీ,రచ్చ కుమార్, సోమన్న, నరేందర్,మండల అధ్యక్షులు పల్లె కుమార్, బొచ్చు సురేష్,పులిగిల్ల ఉపేంధర్, కమ్మగాని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మోపా మహబూబాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడిగా సింగని మహేష్ ముదిరాజ్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (మెపా) విస్తీర్ణంలో భాగంగా మహబూబాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడిగా కేసముద్రం మండలం అర్పణ పల్లి గ్రామానికి చెందిన సింగని మహేష్ ముదిరాజ్ నియమించినట్లు మెపా రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ కేవీ రమణ ముదిరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు హనుమకొండ లోని కేంద్ర కార్యాలయంలో ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన వెల్లడించారు తెలంగాణ రాష్ట్రంలో సుమారు 60 లక్షల జనాభా ఉన్న ముదిరాజులకు సరైన రిజర్వేషన్ ఫలాలు అందడం లేదని మేము ఎంతో మాకంత రిజర్వేషన్ వాట అనే నిదానంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా సింగని మహేష్ ముదిరాజ్ మాట్లాడుతూ తన నియోజకవర్గ అధ్యక్ష బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజుకు ధన్యవాదాలు తెలిపారు ముదిరాజ్ యువత విద్య, ఉపాధి, సాధికారత కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది

నవతెలంగాణ-నెల్లికుదురు



అన్ని దానాల్లోకెల్లా అన్నదానం చేయడం మహా గొప్పదని గ్రామ సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి ఎంపీటీసీ వెన్నాకుల వాణి శ్రీనివాస్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చింతల సత్యనారాయణ అన్నారు మండల కేంద్రంలోని శ్రీ రంగనాథ ఆలయ ఆవరణలో దుర్గాదేవి అన్నపూర్ణ అవతారం వెలిచిన సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని వల్లపు లక్ష్మి రాధాకష్ణ సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని గురువారంనిర్వహించినట్లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో దుర్గాదేవి కి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కిన మొగ్గులు అప్పజెప్పి నూతన కోరికలను కోరుకొని అన్నదాన కార్యక్రమాన్ని వల్లపు లక్ష్మీ రాధాకష్ణ చేపట్టినందుకు వారిని అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు దీనికి వివిధ గ్రామాల నుంచి భక్తులు వందలాదిగా పాల్గొని పూజలు నిర్వహించుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మద్ది రాజేష్ వెన్నం క్రాంతి ఆకుల ప్రభాకర్ పొన్నం రాము ఆర్యవైశ్య సంఘం సభ్యులు నాగేశ్వరరావు సంతోష్ వెంకన్న తో పటు కొంతమంది పాల్గొన్నారు.

మృతి చెందిన కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో మతి చెందిన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని అందించినట్లు ఆ గ్రామ అధ్యక్షుడు పిట్టల మురళి తెలిపాడు గురువారం మతిచెందిన గాదరి బక్కయ్య కుటుంబాన్ని సందర్శించి పరామర్శించి మనోధైర్యం నుండే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మతి చెందడం బాధాకరమని అన్నారు ఆయన కుటుంబాన్ని ఆదుకునేందుకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి మతి చెందడం ఆ కుటుంబం ఇబ్బందులు ఉంది కనుక ఈ కుటుంబానికి ప్రత్యేక అండగా నిలవాలని కోరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ జెల్లా సోమయ్య నాయకులు , వర్రె అశోక్ , నలమాస రామచంద్రు, దర్శనం ప్రశాంత్ , నల్లమాస సుధాకర్ , ఎండి అబ్బర్ , జిల్లెల్ల సతీష్ ,గాదరి సాయి చందన్ , పెరుమాండ్ల శ్రీను , జెల్ల వెంకటేష్ , ఏర్పుల రాములు , జెల్ల వెంకటయ్య తదితరులు పాలుగోన్నారు.

మహేశ్వరి గోశాల ఆధ్వర్యంలో లేగ దూడల పంపిణీ

నవతెలంగాణ-పెద్దవంగర



మండలంలోని పోచంపల్లిలో మహేశ్వరి గోశాల ఆధ్వర్యంలో గురువారం రైతులకు ఉచితంగా లేగ దూడల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గోశాల రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ.. రైతులు గో సంపదను వద్ధి చేసుకోవాలన్నారు. గో సంపద తోనే మానవ మనుగడ ఆధారపడి ఉందని, ప్రతి ఇంట్లో గోవులను పెంచుకోవాలని సూచించారు. వ్యవసాయ సాగులో రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలన్నారు. సేంద్రియ ఎరువుల వాడకంపై రైతులు దష్టి సారిస్తే, అధిక రాబడి పొందవచ్చునని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదలక్ష్మి మనోహర్, గోశాల నిర్వాహకులు కిరణ్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
8
హనుమకొండ
శుక్రవారం అక్టోబర్ 20, 2023 www.navatelangana.com

నిబంధనలు అతిక్రమిస్తే ఆరునెలలు జైలు...

నవతెలంగాణ-గీసుగొండ



మండలంలోని కొమ్మాల నర్సంపేట-వరంగల్ ప్రధాన రహదారిపై సీఐ రామకృష్ణ, ఎంపీసీ బృందం ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఆసమయంలో సుకవాసి అనే మహిళ వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.2.39 లక్షలు లభించాయని వాటిని సీజ్ చేసి స్థానిక తహసిల్దార్ ఆధ్వర్యంలో జిల్లా ట్రెజరీకి అప్పగించారు. ప్రజలు ఎవరన్నా పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుపోవాల్సి వస్తే సరైన ఆధారాలతో తీసుకువెళ్లాలని ప్రజలను ఆదేశించారు. ఎన్నికల నిబంధనలు పాటించకుంటే 6 నెలలు జైలు లేదా 1లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. మండలంలో బైండోవర్ చేయబడిన వారు, రౌడీషీటర్లు, బెల్టుషాపు యజమానులు ఎన్నికల నిబంధనలు అతిక్రమించకుండా తమ వ్యవహార శైలిని మార్చుకొని సక్రమంగా మసులుకోవాలని. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వీరేశం,ఎస్సై శ్వేత,సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణమాదిగ రథయాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఈనెల 23న వర్ధన్నపేటకు వస్తున్న మందకృష్ణ మాదిగ రథయాత్రను విజయవంతం చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ఈర్ల కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎస్ఆర్ నగర్ లో జరిగిన సమావేశంలో ఈర్ల కుమార్ మాట్లాడుతూ వచ్చే శీతాకాల పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ, మాదిగ మాదిగ ఉప కులాలను చైతన్యం చేయుటకు మందకృష్ణ చేపట్టిన రథయాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను మధుకర్ నాయకులు రాహేల, గంగారపు మల్లన్న, కవ్వంపల్లి రవి, ఐత క్రాంతి, గంగారపు శివ, దుప్పటి మహేష్, నారాయణ, దయాకర్ పాల్గొన్నారు.

వినియోగదారులతో సంబంధాలు ఏర్పరచుకోవాలి

- ఎన్‌పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్, విద్యుత్ భవన్, నక్కలగుట్ట, హనుమకొండ, కార్పొరేట్ కార్యాలయంలో గురువారం సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్‌రావు, డైరెక్టర్లు వెంకటేశ్వరరావు బి.గణపతి, పి.సంధ్యారాణి, పి.మోహన్ రెడ్డి, శ్. తిరుపతి రెడ్డి వరంగల్, మహబూబాబాద్ జిల్లాల ఎస్.ఈలతో, డి.ఈలతో, ఎస్.ఏలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో సీఎండి అన్నమనేని గోపాల్‌రావు మాట్లాడుతూ లోపభూయిష్టమైన కెపాసిటర్ బ్యాంక్‌ను బాగుచేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. నష్టాలను తగ్గించుకోవాలన్నారు. వినియోగదారులతో ఎల్లప్పుడు సత్ సంబంధాలు మెరుగు పరుచుకోవాలన్నారు. అప్పుడే మెరుగైన సేవలు అందించడానికి దోహద పడుతుందని అన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాలను కాకుండా జాగ్రత్త వహించాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల తరలింపు డిపార్ట్‌మెంట్ వెహికల్ లోనే జరగాలన్నారు. రెండేళ్ళపై బడిన వర్క్ ఆర్డర్లు పూర్తి చేయాలన్నారు. ఉద్యోగులు విధిగా హెడ్ క్వార్టర్స్‌లో ఉండి విధులు నిర్వహించాలన్నారు. లైన్ పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. విద్యుత్ బిల్లులను ఆన్లైన్ ద్వారా చెల్లింపు చేయడం వలన జరిగే లాభాలను వినియోగదారులకు వివరించాలన్నారు. రెవెన్యూ వసూళ్లు 100శాతం తీసుకురావాలన్నారు. ఎనర్జీ ఆడిట్ నిర్వహించాలన్నారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్(హెచ్ఆర్డి, పిఎంఎం) .వెంకటేశ్వర రావు, సి.ఇ. పి.మోహన్ రెడ్డి, ఇంచార్జ్ డైరెక్టర్ . తిరుపతి రెడ్డి, సి.జి.ఎంలు సదర్లాల్, అశోక్‌కుమార్, మోహనరావు, కిషన్, బీకంసింగ్, అశోక్ , జీఎంలు, ఎస్ఈ వరంగల్ మధుసూదన్, ఎస్ఈ మహబూబాబాద్ నరేష్ డిఈ లు, ఎస్ఏఓలు, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

నవతెలంగాణ-శాయంపేట

ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని, ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎస్సై డి. దేవేందర్ అన్నారు. మండలంలోని పెద్దకోడెపాక రాజరాజేశ్వర దేవస్థానంలో, శాయంపేటలోని శివ మార్కండేయ ఆలయంలో, ఎస్ పి టి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం లలితా త్రిపురసుందరి దేవిగా దుర్గాదేవిని అలంకరించారు. ఆలయ అర్చకులు అనుదీప్ శర్మ, మార్త రాజ కుమారుల ఆధ్వర్యంలో అభిషేకాలు, కుంకుమార్చన, చండీహోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దేవేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.


గండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్రను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుర్రం అశోక్, పోలెపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఇమ్మడిశెట్టి సదానందం, ముక్కెర ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-పరకాల



పట్టణంలోని స్థానిక బస్టాండ్ కూడలిలో లారీ ఢీకొట్టడంతో తాళ్ల సమ్మక్క (64) అనే వృద్ధురాలికి తీవ్రగాయాలైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన తాళ్ల సమ్మక్క సద్దుల బతుకమ్మ పండుగ దృష్ట్యా పరకాల పట్టణానికి వచ్చి సరుకులు కొనుగోలు చేసి తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో స్థానిక బస్టాండ్ మూలమలుపు వద్ద ఇసుక లారీ ఢీకొట్టడంతో కాలుకు తీవ్రగాయాలైనట్టు తెలిపారు. వెంటనే 108 ద్వారా సమాచారం ఇవ్వడంతో అంబులెన్స్ చేరి కొని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అదేవిధంగా సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని లారీని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

అభివృద్ధికి అవకాశం ఇవ్వాలి

నవతెలంగాణ-భూపాలపల్లి

మండల అభివృద్ధికి కృషిచేసి ప్రగతిపథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి మండల ప్రజలు మద్దతు తెలిపి రానున్న ఎన్నికలలో అధిక మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మహేల క్ష్మీ వెంకటరామ నరసయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మండలంలోని బుధరావుపేట,వెంకటాపురం తండా,భద్రు తండా గ్రామాలలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమాలలో పాల్గొని మాట్లాడారు. మండలంలో ఉన్న పల్లె, తండా, గూడాలు ఎక్కువ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, ఎంపీపీ వేమూలపల్లి ప్రకాష్ రావు, జడ్పీటీసీ శ్రీనివాస్ గౌడ్,రైతు బంధు మండల కన్వీనర్ కుంచారపు వెంకట్ రెడ్డి, జాటోత్ నవర్ లాల్, సర్పంచ్‌లు కాస ప్రవీణ్ కుమార్, భూక్య పద్మ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ టికెట్ ఇనగాలకే కేటాయించాలి

నవతెలంగాణ-దామెర

పరకాల ఎమ్మెల్యే టికెట్ నియోజకవర్గ ఇన్చార్జి ఇనగాల వెంకటరామిరెడ్డికి ఇవ్వాలని దామెర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పదేళ్లుగా నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి ఇనగాల అన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ-భీమదేవరపల్లి



మండలంలోని ముల్కనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 30 ఏళ్ల క్రితం చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం అపూర్వ సమ్మేళనం సాగింది 1993-94 విద్యా సంవత్సరంలో చదివిన ఆ పాఠశాల అనుభవాలను ఒకరికొకరు నెమరు వేసుకొని చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేర్పాల కిషోర్, దుమ్మంత్, భైర సదానందం, మాదుగుల రాజమౌళి, కుమార్, రాజు లింగారావ్, వెంకటాచలం, రవీందర్‌చారి, శ్రీనివాస్, రమేష్, గణపతి, వినోద్, ధనలక్ష్మి, పావని, శివ లీల, అనిత, రజిత, దుర్గ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

పేదల విద్యావ్యవస్థను నాశనం చేసిన పాలకులు

- ఓడిస్తేనే ప్రజా విద్యాసంస్థలు బాగుపడతాయి
- తెలంగాణ ఉద్యమకారుల వేదిక చైర్మన్ వెంకటనారాయణ



నవతెలంగాణ-హసన్‌పర్తి/హనుమకొండ చౌరస్తా

పేద ప్రజల విద్యా వ్యవస్థను నాశనం చేసిన దుర్మార్గపు పాలకులను ఓడిస్తేనే ప్రజా విద్యాసంస్థలు బాగుపడుతాయని తెలంగాణ ఉద్యమకారుల వేదిక చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. గురువారం హనుమకొండలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. సంక్షేమం ముసుగులో విద్యా వ్యవస్థను విధ్వంసం చేసిన పాలకులు వచ్చే ఎన్నికల్లో ప్రజల చేతిలో తగిన గుణపాఠం తప్పదన్నారు. సంక్షేమం ముసుగులో విద్యా వ్యవస్థను పూర్తిగా నాశనం చేసి అర్హతలేని అసమర్థులను నియమించుకొని పేద విద్యార్థులకు విద్యను దూరం చేసిన దుర్మార్గపు పాలకులని విమర్శించారు. పాఠశాల విద్యనుంచి విశ్వవిద్యాలయాల వరకు నిధుల కొరతను సృష్టించి నిర్వీర్యమైన విద్యను ప్రజలకు అందిస్తుందన్నారు. 5శాతం విద్యార్థులకు ఉపయోగపడేవిధంగా గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేసి 95 శాతం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను దూరం చేశారని ఆరోపించారు. చదివిన వారికి ఉద్యోగ, ఉపాధిని దూరం చేసిన దుర్మార్గపు పాలకుల కుట్రలను ప్రజలకు వివరిస్తామన్నారు. ప్రస్తుత నిరుద్యోగ కర్మాగారాలుగా విశ్వవిద్యాలయాలు ఉన్నాయన్నారు. టీఎస్‌పీఎస్సీ స్కాముతో లక్షల మంది నిరుద్యోగుల భవిష్యత్తును అంధకారం చేసింది కేసీఆర్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో అటెండర్లు, స్కావెంజర్లు, సానిటేషన్ సిబ్బంది లేక అమ్మాయిలకు కనీస టాయిలెట్ సౌకర్యాలు కల్పించకుండా విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది కాదా అన్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో 10 రెట్లు ఫీజులు పెంచి విద్యా రంగాన్ని పేదలకు అందకుండా చేస్తున్నారని విమర్శించారు. ప్రైవేటు విద్యా సంస్థలల్లో పేద విద్యార్థులు చదువుకునే పరిస్థితిని దూరంచేసింది కేసీఆర్ ప్రభుత్వం కాదా అని విమర్శించారు. సీకేఎం, ఎబీవీ కళాశాలల వంటి 100 విద్యాలయాలను మూసి వేసే దశకు తీసుకువచ్చింది ప్రస్తుత పాలకులు కాదా అని మండిపడ్డారు. అసమర్ధులైన, అర్హతలేని వారిని, వయస్సు మళ్లిన వారిని విశ్వవిద్యాలయాల ఉన్నత విద్యా మండలిలో అధికారులుగా నియమించుకొని విద్యా వ్యవస్థను దోపిడీకి గురిచేస్తున్నది ఈప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకులు, ప్రైవేటు విద్యాసంస్థల అధినేతలు ఏకమై విద్యావ్యవస్థలో నియామకం చేసి పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్రకు తెరలేపుతున్నది కేసీఆర్ ప్రభుత్వం కాదా అని నిలదీశారు. ఒక్క ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో 26సెక్షన్‌లు పెట్టి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఒక్క యూనివర్శిటీలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఉద్యోగాలు, అడ్మిషన్‌లు లేవన్నారు.

బాసరలో విద్యార్థుల ఆత్మహత్యలు, కేయూలో విద్యార్థుల ఆందోళనలు చేస్తున్న విద్యార్థుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నదన్నారు. కనీసం వారి సమస్యల పరిష్కార దిశగా ప్రయత్నాలు కూడా చేయకపోవడం కేసీఆర్ ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. బీఆర్ఎస్‌పీఎస్సీ తప్పుడు విధానాలవల్ల ఎంతో మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రజలు వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని గద్దెదించి మెరుగైన పాలనను అందించే నాయకులను గెలిపించుకోవాలని కోరారు.

ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల వేదిక కన్వీనర్ చింతకింది కుమారస్వామి, నాయకులు డాక్టర్ వీరస్వామి, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే : దొంతి



నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి కాలం చెల్లయని రాబోయేది పేద, గిరిజనుల కాంగ్రెస్ ప్రభుత్వమేనని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నెక్కొండ మండలం పిట్టకాయలబోడు తండాలో బీఆర్ఎస్ పార్టీ కి చెందిన కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా దొంతి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ వార్డు సభ్యులు బానోత్ బాలు, సొసైటీ డైరెక్టర్ బానోత్ భీమన్న, భూక్య శ్రీను, మధు, సురేష్, శంకర్, విజయ్, ధరావత్ సతీష్, సురేష్, భద్రు, యాకు,నర,సరోజ, సునీత, బాధవత్ వెంకన్న, బాలాజీ, ,భద్రు, కల్యాన తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, గిరిజనులందరు కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్, రావుల హరీష్ రెడ్డి, పెండ్యాల హరిప్రసాద్, దూదిమెట్ల కొమురయ్య రావులరాజు, ఎంపీటీసీ బానోత్ రవి, కుసుమ చెన్నకేశవులు, రాచ మహిపాల్ రెడ్డి,రాజకుమార్, వెంకన్న, భద్రయ్య, సూర్య, విజయ్, చిన్నా రమేష్, మహేంద్ర, శంకర్,దస,చంద్రు, సత్యకిరణ్, సతీష్, గోపీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

నెక్కొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ శాసన సభ్యుడు దొంతి మాధవరెడ్డి గురువారం ప్రారంభించారు. రానున్న ఎన్నికల్లో కార్యకర్తలంతా ఐకమత్యంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకి కృషి చేయాలన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో నెక్కొండ మండలంలో అత్యధికంగా ఓట్లన్నారని మెజార్టీ సైతం నెక్కొండ మండలం నుంచి కురవబెట్టాలన్నారు.

ఓటుతో పాలకులకు తగిన బుద్ధి చెబుదాం

నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణలో ఎక్కడ కూడా గిరిజనులకు న్యాయం జరగడం లేదని గిరిజన సమాఖ్య వరంగల్ జిల్లా కార్యదర్శి లావుడియ దస్రునాయక్ అన్నారు. గురువారం వరంగల్ సిపిఐ పార్టీ ఆఫీస్ తమ్మెర భవన్ లో జరిగిన గిరిజన సమాఖ్య మండల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ గిరిజనులకు చాలా అన్యాయం జరుగుతుందన్నారు.10 లక్షల గిరిజన బంధు ఇంకా ప్రకటించలేదని, 3 ఎకరాల భూమి గురించి ఆసలు ఊసేలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గిరిజనులపై పట్టింపు లేదని ఈ ఎన్నికల్లో పార్టీలకు గిరిజనుల ఓటు విలువ ఏంటో చూపిస్తామన్నారు. గిరిజనులకు జరిగిన అన్యాయంపై ఓట్ల ద్వారా తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ సమావేశం భూక్యా శివరామకృష్ణ, బొడ దేవిక, భూక్యా పార్వతి, లక్ష్మి, మూడ్ భద్రి పాల్గొన్నారు.

ఫైలేరియా నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి

నవతెలంగాణ-మట్టెవాడ

వైద్య సిబ్బందికి కేటాయించిన గ్రామాల్లో ఫైలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు ప్రజలకు పరీక్షలు చేయించాలని జిల్లా వైద్య అధికారి డాక్టర్ సుధీర్ సింగ్ సూచించారు. గురువారం వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధార్ సింగ్ ఆధ్వర్యంలో ఫైలేరియా వ్యాధిపై జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో జోనల్ కన్సల్టెంట్ డాక్టర్ కిరణ్ ఫైలేరియా వ్యాధి వ్యాప్తి చెందుతున్న విధానం నివారణ చర్యలు చికిత్స పై సిబ్బందికి శిక్షణలో అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వైద్యాధికారులు, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ మాడిశెట్టి శ్రీనివాస్, డెమో నవీన్ ,సబ్ యూనిట్ ఆఫీసర్లు నందా, విజయేంద్ర కుమార్, డిడి నితిన్, చక్రపాణి, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

ఫార్మాసిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-మట్టెవాడ

ఫార్మసిస్టులకు అభివృద్ధి చెందిన దేశాలలో మంచి గుర్తింపు ఉన్నదని కానీ మన దేశంలో ఫార్మసిస్టులకు తగిన గుర్తింపు లేదని తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్‌గౌడ్ అన్నారు. తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ వరంగల్ ఉమ్మడి జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం వరంగల్ హనుమకొండ జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అధ్యక్షులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కందగట్ల శరత్ బాబు అధ్యక్షతన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ వరంగల్ జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ సాంబశివరావు డాక్టర్ వెంకటరమణ లు హాజరై ఫార్మాసిస్టుల సమస్యల పరిష్కారానికి పాటుపడుతున్న సుదర్శన్ గౌడ్ శరత్ బాబులను సత్కరించి కరోనా సమయంలో ఫార్మసిస్టులు అందించిన సేవలను ప్రశంసించారు.

తమ వంతుగా ఫార్మసిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో దేవం భట్ల ప్రకాష్ రావు,వర్కింగ్ ప్రెసిడెంట్ యం.అవినాష్, స్టేట్ ఇ. సి. మెంబర్ టి. సత్యం, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు.

ఆర్డీఎఫ్‌లో జిల్లాస్థాయి ఆర్చరీ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని కల్లెడ ఆర్‌డిఎఫ్ లో ఆర్చరీ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా స్థాయి ఆర్చరీ పోటీలను పర్వతగిరి ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఆర్చరీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పోటీలకు వివిధ మండలాలనుండి ఆర్చరీ క్రీడాకారులు సుమారు 60 మంది పైగా పాల్గొనడం జరిగింది. ఈ పోటీలలో ఆర్ డి ఎఫ్ విద్యార్థులు రికర్వ్ విభాగంలో 10 మంది, ఇండియన్ రౌండ్ విభాగంలో 11 మంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవడం జరిగిందని ప్రిన్సిపల్ జనార్దన్ తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 21 నుండి 22 వ తేదీన కొల్లూరు ప్రాంతంలో జరుగనున్నాయని వైస్ ప్రిన్సిపల్ రాజు, ఆర్చరీ కోచ్ చంద్రాలాల్, కళాశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

బీఆర్ఎస్ సంక్షేమ పథకాలపై అవగాహన

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో బీఆర్ఎస్ సంక్షేమ పథకాలపై గురువారం బూత్ నెంబర్ 262లో ఎంపీటీసీ మాడుగుల రాజు ఆధ్వర్యంలో గడపగడపకు తిరుగుతూ బి ఆర్ ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాగుల కుమారస్వామి, ప్రధాన్యం రమేష్, చిదురు తిరుపతి, తుంగ రాజు, నీరటి సదానందం, పీసరి వెంకటస్వామి, ప్రజలు పాల్గొన్నారు.

ఐదవ రోజు రాజరాజేశ్వరి మాతగా భద్రకాళి అమ్మవారు

నవతెలంగాణ-మట్టెవాడ

కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళీ దేవస్థానంలో దేవీశరన్నవరాత్ర మహోత్సవములు ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఐదవ రోజు కార్యక్రమంలో భాగంగా ఉదయం గం 4-00లకు అర్చకులు నిత్యాహ్నికం నిర్వర్తించి అమ్మవారిని లలితా మహా త్రిపుర సుందరిగా అలంకరించారు. ఆగమోక్త ప్రార్థన జరిపి సూచన పద్ధతి వెంటనే అమ్మవారిని రాజరాజేశ్వరి (లలిత)గా అలంకరించి పూజా కార్యక్రమాలు జరిపారు.

ఈ పూజా కార్యక్రమంలో ఈవో శేషు భారతి, వాగ్దేవి విద్యాసంస్థల అధినేతలు చందుపట్ల దేవేందర్ రెడ్డి-వాణిదేవి, తెలంగాణ రాష్ట్ర జోన్ అడిషనల్ సెంట్రల్ ప్రావిడెంట్ కమీషనర్ విశాలిదయాళ్, రీజనల్ పి.ఎఫ్ కమీషనర్ వరంగల్ ప్రణీత్ జోషి, విశ్వ కుమార్, ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-శాయంపేట

ఎయిర్టెల్ డిస్ట్రిబ్యూషన్‌లో సేల్స్ ఎగ్జిక్యూటివ్ గా పని చేస్తున్న యువకుడు షేక్ నాగూర్ వలి (23) కొత్త ద్విచక్ర వాహనం కొనుగోలు చేయడానికి వెళుతుండగా వెనుక నుండి అతివేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా ఎంజీఎంలో చికిత్స పొందుతూ మరణించాడు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం శాయంపేట మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన షేక్ చిన్న సుభాని - బాజి దంపతులకు ముగ్గురు కుమారులు కలరు. చిన్న కుమారుడు నాగూర్ వలి శాయంపేట లోని ఎయిర్టెల్ డిస్ట్రిబ్యూషన్ లో సేల్స్ ఎగ్జిక్యూటివ్ గా గత నాలుగేళ్ల నుండి పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం విధులు ముగించుకొని కొత్త ద్విచక్ర వాహనం కొనుక్కోవడానికి ఎయిర్టెల్ పి ఎస్ ఎం రవి కాంత్ తో కలిసి మాందారిపేటకు నడుచుకుంటూ వెళ్తుండగా వైన్ షాప్ సమీపంలో వెనుక నుండి వేగంగా వస్తున్న కారు అతివేగంగా వచ్చి వెనుక నుండి నాగూర్ వలిని ఢీకొట్టడంతో ఎగిరి కొద్ది దూరంలో పడిపోయాడు. గమనించిన స్థానికులు కారును పట్టుకుని ప్రయత్నం చేయబోగా పారిపోయాడు. గాయపడిన యువకుడిని తరలించడానికి స్థానికులు 108 కు సమాచారం అందించగా ఆలస్యం అవుతుండటంతో, విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అక్కడకు చేరుకొని ఆటోలో దామెర క్రాస్ రోడ్డు లోని ఎన్ఎస్ఆర్ ఆపోలో ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఎంజీఎంకు తరలించారు.

చికిత్స పొందుతూ నాగూర్ వలి మరణించాడు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడి మరణంతో శాయంపేటలో విషాదఛాయలు అలముకున్నాయి.

బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా రమేష్

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని నేరేడుపల్లికు చెందిన బొమ్మెన రమేష్ ను బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్టు ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ప్రకటించారు. ఈ మేరకు గురువారం నియామక ఉత్తర్వు కాపీని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రమేష్ కు అందజేశారు. రాబోయే ఎన్నికలలో గండ్ర గెలుపు కోసం శాయశక్తుల కృషి చేస్తానని రమేష్ పేర్కొన్నారు.


మృతుని కుటుంబాన్ని చల్లా పరామర్శ


నవతెలంగాణ-పరకాల

పట్టణంలో 20వవార్డు బిఆర్ఎస్ నాయకులు రెడ్డ సమ్మయ్య(40) గుండెపోటుతో మృతి చెందడంతో గురువారం ఎమ్మెల్యే చల్లాధర్మారెడ్డి మృతుడిని ఇంటికి చేరుకొని సమ్మయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ పార్టీకి సమ్మయ్య లేని లోటు తీరనిదని కుటుంబానికి భరోసా కల్పిస్తూ అండగా ఉంటానని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోద రామకృష్ణ, కౌన్సిలర్లు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల భీమదేవరపల్లి పోరాట వేదిక

నవతెలంగాణ-భీమదేవరపల్లి





హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్‌గా జక్కుల సంపత్ కుమార్ కో కన్వీనర్ గా ఆజ్మీర చిక్రపతి లు ఎన్నికయ్యారు మండలంలోని ముల్కనూర్‌లో ప్రజా సమస్యలపై ఆవగాహన సమావేశం ఏఐబీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చక్రయ్య ప్రజాసంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి ఆధ్వర్యంలో గురువారం జరిగింది కమిటీని ఏర్పాటు చేశారు కో కన్వీనర్ గా వంగ జమున సభ్యులుగా తాళ్లపల్లి కల్పన ఎర్రోజు రాజేష్, మారం అయిలయ్య మాసాని స్వరూప ఆజ్మీర రామచందర్ ఎండి అస్రాఫ్ లు ఎన్నికయ్యారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని నందనాయక్ తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు జూలూరి లెనిన్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో ఆయన నివాసంలో వారికి బీఆర్ఎస్ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారు జిల్లా గిరిజన విద్యార్థి విభాగం ప్రెసిడెంట్ బా దవత్ వెంకన్న, భూక్య శ్రీనివాస్, భూక్య సుమన్ , ఆజ్మీర వీరన్న, ఆజ్మీర శ్రీనివాస్, బానోత్ సుమన్, బాదవత్ బాలరాజు,బానోత్ రాహుల్, తిరుపతి, శ్రీను, విజయ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య రాజు,వీరన్న రవీందర్, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్

నవతెలంగాణ-ఆత్మకూర్

ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ హెచ్చరించారు. గురువారం ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామంలో పోలింగ్ బూతులను ఏసీపీ స్థానిక సీఐ రవి రాజుతో కలిసి పరిశీలించారు. అనంతరం రైతు వేదికలో అన్ని రాజకీయ పార్టీల తో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఏసీపీ కిషోర్ కుమార్ మాట్లాడుతూ రాజకీయ నాయకులు, ప్రజలు ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించవద్దన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా రాజ్యాంగం కల్పించిన మీ అమూల్యమైన ఓటును స్వేచ్ఛగా ప్రజలు ఇష్టమైన వారికి వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐ రవిరాజు, సర్పంచ్ అర్షం బలరాం, ఎంపీటీసీ అర్షం వరుణ్ గాంధీ, పంచాయతీ కార్యదర్శి తేజేందర్, రాజకీయపార్టీల నాయకులు పాల్గొన్నారు.

చల్లా ధర్మారెడ్డి గెలిపించుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూర్

పరకాల నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే అన్ని రంగాలలో ఆదర్శంగా అభివృద్ధి చేసిన సిట్టింగ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ని పరకాలలో మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని మాజీ ఎంపీపీ చైర్మన్ కంతాల కేశవరెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూర్ మండలం నాగయ్యపల్లి గ్రామంలో సిట్టింగ్ ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఆదేశానుసారం బీఆర్ఎస్ బూత్ కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి కేశవరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రతి ఒక్క కుటుంబానికి అందించారని తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచ్ మాదాసి రజిత రమేష్,మాజీ సర్పంచులు ముల్క రాజు,సాంబయ్య, పోగుల సురేందర్, మాదాసి రవి,అప్పని శ్రీను,పోగుల రవీందర్,కృష్ణ, కొన్నే ప్రభాకర్, గుండాల వీరన్న , మల్లయ్య,గుండాల మల్లికార్జున్, సాంబయ్య,మాదాసి గద్దం స్వామి కిరణ్,రాజు, పోగుల రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బీ ఆర్ఎస్ గురువారం ఎన్నికల సన్నాహక ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. నెక్కొండ పట్టణ ఎన్నికల ఇన్చార్జి మారం రాము మాట్లాడుతూ ప్రతిబీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నెక్కొండ పట్టణంలో అధిక మెజార్టీ కి కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, సర్పంచ్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్ యాదవ్, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,ఉప సర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, నెక్కొండ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సూరం రాజిరెడ్డి, చల్లా చెన్నకేశవ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ షేక్ అబ్దుల్ నబీ , దొనికెన సారంగపాణి, పట్టణ అధ్యక్షులు లింగ్యా విక్రమ్, తోట సాంబయ్య, బండారి రమేష్ యాదవ్, బొడ్డుపల్లి రాజు, చల్లా కిషన్‌రెడ్డి, గరికపాటి కష్ణారావు, యాకంతం, సత్యం, బానోత్ రాజు, బోడ అనిల్ పాల్గొన్నారు.

విద్యారంగాన్ని విస్మరించిన పాలకులకు బుద్ధ చెప్పాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ-హసన్‌పర్తి

పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివద్ధి చేసుకోని సమాజానికి ఉపయోగపడడంతో పాటు విద్యార్థులు రాజకీయంగా ఎదుగుతూ విద్యారంగాన్ని విస్మరించిన పాలకులకు బుద్ధి చెప్పాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం మండలంలోని ఎర్రగట్టుగుట్ట మిత్ర కన్వెన్షన్ హాల్‌లో 3వ రోజు ఏఐఎస్‌ఎఫ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక, సైద్ధాంతిక, శిక్షణా తరగతుల ముగింపు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రిన్సిపాల్‌గా కె.మణికంఠ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్‌గా బాణోత్ రఘురాం, కాసోజు నాగజ్యోతిలు వ్యవహరించగా ముఖ్య అతిథిగా కూనంనేని సాంబశివరావు విచ్చేసి "ప్రస్తుత రాజకీయ పరిస్థితులు - విద్యార్థి, యువత కర్తవ్యాలు" అనే అంశంపై మాట్లాడారు. ప్రపంచంలో జరిగిన అనేక పోరాటాల్లో విద్యార్థులు కీలకపాత్ర పోషించారని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోనూ ముందు బాగాన నిలిచారన్నారు. భారత స్వాతంత్ర్య సమరంలో విద్యార్థులను ఏకం చేసి తెల్లవాడిని తరిమిన చరిత్ర ఏఐఎస్‌ఎఫ్ సొంతమని, భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై ఏఐఎస్‌ఎఫ్ విద్యార్థులు పోరాటాలు నిర్వహించాలని, విద్యార్థులు రాజకీయంగా ఎదుగుతూ విద్యారంగాన్ని విస్మరించిన పాలకులకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో, రాష్ట్రంలో విద్యను ప్రైవేటీకరించి, పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను దూరం చేసిన బీజేపీ, బీఆర్‌ఎస్‌లను ఈ ఎన్నికలలో విద్యార్థులు ఓడించాలన్నారు. ఏఐఎస్‌ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు తక్కళ్ళపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ మొన్న ప్రకటించిన బిఆర్‌ఎస్ ఎన్నికల మెనిఫెస్టోలో విద్యారంగం గురించి, నిరుద్యోగ భతి గురించి ఎలాంటి ప్రతిపాదన లేదని మండిపడ్డారు.కేజీ టూ పిజి విద్య, ఉద్యోగాల కల్పన, నిరుద్యోగ బతిలాంటి హామీలను అమలుచేయని బీఆర్‌ఎస్ మరోసారి ప్రజలను, విద్యార్థులను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. ఏఐఎస్‌ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు నద్దునూరి అశోక్ స్టాలిన్ "దేశంలో నెలకొన్న విద్యారంగం-దాని పరిస్థితులు" అనే అంశంపై క్లాస్ బోధిస్తూ మాట్లాడుతూ దేశంలో అందరికీ విద్య పేరుతో కొందరికే (కొనగలిగే వారికే) విద్యను పరిమితం చేసిన ఘనత మన పాలకులదని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్రె బిక్షపతి, మేకల రవి, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ ఇటికాల రామకష్ణ, రెహమాన్, నాగజ్యోతి, సి. రాజు, నెల్లి సత్యా, వుట్కూరి ప్రణీత్ గౌడ్, బాషబోయిన సంతోష్, విద్యార్థి ప్రతినిదులు పాల్గొన్నారు.

అర్బన్ ఫామిలీ వెల్ఫేర్ సెంటర్ సందర్శన



నవతెలంగాణ-మట్టెవాడ

కుటుంబ సంక్షేమ కార్యక్రమంలో ఎ విధంగా మాతా శిశు సంరక్షణ చేయడం జరిగుతుందనేది ఎంజీఎం హాస్పిటల్ అర్బన్ ఫామిలీ వెల్ఫేర్ సెంటర్ సిబ్బందితో తెలుసుకోవచ్చని వర్ధన్నపేట డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ గోపాల్ రావు అన్నారు. గురువారం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలోని అర్బన్ ఫ్యామిలీ హెల్త్ సెంటర్ ను సందర్శించిన ఆయన గర్భిణీ స్త్రీలకు పరీక్షలు తగు సలహాలు సూచనలు , రక్తపరీక్షలు,ఆరోగ్య సలహాలు అందించి మందుల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసంపూర్ణ పోషకాహారం ప్రాధాన్యత కాన్పుల కాన్పుల మధ్య వ్యవధి కోసం తాత్కాలిక పద్ధతులైన నిరోధ్ పిల్స్ ఇంజెక్షన్ గాని ఉపయోగించుకోవాలని తద్వారా తల్లి పిల్లల ఆరోగ్యం మెరుగుపడి ఆరోగ్యంగా మానసికంగా ఆర్థిక పరంగా ఎదుగుదలకు తోడ్పడుతుందని అన్నారు. సకాల పరీక్షలు చేసుకొని, వారు తెలిపిన ఆరోగ్య అవగాహనను పాటించాలని అన్నారు. అనుబంధ పోషకాహారంను సంబంధిత అంగన్వాడీ కార్యకర్తల నుండి తీసుకోవాలని కిట్స్ , గర్భిణీ స్త్రీలకు అందించడం జరిగిందని లక్షణాలు ఉన్న వారిని తదుపరి పరీక్షల కోసం సికేఎం హాస్పిటల్ వరంగల్ కు పంపడం జరుగుతుందని అన్నారు. కాన్పు కోసం సేవలను ఉపయోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్వీ రమాదేవి , స్టాఫ్ నర్స్ భాగ్యలక్ష్మి , ఆశాకార్యకర్తలు సంద్యా పాల్గొన్నారు.

నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ

నవతెలంగాణ-హసన్‌పర్తి

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యమని ట్రాఫిక్ ఏసీపీ ఎం.బోజరాజు అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే తక్షణ విడుదల కోసం ట్రాఫిక్ అవేర్‌నెస్ సెషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కిట్స్ వరంగల్ సివిల్ సెమినార్ హాలులో రహదారి భద్రత కోసం సంఘం సభ్యులు, నిపుణులు, వ్యక్తులను ఒకచోట చేర్చి ఇటీవల నిర్వహించిన "ట్రాఫిక్ అవేర్‌నెస్ సెషన్" అద్భుతమైన విజయాన్ని సాధించిందని అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి తెలిపారు. కిట్స్ వరంగల్ స్టూడెంట్ ఆక్టివిటీ సెంటర్ ఎన్ఎస్ఎస్ క్లబ్ వారు హన్మకొండ ట్రాఫిక్ పోలీసుల సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో ఏసీపీ ఎం.భోజరాజు మాట్లాడుతూ సహకార చొరవ రహదారి భద్రత సమస్యలను పరిష్కరించడం, ట్రాఫిక్ ఆంక్షల అవగాహనను ప్రోత్సహించడం, విద్యార్థులు, అధ్యాపకులు, సంబంధిత పౌరులను ఏకం చేయడం ద్వారా అందరికీ సురక్షితమైన రహదారుల నడవడికను అందించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎస్.సాయిరామ్‌రెడ్డి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ వి.శంకర్, అసోసియేట్ డీన్ స్టూడెంట్ అఫైర్స్, ఎం.నరసింహారావు, సాయిరామ్‌రెడ్డి, హెడ్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఫిట్నెస్ డాక్టర్ డి.ప్రభాకరాచారి, కిట్స్ వరంగల్ స్టూడెంట్ వాలంటీర్‌లు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.25 లక్షల నగదు పట్టివేత



నవతెలంగాణ-ధర్మసాగర్

ఎలాంటి తగిన ఆధారాలు లేనటువంటి రూ. 25 లక్షల నగదు పట్టుకున్న ఘటన గురువారం మండలంలోని విలీన గ్రామమైన ఉనికి చర్ల గ్రామంలోని ఔటర్ రింగ్ రోడ్ టోల్ గేట్ వద్ద ఈ ఘటనకు సంబంధించి కాజీపేట ఏసిపి డేవిడ్‌రాజ్ వివరాల ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఎన్నికల యధావిధిగా పోలీసులు ఆ ప్రాంతంలో వాహనాలను తనిఖీలు చేస్తుం డగా ఓసిసి మెగా కాయ్ సైట్ అకౌంటెంట్ అయిన చుక్క ఏ ఎన్ బి నాగేశ్వరరావు, ఓసిసి సైట్ హెచ్ ఆర్ ఎగ్జిక్యూటివ్ అయిన గుండు శేఖర్ వద్ద ఎలాంటి ఆధారాలు అనుమతి పత్రాలు లేనటువంటి 25 లక్షల నగదు రూపాయలను పట్టుకున్నట్లు వారు తెలిపారు.రూపాయలను పంజనామ నిర్వహించి సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

ఎస్ఓపి ప్రకారం ఈ రూపాయలను స్టేషన్గన్పూర్ నియోజకవర్గంలోని ఎలక్షన్ త్రీ మాన్ కమిటీ అకౌంట్ కు తరలిస్తున్నట్లు వారు తెలిపారు. వీరి ఇరువురు తగిన ఆధారాలు చూపించినట్లయితే ఎన్నికల తదన అనంతరం వారి డబ్బులను వారికి తిరిగి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ శ్రీధర్ రావు, ఎస్సైలు రాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులు తాళలేక యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-శాయంపేట

ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక మద్యానికి బానిసైనప్పటికీ తల్లిదండ్రులు మందలించినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకున్నట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం... పరకాల పట్టణానికి చెందిన గూడూరు రాజు సునీత దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కలరు. పెద్ద కుమారుడు గూడూరు రాము (30) టైలరింగ్ పనిచేస్తూ కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు ఇస్తున్నాడు. తండ్రి రాజుకు గత ఏడాది ఓపెన్ హార్ట్ సర్జరీ జరగడంతో, ఆర్థిక భారం రాముపై పడింది. దీంతో అతను మద్యానికి బానిస అయ్యాడు. తల్లిదండ్రులు మందలించినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. ఈనెల 18న మధ్యాహ్నం తనకున్న పల్సర్ బైక్ పై రాము బయటికి వెళ్ళాడు. అదే రోజు సాయంత్రం 6 గంటల ప్రాంతంలో నరసింహుల పల్లె గ్రామానికి చెందిన గోనె నాగరాజు రాము ఫోన్ నుండి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి రాము రోడ్డుపై పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడిఉన్నాడని సమాచారం అందించాడు. దీంతో కుటుంబ సభ్యులు రాయబారపు అనిల్ కుమార్ కారులో సంఘటన స్థలానికి చేరుకొని రామును కారులో చికిత్స నిమిత్తం పరకాల ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడు. రాము తల్లి సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు.

సబ్బండ వర్గాల అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం : దాస్యం

నవతెలంగాణ-హనుమకొండ



రాష్ట్రంలోని సబ్బండ వర్గాల అభివృద్దే టిఆర్‌ఎస్ పార్టీ లక్ష్యం అని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని బిఆర్‌ఎస్ కార్యాలయంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుండి దాదాపు 500 మంది యువకులు బిఆర్‌ఎస్ పార్టీలోకి చేరారు. వీరందరికి దాస్యం స్వయంగా గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలే నేడు పెద్ద ఎత్తున యువత పార్టీలో చేరడానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్, కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు, బిఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ ల బతుకమ్మ పండుగ సంబురాలు

నవతెలంగాణ-సుబేదారి



బతుకమ్మ పండుగ సంబురాలు టీఎన్జీఓస్ భవన్ పెద్దఎత్తున జరిగినవి. ఈ సందర్భంగా టీఎన్‌జీఓస్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ మహిళలకు అత్యంత ఇష్టమైన పండుగ బతుకమ్మ పండుగ అని పేర్కొంటూ మహిళలు భక్తి పారవశ్యంతో పువ్వులను పూజించే పండుగ అని పేర్కొంటూ ప్రతి సంవత్సరం కలెక్టరేట్ లో పెద్ద ఎత్తున పండగ జరిపే వారమని ఈ సంవత్సరం ఎన్నికల కోడ్ దశ్య టీఎన్జీఎస్ భవన్ లో జరుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య, అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్ ,కోశాధికారి పనికిల రాజేష్, కేంద్ర సంఘ నాయకులు శ్యామసుందర్, మొయిస్ ,లక్ష్మీప్రసాద్, పావని, శ్రీలత,రజిత, సునీత ,రాజ్యలక్ష్మి ,శిరీష ,రాజమణి, పద్మ, శాలిని,రమ,లక్ష్మి,రాజేష్ ఖన్నా,రాజమౌళి,శ్రీనివాస్ సలీం,సురేష్ పాల్గొన్నారు.

ఫార్మసిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఫార్మసిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అఖిల భారత ఔషద తనిఖీ అధికారుల సంఘం జాతీయ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ఫార్మసిస్టు కౌన్సిల్ అభ్యర్థి గుండమీది కోటేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర విడిపోయిన తరువాత ప్రప్రథమంగా తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్‌కు సంబందించి ఆరుగురు ఎలక్టెడ్ మెంబర్స్ కోసం నోటిఫికేషన్ విడుదలైందన్నారు. ఈ నెల 19, 20, 21వ తేదీలలో కౌన్సిల్ నుంచి రాష్ట్రంలో 54,630 మంది రిజిష్టర్డ్ ఫార్మసిస్టులకు బ్యాలెట్ పేపర్ పంపడం జరుగుతుందన్నారు. రిజిష్టర్డ్ ఫార్మసిస్టులు స్వయంగా పూర్తి చేసి తిరిగి నవంబర్ 9వ తేదీలోపు కౌన్సిల్‌కు పంపించవలసి ఉంటుందన్నారు. ఈ ఎన్నికల్లో 81 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా అఖిల భారత ఔషద తనిఖీ అధికారుల సంఘం జాతీయ అధ్యక్షుడిగా తనతో పాటు ఆరుగురు అభ్యర్థులు ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నట్లు తెలిపారు.

సాంకేతికత అభివృద్ధిలో ఎన్ఆర్ఎస్సీ పాత్ర కీలకం

ఎన్ఆర్ఎస్సీ హెడ్ డాక్టర్ జయసక్సేనా

నవతెలంగాణ-హసన్‌పర్తి

భూమి పరిశీలిన సాంకేతిక అభివృద్ధిలో ఎన్ఆర్ఎస్సీ పాత్ర కీలకమని ఎన్ఆర్ఎస్సీ హెడ్ డాక్టర్ జయసక్సేనా అన్నారు. మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయంలో ఎన్ఆర్ఎస్సీ-ఇస్రో ఔట్‌రీచ్ ఫెసిలిటీని విద్యార్థులు సందర్శించి కట్టింగ్ ఎడ్జ్ స్పేస్ టెక్నాలజీపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)లో కీలకమైన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సి)కి సుసంపన్నమైన పారిశ్రామిక సందర్శనలో ఎస్సార్ యూనివర్శిటీ విద్యార్థులు ఇటీవలే పాల్గొనే అధికారాన్ని పొందారు. ఎన్ఆర్ఎస్సీ-ఇస్రో ఔట్‌రీచ్ ఫెసిలిటీ సందర్శన అద్భుతమైన, విద్యా అనుభవంగా నిరూపించబడింది. రిమోట్ సెన్సింగ్, శాటిలైట్ టెక్నాలజీలో తాజా పురోగతులను విద్యార్థులను బహిర్గతం చేసింది. విద్యార్థులు భూమి పరిశీలన సాంకేతికతను అభివృద్ధి చేయడంలో ఎన్ఆర్ఎస్సీ కీలక పాత్ర, వ్యవసాయం, విపత్తు నిర్వహణ, పర్యావరణ పర్యవేక్షణతో సహా వివిధ డొమైన్‌లకు దాని గణనీయమైన సహకారాన్ని గురించి సమగ్ర అవలోకనాన్ని పొందారు. ఇక్కడ విద్యార్థులు అత్యాధునిక ఉపగ్రహ గ్రౌండ్ స్టేషన్లు, డేటా ప్రాసెసింగ్ కేంద్రాలు, ఉపగ్రహ ఏకీకరణ ప్రాంతాలను చూసే ఏకైక అవకాశాన్ని కలిగి ఉన్నారు. ఈ ప్రయోగాత్మక అనుభవం విద్యార్థులకు ఉపగ్రహ డేటాను పొందడం, ప్రాసెస్ చేయడం, విశ్లేషించడం వంటి క్లిష్టమైన ప్రక్రియల గురించి విలువైన అంతర్‌దృష్టులను అందించింది. సందర్శన సమయంలో, విద్యార్థులు రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాలను అభివద్ధి చేయడంలో, ఆపరేట్ చేయడంలో తమ అపారమైన జ్ఞానం, అనుభవాలను పంచుకున్న నిపుణులతో ఇంటరాక్టివ్ సెషన్‌లలో నిమగ్నమయ్యారు.

"మా ఔట్‌రీచ్ ఫెసిలిటీలో ఎస్ఆర్ యూనివర్శిటీ విద్యార్థులకు ఆతిథ్యమివ్వడం చాలా ఆనందంగా ఉందని ఎన్ఆర్ఎస్‌సి డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ చౌహాన్ అన్నారు. "తరువాతి తరం అంతరిక్ష శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులను ప్రోత్సహించడమే తమ ప్రయత్నమన్నారు.